అనుదినం... జనస్వరం సమగ్ర తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

సంపుటి: 11 సంచిక: 96 14 పేజీలు వెల: 6.50

సోమవారం 07-04-2025

నవతెలంగాణ



భవిష్యత్తు ఎర్రజెండాదే



ఇప్పటికే సోషలిజం నీడలో 25 శాతం ప్రపంచం : సీపీఐ(ఎం) నూతన కార్యదర్శి ఎంఏ బేబి

వక్ఫ్ సవరణ వెనుక ప్రమాదకర వ్యూహం : కేరళ సీఎం పినరయి విజయన్

బుల్డోజర్ రాజకీయాలను అడ్డుకునే శక్తి వామపక్షాలకే : సీపీఐ(ఎం) సీనియర్ నేత బృందాకరత్

మదురైలో దిగ్విజయంగా ముగిసిన సీపీఐ(ఎం) 24వ మహాసభ

ఎన్ శంకరయ్య మైదానం నుంచి నవతెలంగాణ ప్రతినిధి

ప్రపంచంలో ఎర్రజెండాదే భవిష్యత్తు అని సీపీఐ(ఎం) నూతన ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ అన్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తరువాత మదురైలోని ఎన్. శంకరయ్య మైదానం (రింగ్‌రోడ్ గ్రౌండ్)లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోని 25 శాతం మంది ఇప్పటికే సోషలిజం నీడలో ఉన్నారని, అభ్యుదయ శక్తుల పాలనలో ఉన్న దేశాల జనాభాను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య మరింతగా పెరుగుతుందని అన్నారు. దీనికి సంబంధించిన గణాంకాలు కూడా తన దగ్గర ఉన్నాయని చెప్పారు. ఈ నెల రెండవ తేదీ నుంచి ఐదు రోజుల పాటు స్థానిక సీతారాం ఏచూరి నగర్ లో జరిగిన సీపీఐ(ఎం) అఖిల భారత 24వ మహాసభ ఆదివారం నాటితో దిగ్విజయంగా ముగిసింది. అనంతరం స్థానిక మదురై పాండి గుడి సెంటర్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన లక్షలాది మంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శనకు ముందుభాగంలో వేలాదిమంది రెడ్‌షర్ట్ వాలంటీర్లు కవాతు ...12లో



లోపలి పేజీల్లో.. వివరాలు

ఎంఏ బేబీ ప్రస్థానం

- ఎంఏ బేబీ (మరియం అలెగ్జాండర్ బేబీ) 1954 ఏప్రిల్ 5న కొల్లంలోని ప్రాక్కులంలో పి.ఎం.అలెగ్జాండర్, లిల్లీ అలెగ్జాండర్ దంపతులకు జన్మించారు.
- విద్యార్థిగా రాజకీయాల్లోకి ప్రవేశించి స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ (ఎస్ఎఫ్ఐ) కేరళ రాష్ట్ర అధ్యక్షుడిగా, అనంతరం జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు.
- కొల్లం ఎస్ఎన్ కళాశాలలో బీఏ పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు.
- పుస్తక పఠనం, చర్చలలో పాల్గొన్నడం ఆయన అభిరుచులు. దీంతో తరచూ వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీల్లో పాల్గొంటూ గుర్తింపు పొందారు.
- 1987లో డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డీవైఎఫ్ఐ)కు జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు
- 1985లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు
- 1989లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు.
- 32 ఏండ్లకే రాజ్యసభ సభ్యుడిగా ఎంపికయ్యారు.
- 2006లో ఆయన కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు.
- 2006 నుంచి 2011 వరకు అచ్యుతానందన్ మంత్రివర్గంలో విద్య సాంస్కృతిక శాఖా మంత్రిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీయేతర వర్గాలను సైతం తన పని తీరుతో ఆకట్టుకున్నారు.
- 2012లో కొజికోడ్‌లో జరిగిన ఆ పార్టీ జాతీయ మహాసభల్లో ఆయన తొలిసారి పొలిట్‌బ్యూరోలోకి వెళ్లారు.
- 2025లో మదురైలో జరిగిన 24వ మహాసభలో సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శిగా ఎన్నికయ్యారు.
- కేరళ నుంచి సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెండో వ్యక్తి ఎంఏ బేబీ
- ఆయన జీవిత భాగస్వామి బెట్టీ లూయిస్, కుమారుడు అశోక్ బెట్టీ నెల్సన్.
- ఎమర్జెన్సీ సమయంలో జైలు శిక్ష అనుభవించిన నాయకులలో ఆయన ఒకరు.

సవాళ్లను అధిగమిద్దాం

'పార్టీ 24వ మహాసభ అనేక సంక్లిష్ట పరిస్థితుల మధ్య జరిగింది. సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, కొడియేరి బాలకృష్ణన్ లేని లోటు పూడ్చలేకుండా ఉంది. ఆ బాధను దిగమింగుకుంటూనే మహాసభల ఏర్పాట్లపై పొలిట్‌బ్యూరో, కేంద్ర కమిటీ దృష్టి సారించాయి. పరస్పర సహకారం, సమన్వయంతో మహాసభను దిగ్విజయంగా ముగించాం. ప్రస్తుతం కార్పొరేట్, కమ్యూనల్ (మతోన్మాదం) గొలుసును ఛేదించటమనే అంశంపై అధ్యయనం చేయాలి. పార్టీ రాజకీయ వ్యూహాత్మక పంథాకు అదే కీలకం. కార్మికవర్గ పార్టీగా ఆర్థిక పోరాటాలను కొనసాగిస్తూనే ప్రజల మధ్య చీలికలు తెస్తున్న కేంద్రంలోని బీజేపీ, దాని వెనకున్న ఆరెస్సెస్ కుట్రలను తిప్పికొట్టాలి. మోడీ హయాంలో నయా ఫాసిస్టు ధోరణులు పెచ్చరిల్లుతున్న తరుణంలో వాటి నుంచి దేశాన్ని రక్షించాలి.

- ఎంఏ బేబీ



విప్లవపథానికి నూతనసేనాని

సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ

- 18 మందితో పొలిట్‌బ్యూరో
- 84 మందితో కేంద్ర కమిటీ
- తెలంగాణ నుంచి సీసీలోకి తమ్మినేని, జాన్‌వెస్లీ, ఎస్.వీరయ్య, టి.జ్యోతి

మదురై నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నూతన ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమిళనాడులోని మదురైలో నిర్వహించిన సీపీఐ (ఎం) 24వ అఖిల భారత మహాసభ ఆయన్ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది. మొత్తం 18 మందితో పార్టీ పొలిట్‌బ్యూరో, 84 మందితో కేంద్ర కమిటీని ఎన్నుకున్నారు. మహాసభ చివరి రోజైన ఆదివారం సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య బేబీ ఎన్నికను ప్రకటించారు. అనంతరం పొలిట్‌బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్‌కరత్...బేబీతో కలిసి ప్రతినిధులకు అభివాదం చేస్తూ ఆయన్ను పరిచయం చేశారు. ఈఎమ్ఎస్ నంబూద్రిపాద్ తర్వాత కేరళ నుంచి సీపీఐ (ఎం)కు సారధ్య బాధ్యతలు చేపట్టిన నాయకుడు బేబీయే కావటం గమనార్హం. కాగా తెలంగాణ నుంచి పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ(సీసీ)లో కొనసాగనున్నారు. సీసీలోకి కొత్తగా ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతోపాటు ఎస్.వీరయ్య, టి.జ్యోతి ఎన్నికయ్యారు. ఇప్పటి వరకూ కేంద్ర కమిటీలో కొనసాగిన చెరుపల్లి సీతారాములు, జి.నాగయ్య ప్రస్తుత మహాసభలో రిలీవ్ అయ్యారు.



రాములోరికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు

భద్రాద్రిలో శ్రీరామనవమి సందర్భంగా సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు



- నిలిచిన ఆనవాయితీ పునరుద్ధరణ
- హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రులు..
- నేడు పట్టాభిషేకం..గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరు
- సారపాకలో సన్నబియ్యం అన్నం రుచి చూసిన సీఎం, మంత్రులు
- ప్రభుత్వ పథకాలపై లబ్దిదారులను ఆరా తీసిన సీఎం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

భద్రాచలంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. దాదాపు పదేండ్ల క్రితం నిలిచిపోయిన ముఖ్యమంత్రుల రాక ఆనవాయితీని పునరుద్ధరిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, సతీమణి గీతతో కలిసి శ్రీరామనవమి వేడుకలకు వచ్చారు. ఉదయం 11.35 గంటలకు శ్రీసీతారాముల కళ్యాణానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గీత దంపతులకు ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి దంపతులు మల్లు భట్టివిక్రమార్క, నందిని, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి మాధురి, మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరహరి, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మెన్ బీఆర్ నాయుడు దంపతులు కళ్యాణానికి హాజరయ్యారు. నవమి సందర్భంగా భద్రాచలానికి భక్తులు భారీగా తరలిరావడంతో మిథిలాస్టేడియం కిక్కిరిసింది. ఇక సోమవారం రామయ్యకు పట్టాభిషేకం జరపనున్నారు. ఈ కార్యక్రమానికి ...5లో

అమెరికాలో భారీ ఆందోళనలు

ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు

- 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో నిర్వహణ
- ర్యాలీలు, నినాదాలు, ప్లకార్డుల ప్రదర్శన
- పాల్గొన్నవారు ఆరు లక్షల మందికి పైనే
- ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎదురైన తీవ్ర ప్రతిఘటన
- ఇతర దేశాల్లోనూ నిరసన జ్వాలలు



వాషింగ్టన్ : అమెరికాలో ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదరవుతున్నది. ట్రంప్, ఆయన యంత్రాంగంలో భాగమైన ప్రపంచ సంపన్నుడు, వివాదాస్పద డోజ్‌కు నేతృత్వం వహిస్తున్న మస్క్ విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో ఆందోళనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ చర్యలతో వారు తమ ఆగ్రహావేశాలను వెలిబుచ్చారు. 'హ్యాండ్స్ ఆఫ్' అనే ఈ ...13లో



గుండెపోటుతో యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మృతి

పార్టీ అఖిల భారత మహాసభల్లో ఉండగా హార్ట్‌ఎటాక్

- మదురైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స
- ఆదివారం మధ్యాహ్నం మరోసారి స్ట్రోక్‌తో మరణం
- విద్యార్థి దశ నుంచీ వామపక్ష ఉద్యమాల్లోనే..
- ప్రస్తుతం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
- పార్టీ తెలంగాణ, ఏపీ రాష్ట్ర కమిటీల సంతాపం
- నేటి ఉదయానికి ఖమ్మం చేరుకోనున్న భౌతికకాయం


ఫైల్

వివరాలు 5లో..

పాంబన్ వంతెన ప్రారంభం

- రూ.535 కోట్లు.. నాలుగేండ్లలో నిర్మాణం
- జాతికి ప్రధాని మోడీ అంకితం
- తమిళనాడు ముఖ్యమంత్రి గైర్హాజరు
- డీలిమిటేషన్ భయాలను మోడీ తొలగించాలి : సీఎం స్టాలిన్ డిమాండ్



వివరాలు 13లో..

మైనారిటీలు..అణగారిన వర్గాలే

టార్గెట్



- వారికి వ్యతిరేకంగా పలు ద్వేషపూరిత ప్రసంగాలు
- సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఎ.ఎస్ ఓకా ఆందోళన

న్యూఢిల్లీ : భారత్‌లోని మైనారిటీలు, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా అనేక ద్వేషపూరిత ప్రసంగాలు ఉంటున్నాయని సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ఎ.ఎస్ ఓకా అన్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చే ద్వేషపూరిత ...13లో

వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు

ముజఫర్‌నగర్‌లో 300 మందికి నోటీసులు

ఒకొక్కరు రూ. 2 లక్షల బాండ్లు చెల్లించాలని ఆదేశం

ముజఫర్‌నగర్ : వక్ఫ్ (సవరణ)బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు చేసినందుకు 300 మందికి నోటీసులు జారీ చేసిన ఘటన ఉత్తరప్రదేశ్‌లో ముజఫర్‌నగర్‌లో చోటు చేసుకుంది. ఈ నెల 16న విచారణకు కోర్టు ముందుకు హాజరుకావాలని, ఒకొక్కరు రూ. 2 లక్షల బాండ్లు చెల్లించాలని నోటీసుల్లో ఆదేశించినట్లు నగర ఎస్పీ సత్యనారాయణ ప్రజాపత్ ఆదివారం తెలిపారు. పోలీసుల నివేదిక ఆధారంగా నగర మేజిస్ట్రేట్ వికాస్ కశ్యప్ ఈ నోటీసులు జారీచేశారు. పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లును ఆమోదించడానికి వ్యతిరేకిస్తూ శుక్రవారం ముజఫర్‌నగర్‌లో వివిధ ప్రార్థనల తరువాత ఈ నిరసనలు జరిగాయి. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనల్లో పాల్గొన్నారు. సిసిటివి ఫుటేజ్‌ల ద్వారా 300 మందిని గుర్తించి, వారికి నోటీసులు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. శనివారం వరకూ ఈ సంఖ్య 24గా ఉండగా, ఆదివారం 300కు చేరుకోవడం విశేషం. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, మరింత మందిని గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. వక్ఫ్ (సవరణ)బిల్లును రాజ్యసభలో 128-95తో ఆమోదం పొందింది. లోక్‌సభలో దీనికి మద్దతుగా 288 మంది ఓటు వేయగా, 232 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. శనివారంపై ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. అయితే ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. అలాగే ఈ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

పరవాడ ఫార్మాసిటీలో విషవాయువు పీల్చి కార్మికుడు మృతి

పరవాడ (అనకాపల్లి) : అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని రాంకీ కామన్ ఆఫ్లిమెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో విషవాయువులు పీల్చి ఓ కార్మికుడు చనిపోయాడు. నిన్న అర్ధరాత్రి శాంపిల్స్ సేకరిస్తుండగా ల్యాబ్ టెక్నీషియన్ అప్పలనాయుడు స్పృహ కోల్పోయాడని తోటి కార్మికులు చెప్పారు. అనంతరం కేజీహెచ్ కు తరలించి చికిత్స అందిస్తుండగా చనిపోయాడని తెలిపారు. సక్రమమైన మాస్కులు లేకపోవడంతోనే అప్పలనాయుడు చనిపోయాడని సిఐటియు నేత గనిశెట్టి సత్యనారాయణ ఆరోపించారు. మృతుడి కుటుంబానికి రాంకీ యాజమాన్యం కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

పాదయాత్ర ముగించి ద్వారకకు ..

- చేరుకున్న అనంత్ అంబానీ

ద్వారక : రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ చిన్నకుమారుడైన అనంత్ అంబానీ గుజరాత్‌లోని తమ పూర్వీకుల స్వస్థలం జామ్‌నగర్ నుంచి శ్రీకృష్ణుడి క్షేత్రమైన ద్వారకకు చేపట్టిన పాదయాత్ర ఆదివారంతో ముగిసింది. ఈరోజు ద్వారకకు చేరుకొని శ్రీ కృష్ణుడిని దర్శించుకున్నారు. నేడు శ్రీరామ నవమిని పురస్కరించుకొని ... తల్లి నీతా అంబానీ, భార్య రాధికా మర్చంట్‌తో కలిసి అనంత్ అంబానీ పూజలు నిర్వహించారు. పాదయాత్రలో తనకు తోడుగా నిలిచినవారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంపై నీతా అంబానీ మీడియాతో మాట్లాడుతూ... తన కుమారుడు పది రోజులపాటు పాదయాత్ర చేసి ద్వారకకు చేరుకోవడం గర్వంగా ఉందని అన్నారు. వారితోపాటు పాదయాత్రలో పాల్గొన్న యువకులందరూ దేశ సంస్కృతిని వ్యాప్తి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంత్‌కు మరింత బలాన్ని ఇవ్వాలని తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ద్వారకకు 170 కిలోమీటర్ల మేర పాదయాత్రను మార్చి 29న ప్రారంభించిన అనంత్ .... రోజుకు 20 కి.మీ.ల చొప్పున నడిచారు. నిత్యం రాత్రివేళ ఏడు గంటల చొప్పున నడుస్తూ మార్గమధ్యంలో ఎదురయ్యే ప్రజలతో మమేకమయ్యారు. ఈ యాత్రలో కొందరు స్థానికులు సైతం ఆయనకు సంఘీభావంగా నడిచారు.

ఆఫ్రికన్ల వీసాల రద్దు

- ట్రంప్ మరో దుందుడుకు చర్య

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద నిర్ణయాలతో దుందుడుగు వైఖరిని కొనసాగిస్తున్నారు. ఇటీవల సరైన పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటున్న ఆఫ్రికా పౌరులను వెనక్కి పంపారు. అయితే దీనిపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తమైంది. దీంతో ట్రంప్ ప్రభుత్వం తమ దేశాలకు వచ్చిన ఆయా ఆఫ్రికా దేశాల పౌరులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారి వీసాలను రద్దు చేస్తోంది. ఇమిగ్రేషన్ చట్టాల అమలును వేగవంతం చేసే ప్రయత్నాలలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ప్రకటించారు. డిపోర్టేషన్ విషయంలో తన ప్రవర్తన మార్చుకొని.. సమస్యను పరిష్కరించే వరకు దక్షిణ సూడాన్‌కు చెందిన వారి వీసా అపాయింట్‌మెంట్లను రద్దు చేశామని..కొత్త వీసాల జారీ ప్రక్రియను నిలిపివేస్తున్నామని మార్కో రూబియో తెలిపారు. దీంతో అక్కడి పౌరులు ఎవరూ వీసాపై అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉండదన్నారు.

కేడబ్ల్యూడీటీ-2 ఎదుట సమర్థవంతంగా వాదనలు వినిపించాలి

న్యాయవాదులకు సంపూర్ణ సహకారం : మంత్రి ఉత్తమ్ ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై కృష్ణా జలాల ట్రిబ్యునల్-2 ఎదుట సమర్థవంతంగా వాదనలు వినిపించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. కృష్ణా, గోదావరి జలాశయాలలో తెలంగాణకు కేటాయింపుల కోసం న్యాయస్థానాల్లో రాష్ట్రం తరపున వాదనలు వినిపిస్తున్న న్యాయవాదుల బృందానికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం రోజున నీటిపారుదల శాఖ కేంద్ర కార్యాలయం జలసౌధలో నీటిపారుదల శాఖాధికారులతో పాటు న్యాయవాదుల ప్రతినిధుల బృందంతో మంత్రి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నీటిపారుదల సలహాదారు ఆదిత్యాదాస్ నాథ్, ఈఎన్సీలు అనిల్‌కుమార్, విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది సీఎస్.వైద్యనాథన్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఇప్పటిదాకా కృష్ణా ట్రిబ్యునల్-2 ఎదుట జరిగిన వాదనలను పూర్తిగా సమీక్షించడంతోపాటు ఏప్రిల్ 15, 16 తేదీల్లో ట్రిబ్యునల్‌లో లేవనెత్తాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చించి ముందస్తు వ్యూహాన్ని రూపొందించారు. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అనంతరం కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, న్యాయబద్ధంగా తెలంగాణకు రావాల్సిన నీటి కేటాయింపులు వంటి అంశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పూర్తిస్థాయిలో అధికారులు, న్యాయవాదులు వివరించారు. అందుకు మంత్రి స్పందిస్తూ న్యాయ బద్ధంగా తెలంగాణకు రావాల్సిన నీటి కేటాయింపులపై బలమైన వాదనలు వినిపించేందుకు మార్గనిర్దేశం చేశారు. దశాబ్దాలుగా సాగునీటిపై ఆధారపడి సేద్యం చేస్తున్న రైతాంగం నీటి కొరతతో ఆత్మక్షోభకు గురైందనీ, అటువంటి అన్యాయ పరిస్థితిని సరిదిద్దేందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారించిందని గుర్తుచేశారు. అదే సమయంలో కృష్ణా ట్రిబ్యునల్ -2 ముందు వాదనలకు అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించడంతోపాటు ఢిల్లీలో ఉన్న బృందంతో సమన్వయం చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తమకు అందించాలని మంత్రి ఉత్తమ్ నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన వరకు వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, అప్పీళ్లు, వాటి ప్రస్తుత స్థితిపై ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందించాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అంతర్‌రాష్ట్ర జల వివాదాల పరిష్కారానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు.

ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రజలకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సీతారాముల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. సీతారాముల దీవెనలతో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ప్రార్థించారు. రాముని జీవితం ఆదర్శప్రాయం, అనుసరణీయం అని మంత్రి వ్యాఖ్యానించారు. శ్రీరాముని జీవిత విశేషాల గురించి, తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించాలని సూచించారు. రాముడు చూపిన మార్గంలో ప్రజా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.

మీ వయసు కూడా గతం కంటే పెరిగింది !

- మోడీకి చిదంబరం కౌంటర్



చెన్నయ్ : తమిళనాడుకు గత యుపిఎ ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు ఇస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు పి.చిదంబరం ఖండించారు. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పెరిగినప్పుడు ఖర్చులు, కేటాయింపులు కూడా పెరుగుతాయని, ఈ విషయం ఆర్థిక శాస్త్ర విద్యార్థులను అడిగినా చెబుతారని, ఈ మాత్రం కూడా ప్రధానికి తెలియదా అంటూ ఆయన ఎద్దేవా చేశారు. 'గతం కంటే మీ వయసు కూడా పెరిగింది. నిధులు పెంచామనడం కాదు..దేశ జిడిపిలో ఎంత శాతం కేటాయించారనేది ముఖ్యం' అని ఆయన పేర్కొన్నారు. 'ప్రధానితో సహా కేంద్రమంత్రులు 2004-14తో పోలిస్తే.. 2014-24 మధ్య కాలంలో తమిళనాడుకు అధికంగా నిధులు ఇచ్చామని పదే పదే చెబుతున్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని ప్రధాని చెప్పారు. ఫస్టియర్ ఎకానమీ విద్యార్థిని అడగండి. 'ఎకానమీ మ్యాట్రిక్' ఎప్పుడూ గతేడాది కంటే ఎక్కువగానే ఉంటుందని చెబుతారు. జిడిపి గతంలో కంటే ఇప్పుడు పెరిగింది. కేంద్ర బడ్జెట్ మొత్తం మునుపటి కంటే పెరుగుతుంది. ప్రభుత్వ మొత్తం ఖర్చులూ అంతే. మీ వయసు కూడా గతేడాది కంటే పెరిగింది. అంకెల పరంగా ఆ సంఖ్య పెద్దగానే కనిపించి ఉండొచ్చు. అంతేకానీ, జిడిపి పరంగా లేదా మొత్తం వ్యయ నిష్పత్తి పరంగా అది ఎక్కువగా ఉందా?' అని చిదంబరం సోషల్ మీడియాలో ప్రశ్నించారు. రామేశ్వరంలో పాంబన్ వంతెనను ప్రారంభించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ తమిళనాడుకు కేంద్రం గతంలో కంటే నిధులు పెంచినప్పటికీ.. కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారంటూ ఆరోపించారు.

చీతాలకు నీళ్లిచ్చి దాహం తీర్చాడు...ఉద్యోగం కోల్పోయాడు ..!



భోపాల్ : దాహంతో అల్లాడిపోతున్న చీతాలకు ఓ డ్రైవర్ నీరు పోశాడు. చీతాల దాహం తీర్చిన ఆ డ్రైవర్ ఉద్యోగంపై వేటుపడింది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో జరిగింది. రాష్ట్రంలోని అటవీ శాఖకు చెందిన ఓ డ్రైవర్.. కునో జాతీయ పార్క్‌లోని చీతాలకు నీరు అందించాడు. ఓ చెట్టు కింద సేద తీరుతున్న జ్వాల (చీతా) దాని నాలుగు పిల్లలను గమనించిన అతడు.. ఓ క్యాన్‌లో నీరు తీసుకొచ్చాడు. ఓ పాత్రలో నీటిని నింపి వాటిని తాగమంటూ పిలిచాడు. దాహంతో ఉన్న ఆ వన్యప్రాణులు వాటిని తాగాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సోషల్ మీడియాలో చాలామంది స్పందిస్తూ.. "ఆ వ్యక్తి చేసింది నిజంగా గొప్ప పని".. "మనుషులు, వన్యప్రాణులకు మధ్య ఇలాంటి స్నేహపూర్వక బంధం ఉండాలి".. "ఈ దృశ్యం చూడముచ్చటగా ఉంది" అంటూ కామెంట్లు చేశారు. ఓ వైపు ప్రశంసలు కురిపిస్తున్న వేళ.. ఆ డ్రైవర్‌పై ఉన్నతాధికారులు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడిని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. "చీతాలకు నీరు అందించాలని గ్రామస్థులు అనుకుంటున్నారు. ఈ జీవాలు సహజంగానే ముప్పు కలిగించేవి కావని తెలుసుకుంటున్నారు. కానీ, ఈ ప్రాంతం సహజ పర్యావరణ వ్యవస్థలో భాగమని వారంతా గ్రహించారు. అందుకే, వన్యప్రాణులతో (చీతాలతో) స్నేహపూర్వకంగా ఉండాలని కోరుకుంటున్నారు. కానీ, ఇది ఏ మాత్రం పద్ధతి కాదు" అని అటవీ శాఖ అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల జ్వాల దాని పిల్లలు ఓ జంతువును వెంబడిస్తూ గ్రామంలోకి చొరబడ్డాయి. పొలంలోని కొందరు వాటిని చూసి ఆందోళనకు గురయ్యారు. గ్రామస్థులు చీతాలపై రాళ్ల దాడికి తెగబడ్డారు. దీంతో ఆ మూగజీవాలు అక్కడి నుంచి పారిపోయి ప్రాణాలతో బయటపడ్డాయి. ఈ క్రమంలోనే వాటికి నీటిని అందిస్తున్న వీడియో బయటకొచ్చింది.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై పోరాడాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి
- వాజ్‌పేయి, అద్వానీ కలలు మోడీతో సాకారం : ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్
- హైదరాబాద్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ పాలనలో పదేండ్లలో ప్రజల్లో వ్యతిరేకత మొదలైతే.. కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను అడుగడుగునా ఎండగడుతూ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆ పార్టీ జెండాను కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అవినీతి లేకుండా సమర్థవంతమైన పాలన అందించడమే తమ పార్టీ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలోనూ, న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విఫలమయ్యాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ అవినీతి, అహంకార పాలన నుంచి, కేసీఆర్ కుటుంబ రాజకీయాల నుంచి, ఎంఐఎం అధికార దాహం నుంచి తెలంగాణను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ ఎంపీ, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..వాజ్‌పేయి, అద్వానీ కలలను ప్రధాని మోడీ సాకారం చేస్తు న్నారని చెప్పారు. ముస్లింలలోని పేదలకు న్యాయం చేయాలనీ, వక్ఫ్ ఆస్తుల ద్వారా మేలు జరగాలనే ఉద్దేశంతోనే తమ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ చేసిందని తెలిపారు. ఉత్తరాఖండ్, ఛత్తీస్‌ఘఢ్, గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఏకపక్షంగా మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రతిపక్ష పార్టీలు కులం, మతం, ప్రాంతం, భాషల పేరుతో దేశాన్ని విభజించేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, బంగారు శృతి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ చేయాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్న, నిర్మిస్తున్న వివిధ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి నిర్మాణానికి సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి కోరారు. ఆదివారం ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. 66 ఏండ్ల కాలంలో తెలంగాణలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం జరిగితే..మోడీ ప్రధాని అయ్యాక 11 ఏండ్లలో 2500 కిలోమీటర్ల నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. రూ.12,619.27 కోట్ల వ్యయంతో 16 ప్రాజెక్టులకు సంబంధించిన మరో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారుల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వాటి నిర్మాణానికి 1,550.529 హెక్టార్ల భూమి అవసరముండగా.. 904.097 హెక్టార్ల భూమిని మాత్రమే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ, జాతీయ రహదారుల సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసిందని పేర్కొన్నారు. జాతీయ రహదారులు ఆయా ప్రాంతాలలో సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక ప్రగతికి ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తొలగిపోయి ప్రమాదాలు కూడా చాలా వరకు తగ్గాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో సేకరించి ఇస్తే ఆయా రహదారి ప్రాజెక్టులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి వీలుగా ఉంటుందనీ, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓ అధికారి వాహన దుర్వినియోగం

- రెండు ప్రభుత్వ వాహనాలున్నా వ్యక్తిగత పనులకు ప్రయివేట్ వాహనం
- టీశాక్స్‌లో తరచూ వివాదాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికారులు ప్రభుత్వ విధులు నిర్వహించేందుకు ఆయా రాష్ట్ర కార్యాలయాల్లో వాహనాలను అందుబాటులో ఉంచుతుంది. వాహనాలు లేని సమయంలో అద్దెకు సమకూర్చడం పరిపాటి. అయితే తరచూ వివాదాలను ఎదుర్కొంటున్న ఒక అధికారి ఏకంగా రెండు ప్రభుత్వ వాహనాలు ఉన్నప్పటికీ మరో వాహనాన్ని అద్దెకు తీసుకుని వ్యక్తిగత పనులకు ఉపయోగించు కుంటున్నట్టు సమాచారం. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో ఆ అధికారిపై తరచూ వివాదాలు అలుముకుంటున్నాయి. ఉద్యోగుల్లో ఇదే రకమైన చర్చ కొనసాగుతూనే ఉన్నది. గత ఏడాది కాలంగా ప్రయివేటు వాహనాన్ని అద్దెకు తీసుకుని ప్రతి నెలా రూ.78 వేలను చెల్లిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. పైపెచ్చు కార్యాలయంలో ఒక గదిని ఉదయం ప్రభుత్వ కార్యాలయంగా ఉపయోగిస్తుంటే సాయంత్రానికి ట్యూషన్ రూంగా మార్చేస్తున్నట్టు తెలుస్తున్నది. అంతేకాక ఈ వాహనాన్ని కుటుంబ సభ్యుల వ్యక్తిగత పనుల కోసం తిప్పుతున్నట్టు ఉద్యోగులు చర్చించుకుం టున్నారు. హెచ్ఐవీ రోగుల కోసం వినియో గించాల్సిన నిధులను రకరకాల రూపాల్లో పక్కదారి పట్టించడం సరికాదని ఉద్యోగులు చెబుతున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఆ నిధులను వారి సేవల కోసమే ఉప యోగించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తే వాహనాల దుర్వినియోగంతో పాటు అనేక అవకతవకలు బయటపడే అవకాశముందని చెబుతున్నారు. టీశాక్స్‌ను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.





రెడ్ సిటీగా మదురై

సీతారాం ఏచూరి నగర్ (మదురై) నుంచి నవతెలంగాణ ప్రతినిధి

మదురై వీధులన్నీ ఎర్రజెండాలతో నిండిపోయాయి. జనప్రవాహం సముద్రపు కెరటాలను తలపిస్తూ తరలివచ్చింది. అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం జరిగిన భారీ బహిరంగ సభకు శనివారం సాయంత్రం నుంచే కార్యకర్తలు, ప్రజల రాక ప్రారంభమైంది. ఆదివారం ఉదయానికి నగరంలో ఎక్కడ చూసినా ఎర్రజెండాలు, ఎరుపు వస్త్రాల్లో ఉన్న ప్రజలు, కార్యకర్తలు కనిపించారు. వీరిస్తున్న నినాదాలతో నగరం మారుమోగింది. 'సోషలిజం అజేయం... సోషలిజమే భవిష్యత్తు' వంటి నినాదాలు నగరంలో నలువైపులా ప్రతిధ్వనించాయి. తమిళనాడులోని వివిధ జిల్లాలతో పాటు, పొరుగునే ఉన్న కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్నాటకల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఆదివారం ఉదయానికే మదురైకి చేరుకున్నారు. మరోవైపు వేలాది మంది రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు మదురై నగరాన్ని మైమరిపించింది. నినాదాలు చేస్తూ, పాటలు పాడుతూ బహిరంగ సభ జరిగే ఎస్. శంకరయ్య నగరంవైపు జన ప్రవాహం పోటెత్తింది. ర్యాలీలో, సభలో ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్టు స్థానిక నాయకులు తెలిపారు. ఇటీవల ఒక కార్యక్రమంలో నిద్రలేని నగరంగా రాష్ట్ర ప్రజలు భావించే మదురై.. రెడ్‌సిటీగా మారాలన్న ఆకాంక్షను తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ వ్యక్తం చేశారు. ఆ ఆకాంక్షను నిజం చేస్తూ మహాసభ ముగింపు మదురైని అరుణారుణం గావించింది.

ఎప్పటికప్పుడు అనువాదం

సీతారాంఏచూరి నగర్ (మదురై) నుంచి నవతెలంగాణ ప్రతినిధి



సీపీఐ(ఎం) అఖిల భారత మహాసభ అంటేనే దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వందలాది మంది ప్రతినిధులు హాజరవుతారు. ప్రతినిధులు సహజంగానే వారి మాతృభాషలో మాట్లాడటానికి ఆసక్తి చూపుతారు. కార్మికవర్గ పార్టీ కావడంతో ఎక్కువ మంది ప్రతినిధులు ఆ వర్గాల నుంచే వస్తారు. దీంతో ఇంగ్లీషు ఉపన్యాసాలు కూడా అందరికి అర్థం కావడం ఒక్కోసారి సమస్యగా మారుతుంది. దీంతో ప్రతిసారి అనువాదం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మదురైలో జరుగుతున్న సమావేశంలో ఆ సమస్య తప్పింది. ప్రతినిధులు హిందీతో పాటు ఏ భాషలో మాట్లాడినా ఎప్పటికప్పుడు ఇతర భాషల్లోకి అనువాదం చేసే ఏర్పాటు చేశారు. దీనికోసం ప్రతినిధులు హెడ్‌సెట్ పెట్టుకుంటే చాలు.. వారి భాషలోకి అనువాదమై పోతుంది. సాధారణంగా పార్లమెంటు వంటి అత్యున్నత స్థాయి సమావేశాల్లో ఈ అనువాద సాంకేతికతను వాడుతున్నారు. సీపీఐ(ఎం) మహాసభలో ఆ సాంకేతికతను వినియోగించారు.

హిందీ, ఇంగ్లీష్, మళయాళం, బెంగాలీ, తమిళం, తెలుగుతో పాటు మరికొన్ని భాషల్లోనూ ఈ అనువాదాన్ని అందుబాటులో ఉంచారు. దీనికోసం తమిళనాడు రాష్ట్ర కమిటీలోని సాంకేతిక, మౌలిక వసతుల కమిటీ ప్రత్యేకంగా ఒక యాప్‌ను అభివృద్ధి చేసింది. మహాసభ జరుగుతున్న హాలులో మాత్రమే పనిచేసేలా ఈ యాప్‌ను రూపొందించారు. చర్చల గోప్యతను దృష్టిలో ఉంచుకొని ఈ విధానాన్ని అవలంభించినట్టు తమిళనాడు రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతన్ తెలిపారు.


బిజీబిజీగా సీసీ తాత్కాలిక కార్యాలయం

సీతారాం యేచూరి నగర్: సీపీఐ(ఎం) అఖిల భారత 24వ మహాసభ ఆదివారం తుది దశకు చేరుకుంది. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ మహాసభ విజయవంతం కావడంలో ఇక్కడ ఏర్పాటు చేసిన కేంద్ర కమిటీ తాత్కాలిక కార్యాలయం పని చేసిన తీరు ఎంతో కీలకం. నివేదికలు, తీర్మానాలు, సవరణలు, ప్రతినిధుల అర్హతల సమాచారం తయారు చేస్తూ ఇక్కడి సిబ్బంది రోజుల తరబడి విరామం లేకుండా పనిచేశారు. ఢిల్లీ ఏకే జీ భవన్‌లో పనిచేస్తున్న ఎం.వి. సుమ, వి.ఎస్. నితిన్‌లతో పాటు ఇతరులు సీసీ ఆఫీస్ కార్యకలాపాలను సమన్వయం చేశారు. అలాగే తమిళనాడు బ్యాంకు, ఇన్సూరెన్స్ యూనియన్లలో పనిచేసే 15 మంది కార్యకర్తలు సహకారం అందించారు. మదురైలో జరిగిన పార్టీ మహాసభ కొన్ని విషయాల్లో భిన్నంగా ఉందని ఈ బృందా నికి నేతృత్వం వహించిన మురళీధరన్ చెప్పారు.

సాధారణంగా ప్రతినిధుల అర్హతలను సమావేశ చివరి దశలో మాత్రమే ఆమోదిస్తారు. కానీ ఈసారి ప్రారంభం కాకముందే ఆ సమాచారం సమర్పించి ఆమోదం పొందిన తర్వాతే ప్రతినిధులను అనుమ తించారు. ఈ సమాచారాన్ని సేకరించేందుకు ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. గత పార్టీ మహా సభతో ఈ సమావేశంలోని ప్రతినిధుల అర్హతలను పోల్చి చూసినట్టు ఆయన తెలిపారు.

డీప్ సీ మైనింగ్‌ను నిషేధించండి

సీతారాం ఏచూరి నగర్ (మదురై)నుంచి నవతెలంగాణ ప్రతినిధి



దేశవ్యాప్తంగా కోట్లాది మంది మత్స్యకారుల జీవనాధా రాన్ని నాశనం చేస్తున్న డీప్ సీ మైనింగ్ విధానాన్ని నిషేధించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు అఖిలభారత మహాసభలో తీర్మానం చేసింది. కార్పొరేట్ లాభాలను దృష్టిలో ఉంచుకుని ప్రకృతి వనరులను ప్రయివేట్ రంగానికి అప్పగిస్తూ, సముద్ర జీవవైవిధ్యాన్ని అస్థిరపరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ఈ విధానం క్షీణింపజేస్తోందని తీర్మానంలో పేర్కొన్నారు. విధ్వంస కరమైన ఈ చర్య నుంచి మోడీ ప్రభుత్వం తక్షణమే వెనక్కి తగ్గాలని, కేంద్ర కమిటీ సభ్యుడు టి.ఎం. థామస్ ఐజాక్ ప్రవేశపెట్టిన తీర్మానంలో డిమాండ్ చేశారు. ఈ తీర్మానానికి కేంద్ర కమిటీ సభ్యుడు అలీ కిశోర్ పట్నాయక్ మద్దతు ఇచ్చారు. 'సముద్ర మ్యాపింగ్ చట్టం (2002)'కు 2023లో చేసిన సవరణలతో, లోతు సముద్రాల్లోని ఖనిజ వనరులను ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలు దోపిడీ చేసుకునేలా అవకాశం కల్పించారు. 2023 వరకు, తీర ప్రాంతాల్లో మైనింగ్ ప్రారంభించేందుకు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ లాంటి సంస్థలకే అనుమతి ఉండేది. కానీ చట్టంలో మార్పులు చేసిన తర్వాత, ప్రయివేట్ కంపెనీలకూ ఈ అనుమతి లభించింది. దీని ద్వారా నియంత్రణ లేని వనరుల దోపిడీకి తెరతీశారు. విచ్చలవిడిగా జరిగే ఈ మైనింగ్ వల్ల ప్రకృతి సహజంగా ఏర్పడిన రక్షణ వ్యవస్థలు బలహీనపడతాయి. ఫలితంగా సునామీ, తుఫానులు, భూకంపాలు, సముద్ర జీవుల నాశనం వంటి విపత్తులు సంభవించే అవకాశం ఉంది. భారీ స్థాయిలో కర్బన ఉద్గారాలు విడుదలవుతాయి. దీంతో గ్లోబల్ వార్మింగ్ మరింత తీవ్రతరం అవుతుంది' అని తీర్మానంలో పేర్కొన్నారు.

ఆర్గనైజేషనల్ రిపోర్టుకు ఏకగ్రీవ ఆమోదం



సీతారాంఏచూరి నగర్ (మదురై)నుంచి నవతెలంగాణ ప్రతినిధి

ఆర్గనైజేషనల్ రిపోర్టును సీపీఐ(ఎం) అఖిలభారత 24వ మహాసభ ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఆమోదించింది. అంతకుముందు ఈ నివేదికపై ప్రతినిధులు చర్చలు జరిపారు. పొలిట్‌బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ ప్రతినిధులు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు సమాధానం ఇచ్చారు. అనంతరం మహాసభ ఈ నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం పార్టీ రాజ్యాంగానికి (పార్టీ కానిస్టిట్యూషన్) కొన్ని సవరణలను ప్రకాశ్‌కరత్ ప్రతిపాదించారు. వీటిని కూడా పార్టీ మహాసభ ఆమోదించింది.



వక్ఫ్ సవరణ వెనుక

ప్రమాదకర వ్యూహం

బహిరంగ సభలో కేరళ సీఎం పినరయి విజయన్

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం వివాదాస్పదమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకురావడం వెనుక ప్రమాదకరమైన వ్యూహం ఉందని కేరళ సీఎం పినరయి విజయన్ అన్నారు. అఖిలభారత మహాసభ ముగిసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 'ఈ చట్ట సవరణ ఒంటరిగా జరిగింది కాదు. ఇది ముందుగానే సిద్ధం చేసిన వ్యూహం. దీని వెనుక ముస్లింలను, క్రిస్టియన్లను ఒకరిపై మరొకరిని శత్రువులుగా చూపే వ్యూహం ఉంది' అని అన్నారు. మైనార్టీలను పరస్పరం ఢీ కొనేలా చేయడం ద్వారా లాభపడాలన్న లక్ష్యం దీనిలో ఉందని ఆయన చెప్పారు. ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న ఈ కుట్రను గుర్తించడంలో కొందరు విఫలమయ్యారని, దీనిలో ఇరు మతాలకు చెందిన వారున్నారని చెప్పారు. 'ముస్లింలు, క్రిస్టియన్లు రెండు మతాలు మైనార్టీల కిందకే వస్తాయి, ఆర్‌ఎస్‌ఎస్ ఒక వ్యూహం ప్రకారం ఇరువురిని రెచ్చగొడుతోంది. వక్ఫ్ సవరణ చట్టం రాగానే ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ పత్రిక ఆర్గనైజర్ కేథలిక్ చర్చి ఆస్తుల గురించి రాసింది. ఇది కాకతీయంగా జరిగింది కాదు. కావాలనే రాశారు'. అని చెప్పారు. 'ఇప్పటికే ఆర్‌ఎస్‌ఎస్ గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో ముస్లింలను లక్ష్యంగా చేసుకుంది. ఒడిశా, మధ్యప్రదేశ్‌లలో క్రిస్టియన్లు బాధితులవుతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో హిందువులు కాని ఆదివాసులు దాడులకు గురవుతుంటే, కేరళలో కమ్యూనిస్టులను వేటాడుతున్నారు'. అని చెప్పారు. అంతకుముందే గౌరీలంకేశ్, కల్బూరి తదితర మేధావులను సంఘ్‌పరివార్ శక్తులు పొట్టనబెట్టుకున్నాయని ఆయన అన్నారు. ఈ విషయాలు తెలిసినప్పటికీ కొన్ని రాజకీయ పార్టీలు మోడీ ప్రభుత్వానికి మద్దతివ్వడం బాధాకరమని చెప్పారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని చెప్పారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం తమకు అన్ని విధాలా సహకరిస్తోందని, రెండు ప్రభుత్వాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, ఇవి భవిష్యత్‌లోనూ కొనసాగాలని అన్నారు.

సీపీఐ(ఎం) నూతన కేంద్ర కమిటీ

నవతెలంగాణ-మదురై

సీపీఐ(ఎం) 24వ జాతీయ మహాసభ 85 మంది సభ్యులతో కేంద్ర కమిటీని ఎన్నుకుంది. ఈ నూతన కేంద్ర కమిటీ ఎంఎ బేబీ ప్రధాన కార్యదర్శిగా 18 మంది సభ్యుల పొలిట్ బ్యూరోను ఎన్నుకుంది. కేంద్ర కమిటీ సభ్యులలో 20శాతం మంది మహిళలున్నారు. 85 మంది సభ్యుల కేంద్ర కమిటీలో 30 మంది కొత్తవారు ఉన్నారు. ఒక స్థానం ఖాళీగా ఉంది.

కమిటీ సభ్యులు వీరే...

1. పినరయి విజయన్
2. బీవీ రాఘవులు
3. ఎంఎ బేబీ
4. తపన్ సేన్
5. నీలోత్పల్ బసు
6. ఎండీ సలీం
7. ఎ విజయరాఘవన్
8. అశోక్ ధావలే
9. రామచంద్ర డోమ్
10. ఎం.వి. గోవిందన్ మాస్టర్
11. వి శ్రీనివాసరావు
12. సుప్రకాష్ తాలూక్దార్
13. ఇష్ఫాకుర్ రెహమాన్
14. లల్లన్ చౌదరి
15. అవదేశ్ కుమార్
16. ప్రకాష్ విప్లవ్
17. మొహమ్మద్‌యూసుఫ్ తరిగామి
18. పికె శ్రీమతి (మహిళ)
19. ఇ.పి. జయరాజన్
20. థామస్ ఐజాక్
21. కె.కె. శైలజ (మహిళ)
22. ఎలమరం కరీం
23. కె రాధాకష్ణన్
24. కె.ఎం. బాలగోపాల్
25. పి రాజీవ్
26. పి సతీదేవి (మహిళ)
27. సి.ఎస్. సుజాత (మహిళ)
28. జస్వీందర్ సింగ్
29. సుఖ్వీందర్ సింగ్ షెఖో
30. అమ్రా రామ్
31. కె. బాలకష్ణన్
32. యు వాసుకి (మహిళ)
33. పి. సంపత్
34. పి. షణ్ముగం
35. టి వీరభద్రం
36. జితేంద్ర చౌదరి
37. హీరాలాల్ యాదవ్
38. శ్రీదీప్ భట్టాచార్య
39. సుజన్ చక్రవర్తి
40. అభాస్ రే చౌదరి
41. షమిక్ లాహిరి
42. సమ్మిట్ డే
43. డెబ్లినా హెంబ్రామ్ (మహిళ)
44. కె హేమలత (మహిళ)
45. రాజేంద్ర శర్మ
46. ఎస్ పుణ్యవతి (మహిళ)
47. మురళీధరన్
48. అరుణ్ కుమార్
49. విజూ కష్ణన్
50. మరియం ధావలే (మహిళ)
51. ఎ ఆర్ సింధు (మహిళ)
52. ఆర్ కరుమలయన్
53. కె ఎన్ ఉమేష్
54. విక్రమ్ సింగ్

నూతన సభ్యులు

55. అనురాగ్ సక్సేనా
56. హెచ్.ఐ. భట్
57. ప్రేమ్ చంద్
58. సంజయ్ చౌహాన్
59. కె ప్రకాష్
60. టి. పి. రామకష్ణన్
61. పుతలత్ దినేషన్
62. సలీఖా (మహిళ)
63. అజిత్ నవలే
64. వినోద్ నికోల్
65. సురేష్ పాణిగ్రహి
66. కిషన్ పరీక్
67. ఎస్. గుణశేఖరన్
68. జాన్‌వెస్లీ
69. ఎస్ వీరయ్య
70. దేబబ్రత ఘోష్
71. సయ్యద్ హుస్సేన్
72. కొన్నోయికా ఘోష్ (మహిళ)
73. మీనాక్షీ ముఖర్జీ (మహిళ)
74. సమన్ పాఠక్
75. మానెక్ డే
76. నరేష్ జమాటియా
77. రతన్ భౌమిక్
78. కష్ణ రక్షిత్ (మహిళ)
79. లోకనాథం
80. కె బాలభారతి (మహిళ)
81. డి. రమాదేవి (మహిళ)
82. టి జ్యోతి (మహిళ)
83. రాజేంద్ర సింగ్ నేగి
84. సాయిబాబు
85. -



బుల్డోజర్ రాజకీయాలను

అడ్డుకునే శక్తి వామపక్షాలకే

సీపీఐ(ఎం) సీనియర్ నేత బృందాకరత్

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వంతో పాటు బీజేపీ, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు అనుసరించే బుల్డోజర్ రాజకీయాలకు అడ్డుకునే శక్తి ఎర్రజెండాకు మాత్రమే ఉందని సీపీఐ(ఎం) సీనియర్ నేత బృందాకరత్ అన్నారు. ఆదివారం ముగిసిన 24వ మహాసభలో పొలిట్‌బ్యూరో నుంచి ఆమె రిలీవ్ అయ్యారు. కేంద్ర కమిటీకి ఆహ్వానితులుగా ఉన్న బృందాకరత్ మహాసభ అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రజల హర్షధ్వానాల మధ్య మాట్లాడుతూ ఇప్పటికే ఎర్రజెండా అనేకచోట్ల బుల్డోజర్ హింసను అడ్డుకుందని అన్నారు. సీతారాం ఏచూరి, కొడియేరి బాలకృష్ణన్, బుద్ధదేవ్ వంటి నేతలతో పాటు ఎందరో అమర వీరులు ఇచ్చిన స్ఫూర్తితో పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. 24వ మహాసభ సంక్షోభ సమయంలోనూ పార్టీ ఐక్యంగా, సమర్థవంతంగా పనిచేయగలిగిందని నిరూపించిందని చెప్పారు. ఏచూరి అనూహ్య మరణం తరువాత కూడా పార్టీ శ్రేణులు మతోన్మాదం మీద, ప్రజాసమస్యల మీద పోరాటాలు చేసి ఆయనకు ఘన నివాళు లర్పించాయని చెప్పారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. ఈ సభలో సీపీఐ(ఎం) సీనియర్ నేత ప్రకాశ్ కరత్, పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, బాలకృష్ణన్, వాసుకి ఆహ్వానసంఘ కోశాధికారి రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.



కేరళ సీఎం పినరయి విజయన్‌తో మాట్లాడుతున్న ప్రకాశ్ కరత్, బృందా కరత్



బహిరంగ సభకు ముందు ఎర్రదండు కవాతు

వాగ్దానం

ఈ కంటికి చీకట్లో ఎక్కడినుండి ఎక్కడికో
నడిచీ నడిచీ అలసిపోయి
ఎక్కడో విశ్రమించాను
కళ్లు తెరిచి చూస్తే
మెడకు పాములు చుట్టుకొని
బుస కొడుతున్నాయి
భుజాల మీద వాలిన నెమళ్లు
ముక్కుతో గీరుతున్నాయి
ఛాతీ మీద తాబేలొకటి కన్నీళ్లతో రోదిస్తోంది
కడుపు మీద తలపెట్టిన జింకలు
ఆకలిని చప్పరిస్తున్నాయి
వాటి గుండెల్లో ఏదో సొద ఉంది
లేచి చూడలేను గాని
సకల జీవరాశి నా పాదాల మీద పడి ఉంది
నేనేం చేయగలను
నేనో పనికిమాలిన ఓటరును
గుట్టలను తొవ్వినా అడవులను నరికినా..
భూములను అమ్ముకున్నా..
ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్లు దోచుకున్నా..
ఆ కీచకులను చూస్తూ
మౌనం పాటించే దారిన పోయే దానయ్యను
ఇప్పుడు ప్రశ్న నుదుటి మీద
తుపాకీ పెట్టబడి ఉంది
ఇప్పుడు ఉరిమే గొంతు మీద
కత్తి పెట్టబడి ఉంది
ఇప్పుడు అక్షరం చుట్టూ
ఊచల కంచెలు మొలుచుకొస్తున్నాయి
ఏం చేయమంటారు
కదిలితే ప్రాణం పోతుంది
ఇంతకుముందే చెప్పానుగా
మెడ చుట్టూ సర్పాల ఉచ్చు
బిగుసుకొని ఉంది
మూగజీవులారా మీరేం బాధపడకండి
ఎంతకాలమైనా సరే
ఈ అరణ్యాన్ని గాలిస్తాను
శిథిలమైపోతున్న ఒక అమరవీరుడి
స్థూపాన్ని కనుక్కుంటాను
వెలిసిపోయిన జెండాకు నెత్తురు పులుమి
కొత్త పొద్దుగా ఎగరేస్తాను.
(హెచ్.సి.యు విధ్వంసాన్ని చూసి)

- మౌనశ్రీ మల్లిక్, 8919338546

'కనికట్టు' కథలు

ఇవి కథలు మాత్రమే కావు. గ్రామజీవన దృశ్యాలు. ప్రకృతిని తమలో ఇంకించుకున్న ప్రజల అంతరంగ చిత్రణలు. కవి హృదయాన్ని ఇముడ్చుకున్న కథకుడి మనోహర అభివ్యక్తులు. పాఠకుడిని తన వెంట తీసుకువెళ్లే నాదస్వరాలు.

నందిని సిధారెడ్డి వీటి రచయితేకానీ, ఇవి అతను కల్పించిన కథలు కావు. అతను పుట్టిన చోటు, అక్కడి సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలు, విశ్వాసాలు, అనుబంధాలే కథలయ్యాయి. ఈ కథలు రాయడానికి కథకుడికి అవసరమైందల్లా పాత జ్ఞాపకాలను తలచుకున్నపుడల్లా మళ్లీ అనుభవించగలగడం. తన అనుభవాలు, అనుభూతులను సార్వజనీనం చేయడానికి ప్రయత్నించడం. ఇది ఇటీవల కథారచనలో నడుస్తున్న ధోరణే. అటువంటి కథల జాబితాకు ఈ సంకలనం మరో చక్కని చేర్పు.

బందారం కథల్లో అక్కడి భౌగోళిక పరిస్థితి, జనజీవనం ఉంటుంది. అక్కడి వృత్తులు, కళాకారులు ఉంటారు. అక్కడి ప్రకృతి, వర్గ, కుల, లింగ స్వభావాలు, వృత్తి కళాకారులే ఇందులోని పాత్రలు. అయితే వీటన్నిటినీ ఏకరువు పెడితే అది డాక్యుమెంటరీ అవుతుంది. వ్యాసమవుతుంది. ప్రాపంచిక దృక్పథం, రచనాశిల్పం, పాత్ర చిత్రణానైపుణ్యం అనే ముడిసరుకు సిధారెడ్డి వద్ద వున్నాయి. ఇవి మూడూ ఉన్నాయి కనకనే ఇవి మంచి కథలు.


ఈ కథల్లో వస్తువేమిటి? అని ప్రశ్నించుకున్నపుడు తరతరాలుగా ఉన్న విశ్వాసాలు (చినికి చినికి వాన మరికొన్ని), బాధ్యతారాహిత్యం, స్వార్థం మూర్తీభవించిన మగవాళ్లు (జంజాటం, కుంజీలు), స్వంత వ్యక్తిత్వం కలిగిన స్త్రీలు (యశోద వెంట, జాయిజాద్, మనసు పాడుగాను), వృత్తి కళాకారుల జీవితాలు మొదలైనవి. ఇందులో వస్తువులన్నీ తెలుగు కథకు కొత్తవి కావు. కానీ రచన మాత్రం ప్రత్యేకమే. అలాగే కొన్ని ప్రత్యేకమైన కథలు ఈ సంకలనాన్ని ప్రత్యేక రచనగా నిలబెడతాయి. అవి ఇక్కడ సంస్కృతికి సంబంధించినవి. పాటలు, నృత్యాలు, ఆచారాలు, వృత్తినైపుణ్యాలు, నమ్మకాలు కలగలిసినవి. బందారం జానపద సంస్కృతిని కళ్లకు కట్టించేవి. అక్కడి జీవన శకలాలను, అక్కడి జన జీవితంలోని అతిచిన్న విషయాలను కూడా రూపుకట్టించేవి.

అలాంటి మంచి కథల్లో ఒకటి ఋణానుబంధాలు. తనకు ఐశ్వర్యం తెచ్చిపెట్టిన ఆవు చనిపోతే ఊరి షావుకారు చాలా బాధపడతాడు. దానికి శాస్త్రోక్తంగా, మనిషికి చేయించినట్లుగా దహనకాండ జరిపిస్తాడు. ఆ క్రమం మొత్తం కళ్లకు కట్టినట్టు చిత్రిస్తాడు రచయిత. దాన్ని ఊరేగింపుగా తీసికెళ్లి దహనం చేసేవరకూ కుంటుకుంటూ అందరి వెంటా నడుచుకుంటూ వచ్చిన ముసలమ్మను చూసి జనం నవ్వుకుంటారు. నిజానికి ఆ ఆవు తల్లి ఈ ముసలమ్మదే. తన నాన్నమ్మను బతికించుకోడానికి డబ్బులేక, ఈ ఆవుతల్లిని ఈ ఆవు గర్భంలో ఉండగా, ముసలమ్మ షావుకారికి అమ్మేసింది. అదే ఆవుకు ఇప్పుడు వైభవంగా దహనకాండ జరిగింది. అప్పుడు తన నాన్నమ్మ దిక్కులేక మరణించింది. ఇప్పుడు ఈ ఆవుకు ఘనంగా దహనకాండ జరుగుతోంది. ఈ వైరుధ్యాన్ని చక్కని ఐరనీతో చెప్తాడు రచయిత.

ధ్వనిగర్భితమైన మరోకథే శానతనం. కొమరయ్యను ఊళ్లో అందరూ తక్కువగానే చూస్తారు. ఇంట్లో కూడ గారాం చేసేవాళ్లు, ఖాతరు చేసేవాళ్లు లేరు. తనను ఏ దుకాణదారుడూ కూర్చోనివ్వడు. ఎక్కడా ఆదరం లేదు. చివరకు చింతమొద్దు మీద కూర్చున్నా తరిమికొడతారు. కానీ.. పీర్ల పండగరోజు నిప్పులు రాజేస్తున్నప్పుడు, కట్టెలు తక్కువయ్యాయని పెద్దలంటారు. కొమరయ్య కట్టెలు వెతికి తెచ్చేందుకు సిద్ధపడతాడు. పరిగెత్తుకు వెళ్లి, తనను కూర్చోనివ్వని చింతమొద్దును తెచ్చి కాష్ఠంలో వేస్తాడు. అది చక్కగా రాజుకుని కాలి బూడిదవుతుంది. తనను కూర్చోనివ్వని చింతమొద్దును తగలబెట్టిన ఆనందం. ఎక్కడా వాచ్యం చెయ్యకుండా చివరి వాక్యంతో కొమరయ్య పగతీర్చుకున్నాడని పాఠకుడికి ధ్వనింపజేస్తాడు రచయిత.

వాచ్యత లేకపోవడమన్నది సిధారెడ్డి కథల్లో సామాన్య లక్షణం. రచయితగా ఎప్పుడూ తెరవెనక ఉండిపోవడమే అతనికిష్టం. ఒక ఘట్టాన్ని లేదా పాత్రను మనముందుంచి, తను తెర వెనక్కి తప్పుకోవడం ఈ రచయిత అలవాటు. ఆ పాత్రను గురించి రచయిత ఏం చెప్పదలుచుకున్నాడు? కథ ద్వారా అందించాల్సిన సందేశం లేదా అవగాహన ఏమిటి? ఇవేవీ మనకు స్పష్టం కాని కథలున్నాయి. అలాంటి విలక్షణమైన కథే బంగారు గురిగి.

కానీ అన్ని కథల్లోనూ ఈరకమైన వ్యూహం లేదు. సమగ్రచిత్రణకు నోచుకున్న పాత్రలూ ఉన్నాయి. ఉదాహరణకు 'కుంజీలు' లో కమల, 'యశోద వెంట' లో యశోద, గడీలవాడులో హనుమంతరావు, 'జాయిజాద్'లో జానమ్మ. అన్నిటికంటె చక్కని చిత్రణకు నోచుకున్నది ఏ వ్యక్తీ కాదు. బందారమనే ఆ ఊరే. ఈ కథల్లో ప్రధాన పాత్ర. ఊరు మానవీకరణ చెందిందనుకుంటే అది ఎలాంటి మనిషి? ఎల్లప్పుడూ ఉదాత్తంగా ఉంటుందా? హీరోయిజం ప్రదర్శిస్తుందా? న్యాయం పక్షం వహిస్తుందా? లేదు. ఆ గ్యారంటీ లేదు. బీభత్సం ప్రధానమైన 'చెడ్డ గడియ' కథలో ఊరు ప్రేక్షకపాత్రే వహిస్తుందంటాడు రచయిత. క్రియాశీలకంగా ఉండాలన్న నియమం ఊరికి లేదు. ఘోరాలు జరుగుతున్నా చూస్తూ ఊరుకుంటుంది. బాకీ' కథలో ఊరంతటికీ ప్రమాదం వచ్చినపుడు ఎక్కడలేని ఐకమత్యం వచ్చేసి, ఆ ప్రమాదఘడియ దాటగానే 'షరా మామూలే'. ప్రవృత్తి తలెత్తడం సర్వసాధారణమని చూపిస్తాడు రచయిత (ఈ కథ చదివితే అమరావతి కథల్లో 'వరద' కథ గుర్తుకొస్తుంది). ఇది 1979 లో స్కైలాబ్ కిందపడి అందరూ చనిపోతారని భారతదేశంలో విస్తరించిన వదంతి ఆధారంగా రాసింది. ఊళ్లో అందరూ అప్పులూ, సొప్పులూ లేకుండా కలిసిపోయి, చివరి దినం తాగుతూ, తింటూ ఆనందంగా గడపడం, వైషమ్యాలు మరిచిపోవడం చక్కగా చిత్రిస్తాడు రచయిత. రాత్రికి స్కైలాబ్ తునకలు సముద్రంలో పడిపోయాయి కనక ఊరికి భయం లేదని రేడియోలో చెప్పాక, మళ్లీ మామూలే. అందరి గొడవలూ యథాతథం.



> **వాచ్యత లేకపోవడమన్నది సిధారెడ్డి కథల్లో సామాన్య లక్షణం. రచయితగా ఎప్పుడూ తెరవెనక ఉండిపోవడమే అతనికిష్టం. ఒక ఘట్టాన్ని లేదా పాత్రను మనముందుంచి, తను తెర వెనక్కి తప్పుకోవడం ఈ రచయిత అలవాటు. ఊరే. ఈ కథల్లో ప్రధాన పాత్ర. ఊరు మానవీకరణ చెందిందనుకుంటే అది ఎలాంటి మనిషి? ఎల్లప్పుడూ ఉదాత్తంగా ఉంటుందా? హీరోయిజం ప్రదర్శిస్తుందా? న్యాయం పక్షం వహిస్తుందా? లేదు. ఆ గ్యారంటీ లేదు. బీభత్సం ప్రధానమైన 'చెడ్డ గడియ' కథలో ఊరు ప్రేక్షకపాత్రే వహిస్తుందంటాడు రచయిత.**

అపుడపుడూ ఊరు సాక్షిగానే ఉన్నా, చాలాసార్లు ఊరు మంచికి కూడా పూనుకుంటుంది. 'నన్నెజీవులు'లో అల్లుడిని వేధించుకు తింటున్న కుటుంబానికి బుద్ధిచెప్పి, అతన్ని బతికించింది ఊరు. 'తడిసి మోపెడు'లో యువతలోని పౌరుషాన్ని రోషాన్ని అభినందించింది ఊరు. 'ఉన్నదీ లేనిదీ'లో ఊరు వదిలి వెళ్లిపోవడంలో ఇమిడిన విషాదాన్ని వ్యాఖ్యానించింది ఊరు.


కళ కన్నీళ్ల కథ జానపద వృత్తిగాయకులైన శారదకండ్ర కథ. తమ కళ ద్వారా పదిమందినీ ఏడ్పించే వీరికి జీవితంలో మిగిలేవి కన్నీళ్లే. వారి కట్టమైసమ్మ కథాగానం నేపథ్యంలో చాలా అందంగా అల్లిన కథ ఇది. ఇంతకూ వాళ్లకు కళే బ్రతుకా? బ్రతకడం ఒక కళా? రెండూనూ.

కథలలో పాటను ఇంత విరివిగా, సందర్భోచితంగా వాడుకున్న రచయితలు చాలా అరుదు, బహుశా లేరేమో. వాన రావాలని వర్షదేవుణ్ణి కోరుతూ పిల్లలు పాడే పాట దగ్గర్నుంచీ, కట్టమైసమ్మ వీరగాథను చెప్పిన శారదకాండ్రవరకూ ఈ కథలన్నిటా పాటలు అలరిస్తాయి. మౌలికంగా కవి అయిన సిధారెడ్డి ఏ వస్తువునైనా, వాతావరణాన్నయినా, వ్యక్తినైనా చక్కగా వర్ణించగలడు. బందారం కథల్లో భాషలోని సొగసు ఈ వర్ణనలను మించి కథనానికి కథలకూ వన్నె తెచ్చింది.

ఈ కథల మర్మం మొదటి కథలోనే సూచిస్తాడు రచయిత. 'మావూరు తీరు' అంటూ. బందారం కనికట్టుకు ప్రసిద్ధమైన వూరట. కనకే ఈ రచనలో కథ, కథనం, పాత్రలు– అన్నిటిలోనూ మార్మికత ఉంటుంది, గుట్టుచప్పుడు ఉంటుంది. పొరలుంటాయి. ఆ పొరలను విప్పుకుంటూ వెళ్లాలనే ఉత్సాహం, ఉద్వేగం కల్పించే శైలివుంటుంది. అందుకే ఇవి మంచి కథలు, చదవదగ్గ కథలు, చదివి తీరాల్సిన కథలు.

- మృణాళిని

నన్ను మరింత దృఢంగా మలిచిన నవల



వార్తా పత్రికల్లో ప్రచురితం అయ్యే చిన్న చిన్న కథలు, కవితలు, సామాజిక, రాజకీయ వ్యాసాలు చదవడం ద్వారా నాకు సాహిత్యం పట్ల అభిరుచి ఏర్పడింది. డిగ్రీ వరకు తెలుగు సాహిత్యాన్ని ఆసక్తిగా చదవుకున్న నాపై హిందీ సాహిత్య ప్రభావం పడింది. సామాజిక స్పృహను, సామాజిక దోపిడీ, భూస్వామ్య పెత్తందారి రుగ్మతలను ప్రేమ్ చంద్ తన నవలల ద్వారా ప్రతిబింప జేసిన విధానం ఆకట్టుకొని, నన్ను మొత్తం హిందీ సాహిత్యం వైపు ఆకర్షించేలా చేసింది. ఆ తర్వాత హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పిజీ చేస్తున్నప్పుడు హిందీలో ఉత్తమ రచనల వెతుకులాటలో దొరికిన అరుదైన పుస్తకం 'ఓం ప్రకాష్ వాల్మీకి' రాసిన 'జూఠన్' ఒక అంటరాని వాని ఆత్మకథ. ఇది ఓంప్రకాష్ జీవితచరిత్ర, దళిత సమాజం తాలుకు సమస్యలకు సంబంధించినది. సమాజంలో మనుషుల్లా ఉంటూ జంతుజీవితాలను జీవిస్తున్న అభాగ్యుల జీవుల చిత్రణ ఈ నవల. జూఠన్ అంటే 'ఎంగిలి' అని అర్థం.

ఇది నన్ను నేను పోల్చి చూసుకునేలా, ఓదార్చుకునేలా, నన్ను నేను మరింత దృఢంగా మలచుకోవడానికి ఎంతగానో ప్రభావితం చేసిన ఆత్మకథ. దుఃఖం, బాధ, వేదనాభరితమైన పీడనతో నిండిన ప్రపంచం ఈ ఆత్మకథలో విస్తరించి ఉంది. వీటన్నింటినీ దాటుకుని ఓం ప్రకాశ్ వాల్మీకి ఎలా పెరిగాడు, ఎలా జీవించాడు, తనను తాను ఓ దృఢమైన తిరుగుబాటు శక్తిగా ఎలా వృద్ధి చేసుకున్నాడనేది ఈ ఆత్మకథ. ఇది కేవలం ఒక వ్యక్తి ఆత్మకథ మాత్రమే కాదు. మొత్తం దళిత సమాజం తాలూకు దుఃఖం, బాధ, పోరాటం, సామాజిక సమస్యలను వ్యక్తపరచే ఓ గొప్ప రచన. డా. జీవి. రత్నాకర్ తెలుగు అనువాదానికి జి. కళ్యాణ్ రావు తన ముందుమాటలో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.

తన కొడుకు బాగా చదువుకుని పెద్దవాడై ఈ నరక జీవితం నుంచి విముక్తి పొందాలని, కులాన్ని సంస్కరించాలని, మొత్తం దళిత సమాజాన్ని బాగు చేయాలనే తండ్రి కోరిక. అందుకోసం తండ్రి, కొడుకులు చేసిన తిరుగుబాటు చరిత్రే ఈ జూఠన్. అయితే ఈ ప్రయాణంలో తానూ అనుభవించిన నరకయాతను చిత్రీకరించిన తీరు మనల్ని కలచివేస్తుంది. జూఠన్ తన పాఠశాల రోజుల్లో ఎదురుకున్న అనేక సంఘటనల గురించి ప్రస్తావిస్తూ "మిగతా వారి నుండి నేను చాలా దూరంగా నేలపైన కూర్చుండేవాడిని. నేను కూర్చున్న చోటు వరకు చాప ఉండేది కాదు. కొన్ని సమయాల్లో అందరికంటే వెనక కూర్చోవలసి వచ్చేది. చాలాసార్లు నన్ను అకారణంగా కొట్టేవారు. ఒకసారి ఓంప్రకాశ్ 4వ తరగతిలో ఉన్నప్పుడు ప్రధానోపాధ్యాయుడు అతడిని పాఠశాల, ఆటస్థలం శుభ్రపరచమని హుకుం జారీ చేసేవాడు. నిండా పదేండ్లు లేని ఆ పిల్లవాడ్ని ఆ పని తీవ్రమైన వెన్ను నొప్పితో బాధించేది. నీళ్లు తాగడానికి కూడా అనుమతించేవాడు కాదు. అలా ఓం ప్రకాశ్‌తో పాఠశాలను, మైదానాన్ని అనేక సార్లు ఊడ్పిస్తారు. ఇదంతా గమనించిన ఓంప్రకాశ్ తండ్రి తన కొడుకు చేయి పట్టుకొని వెళ్ళిపోతూ ఉపాధ్యాయులందరితో "మీరు ఉపాధ్యాయులు... కాబట్టి వదిలి వేస్తున్నాను... కాని మీరు ఒక విషయం గుర్తుంచుకోండి... ఇతడు ఇక్కడే... ఈ పాఠశాలలోనే చదువుతాడు. వీడు ఒక్కడే కాదు, వీడి తర్వాత కూడా చాలామంది చదువుకుంటారు. ఒరేయ్ మా పిల్లవాడు రెండు అక్షరాలు నేర్చుకుంటే నీదేం పోయింది. నిన్ను ఎందుకు బ్రతిమిలాడాలి" అని హెచ్చరిస్తాడు. ఈ ఘటన ద్వారా దళితులకు విద్యను దూరం చేయడానికి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేశారో అవగతమవుతుంది. జూఠన్ ఆత్మకథ అమితంగా నన్ను ఆకట్టుకోవడానికి నా స్వీయానుభూతులే కారణం. అవన్నీ ఈ ఆత్మకథను చదువుతున్నంతసేపూ నేమరేసుకున్నాను. కండ్ల నీళ్ళను అదుపు చేసుకున్నాను. ఈ వేధింపుల వల్ల చదువుకు దూరమైన నా మిత్రుల ఘోషను మళ్లీ ఒక సారి స్మరించుకున్నాను. అకారణంగా ఎస్సీ హాస్టల్ విద్యార్థులను కొట్టినప్పుడు, ఒళ్ళంతా వాతలతో వాచిపోయిన తీరు గుర్తొస్తే ఇప్పటికీ వెన్నులో వణుకు పుడుతోంది.

అప్పుడు ఓంప్రకాష్ వాల్మీకి పాఠశాలలో హింసకు, ఛీత్కారానికి గురి కాబడ్డా, పాయకానాలు కడిగించడం లాంటివి చేపిస్తూ మీకు చదువు ఎందుకు అన్న మాటలు టీచర్లచేత అనేక సార్లు విని, బెత్తంతో తీవ్రంగా దెబ్బలు తిని విద్యకు దూరం చేయబడినా, నాలాంటి వాళ్ళు అకారణంగా దెబ్బలు తిన్నా, గాయాలపాలైనా కారణం ఒక్కటే కులం. అదే విషయాన్ని 'జూఠన్' నవల స్పష్టం చేస్తోంది.

- సిలపాక వెంకటాద్రి, 9133495362

నగరం పునాది కింద

ఈ నగరం పునాది
ఎన్ని పచ్చని చెట్లను పెకిలించిందో కదా
నా తల గడ కింద
వన్నెల నెమళ్లు నాట్యం ఆడేవి కావచ్చు
కిర్రు మంటున్న ఆరాం కుర్చీ కింద
ఆకులు స రాగాలు కురిపించేవి
అందమ్మైన దృశ్యాలన్నింటినీ ఆర్ సి సి
అస్తమయం చేసి అభివృద్ధి నంగనాచి మాటలు
సెలయేరు సవ్వడి చేసే చోట
మెషిన్ లు మోతాదు మించిన మోతలు
అందమ్మైన ఆకృతుల రాళ్లను
క్రష్ ర్లు కంకర రాళ్లను చేశాయి
గుట్టలు గల్లంతు అయి పోయాయి
పశు పక్షాదులకు పరమాత్ముని వరంగా
దాహం తీర్చిన తాడి చెట్టు లోతు చెరువులు
లే అవుట్ కుట్ర లకు తాంబూలాలు గా
నీడను ఫలాల ను
ప్రసాదించిన వృక్ష రాజులు గతించి
పక్షి కూడా వాలని మొక్కలు
పలు వరుసలుగా వెక్కిరిస్తున్నాయి
హెూర్డింగ్ బోర్డులు గాలిని బంధించాయి
చౌరస్తా దిక్కు తోచని కూడలి
రోడ్డు మీద నీడ కరువు అయి
ఎలెక్ట్రికల్ పోల్ కింద ఎతకాలిసిన రోజులు
పొలాల్లో రియల్ ఎస్టేట్ జెండాలు వెలిసి
కాసులు కూడ బెట్టు కోవడం కొత్త విద్య
NALA చట్టం నల్ల రేగడి నేలలను సైతం
నాగల్ల కు దూరం చేసి ఎండ పెట్టారు
తొవ్వ కు తోరణములు గా ద్రాక్ష తోటలు
పాత జ్ఞాపకాలు గా మిగిలి పాయె
పాడి పంటలు వదులుకుని రైతులు
ATM ముందు సెక్యూరిటీ గార్డులుగా
నాగరికత అంతా ఇప్పుడు
అనుమతి లేని దిగుమతి సరుకు
మనిషి కోరికలను సమూలంగా కూల్చితేనె
చెట్టు చేమ కు తిరిగి న్యాయం చేకూర్చు
చల్లని గాలి కోసం తనువు తపస్సు
ఎయిర్ కండీషన్స్ ఎక్కువయి ఓజోన్ తుస్సు
నగరం పునాది కింద
లిఖించలేని విచ్చిత్తి పూడ్చ లేనంతగా ....

- దాసరి మోహన్, 9985309080

సాహితీ వార్తలు

నందిని సిధారెడ్డికి చెన్నకేశవరెడ్డి పురస్కారం

డా॥ చెన్నకేశవరెడ్డి పురస్కారాన్ని ఈ ఏడాది సుప్రసిద్ధ కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు డా. నందిని సిధారెడ్డికి బహూకరిస్తారు. ఈ పురస్కార సమర్పణ ఈ నెల 7వ తేదీ సాయంత్రం 6 గంటలకు హైదరాబాదులోని రవీంద్ర భారతి సమావేశ మందిరంలో జరుగుతుంది. ఈ సభకు డా. అమ్మంగి వేణుగోపాల్, ఆచార్య అనుమాండ్ల భూమయ్య, డా. ఏనుగు నరసింహారెడ్డి, డా. నాళేశ్వరం శంకరం, ఎం.కె. రాము, ఆచార్య ఎం. శంకర్ రెడ్డి, డా. పి.లక్ష్మీనారాయణ, డా.తూర్పు మల్లారెడ్డి, చీకోలు సుందరయ్య, డా. గంటా జలంధర్ రెడ్డి, డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు పాల్గొంటారు.

- డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు, సంధానకర్త

'మేలిమి చింత' ఆవిష్కరణ


ప్రమోద్ ఆవంచ కవితా సంపుటి – 'మేలిమి చింత' ఆవిష్కరణ సభ ఏప్రిల్ 13వ తేదీ ఉదయం 10.30 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్య హాల్‌లో జరుగుతుంది. సభకు కవి యాకూబ్ అధ్యక్షత వహిస్తారు. సుంకిరెడ్డి నారాయణ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఎన్. వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. రావూరి చంద్రశేఖర్ రెడ్డి (మాజీ ఎం.పి.) విశిష్ట అతిథిగా పాల్గొంటారు. డా. రూప్ కుమార్ డబ్బీకార్, కాసుల ప్రతాప్ రెడ్డి, కందుకూరి అంజయ్య, చల్లా రామఫణి, గాజోజు నాగభూషణం. వేదాంత సూరి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు.

- పాలపిట్ట బుక్స్, 9848787284

మూఢనమ్మకాలను ఛేదించే మంత్రదండం

నేటి బాలలే రేపటి పౌరులు... ఆధునిక భవిష్యత్ పౌర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి. తల్లిదండ్రులు, గురువులు, బాల సాహితీవేత్తలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు తమ వంతు కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలి. కథలు కవిత్వం సాహిత్యంలోని వివిధ ప్రక్రియల ద్వారా పిల్లల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాలి. చిన్న వయసులోనే పిల్లల్లో దిద్దుబాటు జరిగితే అది భావి జీవితానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఆ భారం బాధ్యత ఎక్కువగా మోయాల్సింది బాల సాహితీవేత్తలే. ఇలా ఎందుకు అంటున్నానంటే ఇంకా తల్లిదండ్రులలో నిరక్షరాస్యులు ఎక్కువే! అక్షరాస్యులైన తల్లిదండ్రులలో తీరిక ఉన్నవారు బహు తక్కువ. వీరంతా తమ పిల్లల్ని దగ్గర కూర్చోబెట్టుకొని మంచి చెడులు నేర్పడం అంటే అంత తేలిక కాదు.

ఇకపోతే మనకు మిగిలిన మార్గదర్శకులు గురువులే! అయితే వీరు సిలబస్‌ను అనుసరించి బోధించవలసి ఉంటుంది. పూర్తి స్వేచ్ఛ వీరికి ఉండదు. పరీక్షలు మార్కులు, ర్యాంకుల కోసం, చదవడం అలవాటైన విద్యార్థులు సైతం సిలబస్‌లోని విషయపరిజ్ఞానాన్ని తేలికగా వదిలేస్తున్నారు. అలా కాకుండా నేటి బాలబాలికలు భావి జీవితంలో మంచి పౌరులుగా ఎదగడానికి ఎలాంటి భావజాలం అవసరమనేది ఉపాధ్యాయులుగా స్థిరపడిన సాహితీవేత్తలు. గుర్తించగలిగే అవకాశాలు వారికి మెండుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయురాలిగా ఉత్తమ సేవలు అందిస్తూ, విద్యార్థులను సృజనాత్మకంగా అభివృద్ధిలోకి తీసుకురావాలనే సదుద్దేశంతో డాక్టర్ ఉప్పల పద్మ తన విద్యార్థుల చేత కథలు రాయించారు. తానే, సంపాదకులుగా 'మంత్రదండం' అనే కథల పుస్తకం తీసుకువచ్చారు. గుండ్రాంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, విద్యార్థినీ విద్యార్థులు రాసిన కథలివి. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన వారు కావడంతో, పల్లె ప్రజల్లో పాతుకుపోయిన మూఢనమ్మకాలను, పిల్లల్లో నాటుకుపోయిన అపనమ్మకాలను, తొలగించడానికి వివిధ ఇతివృత్తాలను విద్యార్థులకు ఇచ్చి కథలు రాయించారు. ఇందులో మొత్తం 19 కథలు ఉన్నాయి. పదునెనిమిది కథలు విద్యార్థులు రాయగా చివరి కథను సంపాదకులు రాశారు.



సాధారణంగా బాలల కథా సాహిత్యాన్ని రెండు రకాలుగా చెప్పొచ్చు. పెద్దలు పిల్లల కోసం రాసే కథలు ఒక రకం కాగా, పిల్లలు రాసే కథలు మరోరకం మంత్రదండం కథా సంపుటిలోని కథలు రెండో రకం కథలు. పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని తీసుకురావాలనే సత్సంకల్పంతో సంపాదకులు చేసిన ప్రయత్నం సీరియస్ గానే కనిపించింది. 'సైన్స్‌లోని మ్యాజిక్కును ఆలంబనగా చేసుకుని (సున్నపు నీళ్లలో పసుపు కలవడం ద్వారా ఎరుపు ఎక్కటం) ఒక మంత్రగాడు రామాపురం గ్రామ ప్రజలను మోసం చేయబోగా అదే ఊరిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి అడ్డుకుంటాడు. ఇది బయటపడ్డం నిజం కథలోని సారాంశం. 9వ తరగతి చదువుతున్న రిత్విక్ గౌడ్ రాసిన ఈ కథ మంత్రదండం కథా సంపుటిలో మొదటిది. చదువుకుంటే శాస్త్రీయమైన దృక్పథాన్ని ఎలా పెంపొందించుకోవచ్చునో తెలియజేస్తుంది. నాలుగు తోవలు కలిసిన దారిలో తిప్పేసిన నిమ్మకాయలను తొక్కడం ద్వారా ఇద్దరు స్నేహితులు కలవరపడతారు. అందులో ఒకరికి జ్వరం రావడంతో అతడు జరిగిన విషయం తల్లిదండ్రులకు చెప్తాడు. వారు స్వామీజీ దగ్గరికి వెళ్లాలని నిశ్చయించుకున్న తరుణంలో డాక్టర్ ఇంటికి వచ్చి మందులు ఇస్తాడు. దాంతో జ్వరం తగ్గిపోతుంది. 'నిమ్మకాయలకు జ్వరం రాదు' ఈ కథలోని సారాంశం. ఈ కథ ఆరవ తరగతి విద్యార్థిని జి అక్షిత రాశారు. మూఢవిశ్వాసాలను విపరీతంగా నమ్మే మల్లమ్మ సంఘయ్య దంపతులు స్వామీజీ నుండి తమ కూతురిని ఎలా కాపాడుకున్నారో తెలియజేసే కథ ఉపాయం. (రచన– కే. శ్రీవల్లి పదవతరగతి)

అమావాస్య రోజు బయటకు వెళ్ళొద్దని మంత్రాలు చేసి తిప్పేసుకుంటారని పెద్దలు పిల్లలకి భయాన్ని నూరి పోస్తుంటారు. కానీ బి అక్షిత 'భయం లేదు గియం లేదు' కథలో ఒక ముసలమ్మ పాత్ర ద్వారా ఇవన్నీ వట్టి పిచ్చి నమ్మకాలని చెప్పిస్తుంది. చిన్ననాటి నుండే నాయనమ్మ చెప్పిన మాటలు విని మూఢనమ్మకాలని తలకెక్కించుకున్న మోక్షిత ఎలా ఉద్యోగం పోగొట్టుకుందో తెలియజేస్తుంది 'తుమ్మో ఉద్యోగమా?' కథ.

ఈ కథా సంపుటిలో సీమా అక్షిత రాసిన 'బూతం లేదు గీతం లేదు', జి రిషిక రాసిన 'అత్త కోడళ్ళు', బి. అలకనంద రాసిన 'మంచి టీచర్', మె హైక్ రాసిన 'సాహసం', ఖాజా రాసిన 'తెలివైన బాలుడు మూఢనమ్మకాల నాయనమ్మ', ఎస్ అక్షిత రాసిన 'చిల్లుల సంచి', బి. శివరాం రాసిన 'మంత్రగాడి మోసం', సీమ హన్సిక రాసిన 'మంత్రగత్తె మోసం', కె. భావన రాసిన 'మోక్షాన్ని ఇచ్చే బండరాళ్లు', ఎన్ క్షితిజ రాసిన 'స్వామీజీ మంత్రాలు'. ఈ కథలన్నీ చదవదగినవే. ఇక ఈ కథా సంపుటిలో చివరిది సంపాదకులు డాక్టర్ ఉప్పల పద్మ రాసిన మంత్రదండం కథ.

ఒకవైపు దేశం, ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో ముందడుగు వేస్తున్నప్పటికీ, మరోవైపు సాధారణ దిగువ మధ్యతరగతి కుటుంబాలు మూఢనమ్మకాలు అంధవిశ్వాసాలలో చిక్కుకొని అల్లాడిపోతున్నాయి.

ఈ మంత్రదండం కథా సంపుటిలోని కథలన్నీ ప్రజలలో విద్యార్థుల్లో, శాస్త్రీయ ఆలోచనని కలిగించడానికి చేసిన ప్రయత్నంగా చెప్పవచ్చు. పౌర్ణమి అమావాస్య, మంత్రగాళ్ల, చేతబడులు, దయ్యాలు, నిమ్మకాయలు, కోడిగుడ్లు, పసుపు కుంకుమలు, తిప్పి వేయడాలు, నాలుగు తోవలు, మూడు తోవలు ఈ అంశాల పట్ల సమాజంలో నెలకొని ఉన్న భయాలు, ఇంకా గుడ్డి నమ్మకాలు, అమాయకమైన ప్రజలను మోసం చేసే మంత్రగాళ్ల వేషాలు, స్వామీజీలు వంటి విషయాలు మనకు కనిపిస్తాయి.

ఎవరైతే తమ పిల్లల్ని ఉత్తమ గుణాలు కలవారుగా మంచి సంస్కారం అబ్బేలా తీర్చి దిద్దుతారో అలాంటి వారే సరైన తల్లిదండ్రులు. ఏ సమాజంలోనైనా సరే పిల్లలు ధర్మంగా నడిచేలా తీర్చిదిద్దే తల్లిదండ్రులు ఆ సమాజపు అసలైన ఆస్తి. కుటుంబాలు ఫెయిలైతే సమాజం కూడా ఫెయిలవుతుంది. మంచి ప్రవర్తన అనే భవంతికి మంచి ఆలోచనలు పునాది రాళ్లు. పునాది బలంగా ఉంటే భవంతి కూడా స్థిరంగా ఉంటుంది.

- డాక్టర్ గన్నవరం వెంకటేశ్వర్లు, 9550384498

దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020

మౌనమేల విశ్వగురూ?



'పేకాట పేకాటే, తమ్ముడు తమ్ముడే' అన్నట్టుంది ట్రంప్ వ్యవహారం. అమెరికాను అమాయకుడిని చేసి అందరూ వాడుకున్నారని వాపోతున్నాడు ట్రంప్. అమెరికా అమాయకత్వం వలననే తమ దేశం అన్ని దేశాలకు విదేశీ వాణిజ్యంలో బకాయి పడిందని, దానిని ఇప్పుడు అలెగ్జాండర్ లాగానో, కళింగ యుద్ధానికి ముందు ఉన్న అశోక చక్రవర్తి లాగానో టారిఫ్‌ల యుద్ధం చేసి వసూళ్లు చేసుకుంటానంటున్నాడు.

సునామీలు, భూకంపాలు, వరదలు కొన్ని ప్రాంతాలకు లేక కొన్ని దేశాలకు పరిమితం అవుతాయి. నష్టం అంచనాను వేయవచ్చు. కానీ ఇదొక టారిఫ్ సునామి. ఇక్కడ మిత్ర దేశమా, శత్రు దేశమా అని చూడటంలేదు, ప్రపంచంలోని ఆరువేల జనాభా ఉన్న ధృవ ప్రాంత అనామక దేశం మొదలుకొని అమెరికా అధ్యక్షుడు ఏ దేశాన్ని వదిలిపెట్టలేదు.

ఈ టారిఫ్ పోరులో ఏ దేశానికి ఎంత నష్టం జరుగుతుంది? ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు వచ్చే నష్టం ఏమిటి? దీని పర్యవసనాలు ఎలా ఉండబోతున్నాయి? అనేది గందరగోళంగా ఉంది.

ఈ టారిఫ్ వార్‌ని, ట్రంప్ వైఖరిని ఖండించని దేశం లేదు. ఈ ఏకపక్ష టారిఫ్ విధింపు ' ప్రాథమికంగానే చాలా పెద్ద తప్పు' అని జర్మనీ అంటే, 'దుర్మార్గమైనది నిష్ప్రయోజనం అయినది' అని ఫ్రాన్స్ అన్నది." ఆవైపు, ఈ వైపున ఉన్న అట్లాంటిక్ దేశాలలోని కోట్లాదిమంది ప్రయోజనాలకు తీరని నష్ట' మని స్పెయిన్ అన్నది. విశ్వ గురువుగా చెప్పుకునే భారతదేశం ఏమన్నది? ఏమి అనను అన్నది. నోటికి తాళం వేసుకొని కూర్చున్నది. ఇదొక వ్యూహాత్మక మౌనం అని గోడి మీడియా బుకాయిస్తున్నది.

మన దేశంపైన ట్రంప్ విధించిన టారిఫ్ 27శాతం అని పత్రికలన్నీ వ్రాస్తున్నాయి. కాదు, 37శాతం అని (బేస్ లైన్ 10శాతం ఇప్పుడు వేసింది 27శాతం) జేఎన్‌యూలో పనిచేసి రిటైర్ అయిన ప్రొఫెసర్ బిశ్వజిత్ ధర్ ఘంటాపథంగా చెబుతున్నారు. ఈ టారిఫ్ వల్ల లక్షల ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉన్నదని, దేశ జీడీపీపై ప్రతికూల ప్రభావం ఉంటుందని ఆయన చెప్తున్నారు. ఇప్పుడు పార్లమెంటు సమావేశాలు కూడా జరుగుతున్నాయి. మన మీద విధించిన టారిఫ్ పర్యవసానాలు ఏమిటో ప్రకటన చేయమని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీశాయి. ప్రభుత్వ దృష్టి వక్ఫ్ బిల్లు పాస్ చేయించుకోవటం మీదే ఉన్నది.

ఏది ఏమైనా, ప్రపంచమంతా అల్లకల్లోలంగా ఉండటం చూసి , దీని ప్రభావం ఎలా ఉంటుందని భారత దేశ ప్రజలు భయపడుతుంటే, ప్రభుత్వం కనీసం నిజాలు చెప్పడానికి భయపడుతున్నది. బహుశా మిత్రధర్మం పాటిస్తున్నదేమో? కానీ మనకంటే చిరకాల మిత్రులు, సన్నిహిత దేశాలు కూడా ట్రంప్‌ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. మనకి మాత్రం నోరు పెగలడం లేదు.



చివరకు అమెరికాకు ఇరువైపులా ఉన్న కెనడా, మెక్సికోలు మోగించిన రణభేరితో అల్లకల్లోలంగా ఉంది అమెరికా. ఈవీల్లో వాడే బ్యాటరీలు, వాటిలో ఉపయోగించే నికెల్ వంటివి కెనడా నుంచే సప్లై కావాలి. వాటిని ఆ దేశం ఆపేస్తోంది. ఎలన్‌మస్క్‌తో సహా ఈవీలు తయారు చేసే ఫోర్డ్, జనరల్ మోటార్స్ వంటివి అలమటిస్తున్నాయి. పోర్క్, బీఫ్ వంటివి లేకుండా అమెరికా వారికి ముద్ద దిగదు. వాటిని మెక్సికో బంద్ చేసింది. ఆ రకంగా అమెరికాలో ఆంతరంగిక సంక్షోభానికి ప్లాన్ చేసింది. ఇవి రెండూ గతంలో 'నాఫ్టా' దేశాలు. చివరికి అమెరికాలో సైతం ఎలన్‌మస్క్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్నాయి.

అమెరికా ప్రజలు కూడా ట్రంప్ చేస్తున్న ఈ వాణిజ్య యుద్ధాన్ని తప్పుపడుతున్నారు. అనేకమంది అమెరికా ఈ ఏడాది చివరికి స్టాగ్‌ఫ్లేషన్ (స్టాగ్నేషన్ + ఇన్‌ఫ్లేషన్) లోకి దిగజారుతుందని అమెరికాలోని ప్రసిద్ధ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

2020లో టెక్సాస్‌లో 'హౌడీ మోడీ', అహ్మదాబాద్‌లో 'నమస్తే ట్రంప్' అంటూ పెద్ద ఎత్తున సభలు జరపడానికి ఆనాడు మోడీ నానాహైరానా పడ్డాడు. ట్రంప్ దొర మాత్రం ఎక్కడైనా బావే కాని వంగతోట కాడ కాదంటున్నాడు. అయ్యా! ఇదీ సంగతి..

- కర్లపాలెం



ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

- రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి

నవతెలంగాణ-భువనగిరి

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర 5వ మహాసభలు 2025 ఏప్రిల్ 25,26,27 తేదీల్లో ఖమ్మం నగరంలో జరుగుతాయని, వాటిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి తెలిపారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బీసీ కళాశాల బాలుర వసతిగృహంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను జిల్లా నాయకత్వంతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉన్నదని, నిత్యం విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రయివేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణతో పాటు నూతన సంస్కరణల పేరుతో విద్యారంగంలో తీసుకువస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరినీ ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతున్నదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. పేదవిద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ఆధునాతన విద్యావిధానం పేరుతో నూతన విద్యా విధానం- 2020 తీసుకువచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ, గురుకుల వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కానున్న ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, మేధావులు, సామాజిక వేత్తలు అందరూ కలసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, పట్టణ అధ్యక్షులు నేహాల్, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

- వికారాబాద్ జిల్లా దోమ మండలంలో ఘటన

నవతెలంగాణ-దోమ

పొలం వద్ద నిద్రిస్తున్న వ్యక్తి దారుణ హత్యకు గురయిన ఘటన వికారాబాద్ జిల్లా దోమ మండలం ఖమ్మం నాచారం గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నాచారం గ్రామానికి చెందిన బోయిని మొగులయ్య (58) శనివారం రాత్రి తన పొలం వద్ద నిద్రించాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతన్ని గొడ్డలితో నరికి అతి దారుణంగా హత్య చేశారు. ఆదివారం ఉదయం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా.. మంచంపై మృతిచెంది ఉన్నాడు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఐ నాగేందర్ పరిశీలించారు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అల్లుడుపై అనుమానం ఉన్నట్టు ఫిర్యాదులో పేర్కొనడంతో ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నాగేందర్ తెలిపారు.

గుండెపోటుతో యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మృతి

పార్టీ అఖిల భారత మహాసభల్లో ఉండగా హార్ట్‌ఎటాక్

- మదురైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స
- ఆదివారం మధ్యాహ్నం మరోసారి స్ట్రోక్‌తో మరణం
- విద్యార్థి దశ నుంచీ వామపక్ష ఉద్యమాల్లోనే.. ఈయన ప్రస్తుతం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
- పార్టీ తెలంగాణ, ఏపీ రాష్ట్ర కమిటీల సంతాపం
- నేటి ఉదయానికి ఖమ్మం చేరుకోనున్న భౌతికకాయం



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్(62) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. ఆ పార్టీ అఖిల భారత 24వ మహాసభల్లో పాల్గొనేందుకు ప్రతినిధిగా మదురై వెళ్ళిన శ్రీకాంత్ శనివారం మధ్యాహ్నం అస్వస్థతకు గురయ్యారు. పార్టీ నాయకులు మదురైలోని అపోలో ఆస్పత్రిలో వెంటనే చేర్పించారు. అప్పటి నుంచి అక్కడే వైద్య సేవలు పొందుతుండగా ఆదివారం మధ్యాహ్నం మరోసారి తీవ్ర గుండెపోటు వచ్చింది. వెంటనే వైద్యులు సీపీఆర్ ద్వారా ప్రాణాపాయం నుంచి బయట పడేయాలని ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయింది. శ్రీకాంత్ భౌతికకాయాన్ని సోమవారం ఉదయం కల్లా ఖమ్మం తీసుకురానున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో సందర్శన కోసం ఉంచుతారు. శ్రీకాంత్‌కు భార్య నాగసులోచన, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ భౌతికకాయాన్ని అపోలో ఆస్పత్రిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఎస్ వీరయ్య, ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, చుక్క రాములు, మల్లు లక్ష్మి, పాలడుగు భాస్కర్, నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, మచ్చా వెంకటేశ్వర్లు తదితరులు సందర్శించారు.

ఎస్ఎఫ్ఐతో మొదలైన ప్రస్థానం..

ఖమ్మంలోని ఓ సాధారణ కార్మిక కుటుంబంలో జన్మించిన శ్రీకాంత్.. విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ వైపు ఆకర్షితులయ్యారు. విద్యార్థి, యువజన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 37 సంవత్సరాలుగా కార్మికోద్యమంలో పనిచేస్తున్నారు. అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఇంటర్మీడియెట్ వరకు చదివిన శ్రీకాంత్ 1980లో సీపీఐ(ఎం)లో చేరారు. 1991 నుంచి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య కూడా ఖమ్మం పట్టణ ఐద్వా నాయకురాలిగా ఉన్నారు. రెండు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికై భర్త బాటలో ప్రజా సేవలో భాగమయ్యారు.

బాధ్యతలేవైనా బాధ్యతాయుతంగా..

ఉద్యమ బాధ్యతలు ఏవైనా ఎంతో బాధ్యతాయుతంగా వాటిని నిర్వర్తించడంలో శ్రీకాంత్ ముందుండేవారు. 1982-84 వరకు ఎస్ఎఫ్ఐలో, 1991 నుంచి సీపీఐ(ఎం) పూర్తికాలం కార్యకర్తగా పని చేస్తున్నారు. 1995లో సీఐటీయూ ఖమ్మం పట్టణ కార్య దర్శిగా, 2002లో పార్టీ ఖమ్మం టౌన్ కార్యదర్శిగా, 2009లో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2011లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికై నేటికీ కొనసాగుతున్నారు. 2019లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా మొదటిసారిగా ఎన్నికవ్వగా.. తిరిగి 2021, 2025ల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కూడా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.


(ఫైల్)

సీపీఐ(ఎం) తెలంగాణ, ఏపీ రాష్ట్ర కమిటీల సంతాపం

పార్టీలో, ప్రజాసంఘాల్లో చురుకైన పాత్ర పోషించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు చెరుపల్లి సీతారాములు సంతాపం తెలిపారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉద్యమాల్లోనూ చురుకుగా..

14 ఏండ్ల వయసులోనే ఉద్యమాల్లోకి వచ్చిన శ్రీకాంత్ ఎంతో చురుకుగా ఉండేవారు. చంద్రబాబు ప్రభుత్వ కాలంలో అసంఘటితరంగ కార్మికులు 1300 మందిని సమీకరించి దీర్ఘకాలిక పోరాటం చేశారు. పీఎఫ్, ఇతర సౌకర్యాలు సాధించటం కోసం కృషి చేశారు. 2000లో జరిగిన విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 21 రోజులు జైలు జీవితం గడిపారు. ఖమ్మం గ్రెయిన్ తరలింపును వ్యతిరేకిస్తూ మార్కెట్ కార్మికులను ఏకం చేయడంతో పాటు వేతనాలు, ఇతర సమస్యలపై పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించారు. పట్టణ ఇండ్ల స్థలాల సమస్యపై పదేండ్లపాటు జరిగిన సుదీర్ఘ పోరాటానికి నాయకత్వం వహించారు. పట్టణ పేదలకు వెంకటగిరి, కోటనారాయణపురం, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు, ఇండ్లు సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా వచ్చాయి. నగరంలో సీపీఐ(ఎం) విస్తరణ, నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన శ్రీకాంత్ మరణం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. శ్రీకాంత్ మృతికి పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.

రాములోరికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు



(మొదటిపేజీ తరువాయి)

గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరుకానున్నారు.

మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నాన..

కళ్యాణ వైభవాన్ని చాటేలా చూర్ణికను పఠించిన అనంతరం సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన వేదమంత్రోచ్చరణాల నడుమ జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతమ్మ శిరస్సుపై అర్చకస్వాములు ఉంచారు. సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేయడంతో కళ్యాణంలో కీలకఘట్టం ముగిసింది.

ఉదయం 10.30 గంటలకు మిథిలాస్టేడియంలో మొదలైన కళ్యాణ తంతు మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. సీఎం, మంత్రులతో పాటు ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాంనాయక్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, మాళోత్ రాందాస్‌నాయక్, కోరం కనకయ్య, కూనంనేని సాంబశివరావు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, తెలంగాణ, ఏపీ హైకోర్టు జడ్జీలు సూరేపల్లి నంద, కృష్ణమోహన్ తదితరులు కళ్యాణానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షణలో కళ్యాణ వేడుక ప్రశాంతంగా ముగిసింది.

భద్రాద్రికి పోటెత్తిన భక్తులు

భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకకు దేశ నలుమూల నుంచి లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. రాష్ట్రం నుంచే కాకుండా సమీప ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున భద్రాచలం తరలివచ్చారు. భక్తుల రాకకనుగుణంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో ఉద్యోగులు అర్చక స్వాములు వేద పండితుల సహకారంతో వైదిక క్రతువును విజయవంతంగా జరిపారు. బారులు తీరి మరి భద్రాద్రి రాముడిని దర్శించుకున్నారు. స్థానికులు భక్తులకు అన్నదానం, పానకం, ఇతర ఆహార పదార్థాలు అందజేస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.

శ్రీరామ పట్టాభిషేకానికి ఏర్పాట్లు

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మిథిలా ప్రాంగణంలో శ్రీరామ పట్టాభిషేకం జరగనుంది. ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ క్రమంలో అధికారులు హై అలర్ట్ అయ్యారు. శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు కూడా భక్తులు వేలాది సంఖ్యలో హాజరుకానున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈ వేడుకకు సంబంధించి వైదిక పరమైన ఏర్పాట్లను చేసింది.

సీఎం సన్నబియ్యపన్నం రుచి..

కళ్యాణం అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు బూర్గంపాడు మండలం సారపాకకు వెళ్లారు. అక్కడ నాయకపోడు గిరిజనుడు బోరం శ్రీనివాస్ ఇంట్లో సన్నబియ్యం అన్నం ఆరగించారు. స్థానిక తాళగుమ్మూరులోని రేషన్‌షాప్ ద్వారా పంపిణీ చేసిన సన్నబియ్యంతో చేసిన వంటకాలను రుచిచూశారు. లబ్దిదారు కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. లబ్దిదారు కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యురాలు తులశమ్మను ఆరా తీశారు. దొడ్డుబియ్యం పంపిణీ చేసినప్పుడు తీసుకునేందుకు ఆసక్తి చూపలేదని తులసమ్మ చెప్పారు. ఇప్పుడు సన్నబియ్యం ఇస్తుండటంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని ఆమె సీఎంతో చెప్పారు. ఇతర పథకాల గురించి కూడా సీఎం లబ్దిదారు కుటుంబాన్ని ఆరా తీశారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీలు అందుతున్నాయా అని ప్రశ్నించారు. వీటితో పాటు ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతగానో ఉపయోగపడుతోందని తులశమ్మ హర్షం వ్యక్తం చేశారు. సీఎం వెంట మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ కూడా లబ్దిదారు ఇంటికి వెళ్లారు.

యర్రా శ్రీకాంత్ మృతికి సీఐటీయూ సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీకాంత్ మృతికి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. తమిళనాడు రాష్ట్రం మదురైలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో శ్రీకాంత్ భౌతికకాయాన్ని చుక్క రాములు, పాలడుగు భాస్కర్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారని తెలిపారు. యర్రా శ్రీకాంత్ ఖమ్మం పట్టణ కార్మిక ఉద్యమంతో సుదీర్ఘకాలం నుంచి పని చేస్తున్నారనీ, కార్మిక సమస్యలతో పాటు కార్మికుల నివాస ప్రాంత సమస్యలపై కూడా నిరంతరం పనిచేసేవారనీ గుర్తుచేశారు. కార్మిక హక్కుల కోసం యాజమాన్యాలపై నికరంగా పోరాడటమే కాకుండా కార్మికులతో సన్నిహిత సంబంధాలు కూడా కలిగి ఉండేవారని పేర్కొన్నారు. యర్రా శ్రీకాంత్ అకాల మృతి ఖమ్మం జిల్లా సీఐటీయూ ఉద్యమానికి తీరని లోటు అని తెలిపారు. ఆయన మృతికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ తరపున విప్లవ జోహార్లు అర్పించారు.

'కాళేశ్వరం'పై కాంగ్రెస్‌కు చిన్నచూపు

- ఏడాదిన్నర పాలనలో ఈ ప్రాజెక్ట్ కింద ఒక్క ఎకరా భూసేకరణ చేయలే
- రైతులే సొంత డబ్బులతో కాలువలు తవ్వుకుంటున్నారు
- కక్షపూరితంగానే నిధులివ్వట్లేదు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



నవతెలంగాణ-సిద్దిపేట

కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిన్నచూపని, అందుకే ప్రాజెక్ట్‌లో నీళ్ల ఉన్నప్పటికీ.. భూ సేకరణ చేయకుండా కాలువలు తవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఏడాదిన్నర పాలనలో ఈ ప్రాజెక్ట్ కింద ఒక్క ఎకరా కూడా భూసేకరణ చేయలేదని అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చౌడారం గ్రామం వద్ద బిక్కబండకు వెళ్లే కాలువకు ఆదివారం ఆయన నీటిని విడుదల చేసి మాట్లాడారు. ప్రభుత్వం భూ సేకరణ చేయకపోవడం వల్ల చాలా చోట్ల రైతులు సొంత డబ్బులు పెట్టుకొని స్వచ్ఛందంగా కాలువలు తవ్వుకుని నీటిని తీసుకుంటున్నారన్నారు. నేడు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు రంగనాయకసాగర్‌లో, కొండపోచమ్మ, మిడ్‌మానేరులో నీళ్ల ఉన్నాయన్నారు. అయినప్పటికీ కక్షపూరితంగానే ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని, కొత్తగా ఒక్క ఎకరం భూ సేకరణ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టి, సిస్టమ్ అంతా రెడీ చేశారని.. పంపు హౌజ్‌లు, రిజర్వాయర్లు, సబ్ స్టేషన్లు, మెయిన్ కెనాల్స్, డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ అన్ని రెడీగా ఉన్నాయన్నారు. కొండెంగులకుంట, బిక్కబండ రైతులందరూ వస్తే.. స్వంత డబ్బులతోనే మిషన్లు పెట్టి కాలువలు తవ్వుకున్నారని తెలిపారు. శనివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడానని, పిల్ల కాలు వలు తవ్వితే రైతులకు ఆయకట్టు పెరుగుతుందనీ, కనీసం రూ.15 నుంచి 20 కోట్లు భూసేకరణకు విడుదల చేయాలని కోరినట్టు చెప్పారు. కోకాకోలా ఫ్యాక్టరీ కాళేశ్వరం నీళ్ల ఉండబట్టే వచ్చిందని.. ప్రభుత్వం అలస్యం చేయకుండా కుంగిన ఒకటో రెండో పిల్లర్లకు మరమ్మతులు చేసి నీళ్ళు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం ఆపి, భూ సేకరణ చేసి, కాలువలు తవ్వి రైతాం గానికి నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్.. బుకీ అరెస్ట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న బుకీని పోలీసులు అరెస్టు చేసిన ఘటన హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగింది. హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న హైదరాబాద్‌కు చెందిన ఏజెంట్ చింతపండు కృష్ణ, హనుమకొండకు చెందిన ఆటగాళ్ల మెడిశెట్టి నరేష్, పులి ఓంకార్, పల్లపు సురేష్‌ను పదిరోజుల కిందట హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.1,58,000 విలువైన సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో కాకినాడకు చెందిన బుకీ గట్టం వీరమణికుమార్ అలియాస్ పండును ఆదివారం హన్మకొండ జిల్లా పద్మాక్షి కాలనీ వద్ద పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకోవడంతో అరెస్ట్ చేశారు. 2023లో వీరమణికుమార్ గోవాకు వెళ్ళినప్పుడు హైదరాబాద్‌కు చెందిన యోగేష్ గుప్తా అలియాస్ జోగేష్ గుప్తా పరిచయం అయ్యాడు. అతను ఆన్‌లైన్ గేమ్ క్రికెట్ బెట్టింగ్ యాప్ అయిన రాధే ఎక్స్చేంజీ యాప్ గురించి చెప్పి బెట్టింగ్ చేస్తే.. అందులో వచ్చిన లాభంలో 9శాతం వాటా ఇస్తానని చెప్పగా వీరమణికుమార్ ఒప్పుకున్నాడు. దాంతో యాప్ లింక్, యూజర్ నేమ్, పాస్వర్డ్ ఇచ్చాడు. వీరమణికుమార్ అతని అకౌంట్ నెంబర్‌తో పాటు అతని ఫ్రెండ్ అకౌంట్ నెంబర్ కూడా యాప్‌లో సేవ్ చేశాడు. దాంతో బెట్టింగ్ సమయంలో వారి అకౌంట్లలో రూ.5కోట్ల వరకు వచ్చాయి. ఇందులో రూ.3కోట్లు యోగేష్ గుప్తా అకౌంట్‌కు పంపాడు. మిగతా రూ.2కోట్లలో రూ.కోటి ఆట ఆడిన వారికి ఇవ్వగా వీరమణి కుమార్ వద్ద కోటి రూపాయలు ఉన్నాయి. దాంతో కాకినాడలో ఒక్క ప్లాట్, రెండు వైన్‌షాప్‌లు తీసుకున్నాడు. కాగా, ఇప్పుడు హనుమకొండకు రాగా పక్కా సమాచారంతో అతన్ని పట్టుకొని రూ.1,50,000 నగదు, 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కితిరి రంజిత్, యోగేష్ గుప్తా అలియాస్ జోగేష్ గుప్తా పరారీలో ఉన్నట్టు ఏసీపీ తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడి యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. నిందితుడిని పట్టుకున్న అధికారులను, పోలీస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

ఐఐడీఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి జి.టి. గోపాలరావు మృతి

- భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన సీఐటీయూ నేతలు
- సంతాపం ప్రకటించిన సీఐటీయూ, ఐలూ, ఉద్యోగ సంఘాల నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్


ఐఐడీఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి జి.టి.గోపాలరావు(73) మరణించారు. ఆయన కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి హైదరాబాద్‌లో ఆదివారం చనిపోయారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. నాదర్‌గూల్‌లోని కుమారుడి ఇంటికి ఆయన మృతదేహాన్ని తరలించారు. సోమవారం ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు జరుగనున్నాయి. నాలుగు దశాబ్దాల పాటు ఆయన రక్షణ రంగ ఉద్యోగుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్నారు. రక్షణ రంగ ఉద్యోగుల సమస్యలతోపాటు కార్మికోద్యమంపై పాలక పార్టీల విధానాలకు వ్యతిరేకంగా తలపెట్టిన సమ్మెల్లో, ధర్నాల్లో ఆయన చురుగ్గా పాల్గొంటూ క్రియాశీలపాత్ర పోషించారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఆయన తుది శ్వాస వరకు నిబద్ధతతో పనిచేశారు. జి.టి గోపాలరావు భౌతికకాయాన్ని సీఐటీయూ సీనియర్ నాయకులు పి.రాజారావు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు భూపాల్, జె.వెంకటేశ్, ఎస్వీ.రమ, ఎం.వెంకటేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, పి.సుధాకర్, ఎ.సునీత, సీహెచ్.రోజా, ఎం.శ్రావణ్‌కుమార్, టి.సత్తయ్య, ఎం.చంద్రమోహన్, ఏఐడీఈఎఫ్ నాయకులు శివలింగం, హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు జంగయ్య, బాలు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన మరణం సీఐటీయూకి తీరని లోటు అని తెలిపారు. సీఐటీయూకు ఆయన అందించిన సేవలను మననం చేసుకున్నారు.

జి.టి.గోపాలరావు మృతికి సీఐటీయూ సంతాపం

జి.టి.గోపాలరావు మృతికి సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదివారం ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాల పాటు రక్షణరంగ ఉద్యోగుల హక్కుల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన మరణం సీఐటీయూకి తీరని లోటు అని పేర్కొన్నారు.జి.టి.గోపాలరావు మరణం ఉద్యోగులు, కార్మికుల ఉద్యమాలకు తీరని నష్టమని ఐలూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పార్థసారథి, పీటీ నాయకులు డీఎస్వీ.ప్రసాద్, మిట్ స్టాఫ్ మాజీ కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. రెండు రోజుల క్రితమే ఆయన్ను ఆస్పత్రిలో పరామర్శించామని గుర్తుచేసుకున్నారు. ఆయన మృతి సామాజిక ఉద్యమాలకు కూడా తీరని నష్టమని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తెలంగాణలో బీజేపీయే సన్న బియ్యం ఇస్తే... దేశ ప్రజలకు ఎందుకివ్వట్లేదు?

- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి బీజేపీయే సన్నబియ్యం సరఫరా చేస్తుంటే, దేశ ప్రజలకు ఎందుకు ఇవ్వడం లేదని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను ప్రశ్నించారు. రోజురోజుకూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు అభద్రతాభావం పెరుగుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టారాజ్యంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'సొంత పార్టీలో గుర్తింపు కోసం, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బండి సంజయ్ ఆరాటపడుతున్నారు. ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపించకపోవడం విడ్డూరం. సీఎం రేవంత్‌రెడ్డికి పాలనపై పట్టు వల్లే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీవర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించింది. హెచ్‌సీయూ అంశం ఉన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. రాజకీయ అవసరాల కోసం బండి సంజయ్ హెచ్‌సీయూపై మాట్లాడటం సమంజసం కాదు' అని పేర్కొన్నారు.

సన్‌రైజర్స్ చిత్తు

- హైదరాబాద్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు
- 4 వికెట్లతో చెలరేగిన మహ్మద్ సిరాజ్

సన్‌రైజర్స్ 152/8, టైటాన్స్ 153/3

సన్‌రైజర్స్ హైదరాబాద్ వ్యథ కొనసాగుతుంది. భీకర బ్యాటర్లు సొంతగడ్డపై మళ్లీ నిరాశపరచగా.. గుజరాత్ టైటాన్స్ చేతిలో సన్‌రైజర్స్ 7 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. శుభ్‌మన్ గిల్ (61 నాటౌట్) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో మెరువగా.. వాషింగ్టన్ సుందర్ (49), రూథర్‌ఫోర్డ్ (35 నాటౌట్) రాణించటంతో 16.4 ఓవర్లలోనే గుజరాత్ టైటాన్స్ లాంఛనం ముగించింది. ఐపీఎల్18లో ఐదు మ్యాచుల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఇది నాల్గో పరాజయం.

నవతెలంగాణ-హైదరాబాద్




శుభ్‌మన్ గిల్ (61 నాటౌట్, 43 బంతుల్లో 9 ఫోర్లు) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై సమయోచిత ఇన్నింగ్స్‌తో కదం తొక్కిన గిల్ గుజరాత్ టైటాన్స్‌కు అలవోక విజయాన్ని అందించాడు. ఏడు ఫోర్లతో 36 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించిన శుభ్‌మన్ గిల్‌కు తోడుగా వాషింగ్టన్ సుందర్ (48, 29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలు), రూథర్‌ఫోర్డ్ (35 నాటౌట్, 16 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో 16.4 ఓవర్లలోనే 153/3 పరుగులు చేసిన గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకునేందుకు సన్‌రైజర్స్ ఏడుగురు బౌలర్లను ప్రయోగించినా.. టైటాన్స్‌ను ఇబ్బంది పెట్టలేదు. మహ్మద్ షమి (2/28), పాట్ కమిన్స్ (1/26) ఆకట్టుకునే ప్రదర్శన చేసినా.. ఇతర బౌలర్లు తేలిపోయారు. పవర్‌ప్లేలో 48/2తో నిలిచిన టైటాన్స్‌ను వాషింగ్టన్ సుందర్, శుభ్‌మన్ గిల్ జోడీ 56 బంతుల్లో 90 పరుగుల భారీ భాగస్వామ్యంతో నిలబెట్టింది. మిడిల్ ఓవర్లలో సుందర్, గిల్ భాగస్వామ్యమే మ్యాచ్‌ను సన్‌రైజర్స్‌కు దూరం చేసింది.

బ్యాటర్లు మళ్లీ విఫలం :

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన సన్‌రైజర్స్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు మరోసారి నిరాశపరిచారు. లోకల్‌హీరో, మియాభాయ్ మహ్మద్ సిరాజ్ (4/17) పవర్‌ప్లేలో నిప్పులు చెరిగాడు. ట్రావిశ్ హెడ్ (8), అభిషేక్ శర్మ (18)లను ట్రాప్ చేసిన సిరాజ్.. సన్‌రైజర్స్ దారుణంగా దెబ్బతీశాడు. పవర్‌ప్లేలో 45/2తో నిలిచిన సన్‌రైజర్స్ మళ్లీ కోలుకోలేదు. ఇషాన్ కిషన్ (17) సైతం ఎంతోసేపు వికెట్ నిలుపుకోలేదు. ఈ దశలో నితీశ్ కుమార్ రెడ్డి (31), హెన్రిచ్ క్లాసెన్ (27) కీలక భాగస్వామ్యం నిర్మించారు. 39 బంతుల్లో 50 పరుగులతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. స్పిన్నర్ సాయి కిశోర్ (2/24) ఈ ఇద్దరిని సాగనంపి సన్‌రైజర్స్ మళ్లీ కష్టాల్లోకి నెట్టాడు. అనికెత్ వర్మ (18), పాట్ కమిన్స్ (22 నాటౌట్) మెరుపులతో సన్‌రైజర్స్ 150 ప్లస్ పరుగులు చేయగల్గింది. టైటాన్స్ బౌలర్లలో ప్రసిద్ కృష్ణ (2/25) రెండు వికెట్లతో మెరిశాడు.

బుమ్రా వచ్చేశాడు

ఫిట్‌నెస్ సాధించిన స్టార్ పేసర్



ముంబయి : వరుస పరాజయాలతో నైరాశ్యంలో కూరుకున్న ముంబయి ఇండియన్స్‌కు గొప్ప ఊరట!. స్టార్ పేసర్ జశ్‌ప్రీత్ బుమ్రా ఆదివారం జట్టుతో చేరాడు. ఈ ఏడాది ఆరంభంలో వెన్నుగాయానికి గురైన జశ్‌ప్రీత్ బుమ్రా.. శస్త్రచికిత్స అనంతరం రిహాబిలిటేషన్‌లో కొనసాగుతున్నాడు. బెంగళూర్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సాధన చేసిన బుమ్రా..పూర్తి ఫిట్‌నెస్ నిరూపించుకుని ఎన్‌ఓసీ సాధించాడు. వంద శాతం ఫిట్‌నెస్ సాధించిన బుమ్రా ఆదివారం వాంఖడెలో ముంబయి ఇండియన్స్‌తో చేరాడు. సోమవారం రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌తో మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ సెషన్లో తళుక్కుమన్నాడు. నెట్స్‌లో బౌలింగ్ వేసిన బుమ్రా.. నేడు మ్యాచ్‌లో ఆడేది లేనిది అనుమానంగానే ఉంది. బుమ్రా నేరుగా జట్టులోకి వస్తే ట్రెంట్ బౌల్ట్‌తో కలిసి కొత్త బంతిని పంచుకోనున్నాడు. వాంఖడె ఎర్ర మట్టి పిచ్‌పై బుమ్రా, బౌల్ట్ పేస్, స్వింగ్‌ను ఎదుర్కోవటం విరాట్ అండ్ కోకు కఠిన సవాల్ కానుంది.



భారత్‌కు ఆరు మెడల్స్

ముగిసిన వరల్డ్ బాక్సింగ్ కప్

న్యూఢిల్లీ : ప్రపంచ బాక్సింగ్ వ్యవహారాలు చూస్తున్న వరల్డ్ బాక్సింగ్ (డబ్ల్యూబీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో తొలిసారి బరిలోకి దిగిన టీమ్ ఇండియా.. ఆరు పతకాలు సాధించింది. బ్రెజిల్ వేదికగా జరిగిన మెగా ఈవెంట్ ఆదివారంతో ముగియగా..ఓ స్వర్ణం, ఓ రజతం, నాలుగు కాంస్యాలతో మన బాక్సర్లు పతక పంచ్ విసిరారు. మెన్స్ 70 కేజీల ఫైనల్లో అదరగొట్టిన హితేశ్ బంగారు పతకం సాధించాడు. పసిడి పోరులో ఒడెలా కమరను హితేశ్ మట్టికరిపించాడు. 65 కేజీల ఫైనల్లో అభినాశ్ జమ్వాల్ నిరాశపరిచినా.. సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నాడు. జాడుమణి సింగ్ (50 కేజీలుక్కి)), మనీశ్ రాథోర్ (55 కేజీలు), సచిన్ (60 కేజీలు), విశాల్ (90 కేజీలు) కాంస్య పతకాలు సాధించారు.

పస లేని బ్యాటింగ్!

- సూపర్‌కింగ్స్‌కు కొత్త కష్టాలు
- సొంతగడ్డపై తేలిపోతున్న వైనం

ఐదుసార్లు చాంపియన్, ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టు చెన్నై సూపర్ కింగ్స్. ఫ్రాంచైజీ లీగ్‌లో నిలకడగా ఆడే జట్టుగా సూపర్‌కింగ్స్ పేరు గడించింది. సూపర్‌కింగ్స్ విజయాల్లో చెపాక్ కోట పాత్ర కీలకమైనది. కొన్ని ఫ్రాంచైజీలు చెపాక్‌లో సూపర్‌కింగ్స్‌పై విజయం కోసం ఏకంగా 15-17 ఏండ్లు ఎదురుచూడాల్సి వచ్చిదంటేనే ఆధిపత్యం ఏ స్థాయిలో సాగిందో అర్థం చేసుకోవచ్చు. ఐపీఎల్18లో సూపర్ కింగ్స్ కథ మారుతోంది. కంచుకోట చెపాక్‌లో వరుస పరాజయాలు చవిచూడగా.. బ్యాటింగ్‌లో ఎన్నడూ లేని ఒత్తిడి ఎదుర్కొంటుంది.

నవతెలంగాణ క్రీడావిభాగం



ఐపీఎల్18లో ఐదుసార్లు చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు మ్యాచులు ఆడింది. సొంతగడ్డ చెపాక్‌లో మూడు మ్యాచులు ఆడగా.. రెండింట పరాజయం పాలైంది. గువహటిలో ఆడిన మ్యాచ్‌లో భంగపాటుకు గురైంది. సూపర్‌కింగ్స్ ఐపీఎల్‌లో నిలకడగా రాణించడానికి ముఖ్య కారణాల్లో చెపాక్ స్టేడియం ఒకటి. చెపాక్‌లో ఏడు మ్యాచుల్లో వీలైనన్ని ఎక్కువ విజయాలు సాధించటం సూపర్‌కింగ్స్ స్టయిల్. ప్రత్యర్థి గడ్డపై 2-3 విజయాలు సాధించినా.. సొంతగడ్డపై తిరుగులేని రికార్డుతో ప్లే ఆఫ్స్‌లో కచ్చితంగా చోటు సాధించగల పటిష్ట స్థితిలో ఉండటం సూపర్‌కింగ్స్ ప్రత్యేకత. ఈ సీజన్లో సూపర్‌కింగ్స్ కంచుకోట బద్దలవుతోంది. మ్యాజిక్ చేస్తారని ఆశించిన స్పిన్నర్లు, యువ బ్యాటర్లు అంచనాలను అందుకోవటం లేదు. ఫలితంగా హ్యాట్రిక్ పరాజయాలతో సూపర్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసుకు దూరమయ్యే ప్రమాదంలో పడింది.

బ్యాటింగ్‌లో పవర్ ఏదీ?

చెన్నై సూపర్‌కింగ్స్ బ్యాటింగ్ లైనప్‌లో అసలు దూకుడు లేదు. సీజన్ ఆరంభం ముంగిట ఆటగాళ్ల వేలంలోనే సూపర్‌కింగ్స్ బ్యాటింగ్ బలహీనత సుస్పష్టం. చెపాక్‌లో స్పిన్ అనుకూలిత పిచ్‌పై మాయ చేయగల స్పిన్నర్లు నూర్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్ కోసం సూపర్‌కింగ్స్ యాజమాన్యం కోట్లు ఖర్చు చేసింది. కానీ ఈ క్రమంలో బ్యాటింగ్‌లో అవసరమైన ధనాధన్ మంత్ర లోపించింది. రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, శామ్ కరణ్‌లు మంచి ఆటగాళ్లే. కానీ టీ20 క్రికెట్‌లో ధనాధన్ బ్రాండ్ క్రికెట్ ఆడిన గణాంకాలు వీళ్లకు లేవు. టాప్-3 బ్యాటర్లు డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్‌లపై ఆ జట్టు ఎక్కువగా ఆధారపడుతోంది. సాధారణంగా భారీ స్కోరు చేయటంలో, లక్ష్యాలను ఛేదించటంలో టాప్-3 బ్యాటర్లలో ఒకరు 15 ఓవర్ల పాటు క్రీజులో కుదురుకోవాలి. కానీ ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో పవర్‌ప్లే ముగియకముందే ఈ ముగ్గురు బ్యాటర్లు డగౌట్‌కు చేరుకున్నారు. లోయర్ ఆర్డర్‌లో ధనాధన్ ముగింపులపై యువ బ్యాటర్ శివం దూబె సూపర్ కింగ్స్ భారీ ఆశలు పెట్టుకుంది. కానీ శివం దూబె ఈ సీజన్లో ఇంకా ఫామ్‌లోకి రాలేదు. రవీంద్ర జడేజా తనదైన మ్యాజిక్ చూపించాలని తపిస్తున్నా.. మరో ఎండ్ నుంచి సరైన సహకారం లభించటం లేదు. అంతిమంగా, ఓ ఓవర్‌లో 20 పరుగులు చేయాల్సిన దశలో బౌలర్‌పై ఒత్తిడి పెంచే బ్యాటర్ సూపర్‌కింగ్స్ శిబిరంలో కరువయ్యాడు.

లక్ష్యం లేని వ్యూహం?

సూపర్‌కింగ్స్ వ్యూహం సైతం నిరాశపరిచేలా ఉంది. ఇతర జట్లు 200-250 స్కోర్లను అలవోకగా బాదగల బ్యాటింగ్ లైనప్‌లను తయారు చేసుకుంటే.. సూపర్‌కింగ్స్ పాత పంథాలోనే నడుస్తోంది. బెంగళూర్‌తో మ్యాచ్‌లో చివరి ఏడు ఓవర్లలో 80 పరుగులు అవసరమైన దశలో ఎం.ఎస్ ధోని కంటే ముందుగా రవిచంద్రన్ అశ్విన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇటువంటి వ్యూహంతో ఏ విధంగా విజయాలపై గురి పెట్టాలని ఆశిస్తున్నారో జట్టు మేనేజ్‌మెంట్‌కే తెలియాలి. ఆ మ్యాచ్‌లో చెన్నై 50 పరుగుల భారీ తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో స్పిన్ త్రయం ఓవర్ల కోటా పూర్తి చేయలేదు. మధ్యాహ్నం మ్యాచ్‌లో బౌలర్లకు అనుకూలత ఎక్కువగా ఉంటుంది. అటువంటిది ప్రపంచ శ్రేణి స్పిన్నర్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోలేని లోప భూయిష్టమైన ప్రణాళికలు సూపర్‌కింగ్స్ శిబిరం రచిస్తోంది. పస లేని బ్యాటింగ్‌తో భారీ లక్ష్యాలను ఛేదించినప్పుడు సూపర్‌కింగ్స్ చేతులెత్తేస్తుంది. ముంబయి ఇండియన్స్‌పై 156 పరుగుల స్వల్ప లక్ష్యాన్నే 19.1 ఓవర్లలో ముగించిన సూపర్‌కింగ్స్.. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌పై 197 ఛేదనలో 146 పరుగులే చేసింది. 50 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. రాజస్థాన్ రాయల్స్‌పై 183 ఛేదనలో 176 పరుగులే చేసి 6 పరుగుల తేడాతో ఓడింది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 184 పరుగుల ఛేదనలో 158 పరుగులకే పరిమితమైంది. 25 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

సమయం లేదు!

చెపాక్‌లో చెన్నై మరో నాలుగు మ్యాచులే ఆడాల్సి ఉంది. ఇప్పటికే ఏడుగురు విదేశీ ఆటగాళ్లను తుది జట్టులో ప్రయోగించారు. నాలుగు మ్యాచుల్లో 17 మంది ఆటగాళ్లను బరిలోకి దింపారు. ఏ కాంబినేషన్ సైతం సూపర్‌కింగ్స్‌కు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. సీజన్‌లో సహజంగా 11-12 మందితోనే వేట సాగించటం సూపర్‌కింగ్స్ శైలి. ఇటు బ్యాటింగ్‌లో, అటు బౌలింగ్‌లో ఏ కూర్పు కుదరటం లేదు. లీగ్ దశలో మరో 10 మ్యాచులే ఆడాల్సి ఉండగా.. లోపాలు దిద్దుకునేందుకు సూపర్‌కింగ్స్‌కు ఇదే సరైన తరుణం. లేదంటే, ఈ సీజన్‌లోనూ ప్లే ఆఫ్స్‌పై ఆశలు వదులుకోవాల్సిందే.

నవచిత్రం

ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు



ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన 'ఎల్‌ఎఫ్‌వై' చిత్రం ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. విశేష ఆదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ముఖ్యంగా తండ్రీ-కొడుకుల అనుబంధాన్ని భావోద్వేగపూరితంగా చిత్రీకరించిన తీరుకు అందరూ బాగా కనెక్ట్ అవుతున్నారు.

ఎస్వీ చరణ్, శ్రీ హర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి. ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అయినందుకు మూవీ టీమ్ విజయోత్సవ వేడుక నిర్వహించారు.

హీరో హర్ష మాట్లాడుతూ, 'ఈ సినిమా ఇంత పెద్ద హిట్ అవుతుందని అస్సలు అనుకోలేదు. ఇంకా సినిమా చూడని వారుంటే ఖచ్చితంగా వెళ్లి చూడండి. తప్పకుండా మీకు నచ్చుతుంది' అని అన్నారు.

'సినిమా చాలా బాగుందని చాలా మంది ఫోన్లు చేస్తున్నారు. ఈ సినిమా చూశాక వాళ్ళ తండ్రి గుర్తొస్తున్నారు అని చెప్పారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ అదిరిపోయిందని అంటున్నారు' అని డైరెక్టర్ పవన్ కేతరాజు చెప్పారు.

నిర్మాత కిషోర్ రాఠి మాట్లాడుతూ,'మా బ్యానర్‌లో గత నలభై ఏళ్లుగా ఇలాంటి కుటుంబ కథ చిత్రాలే తీస్తున్నాం. వాటికి చాలా మంచి ఆదరణ లభించింది. ఈ సినిమా కూడా మంచి ఆదరణ పొందింది. అందుకు ప్రేక్షకులకు చాలా థ్యాంక్స్. ఇంతమంచి సినిమా తీసినందుకు డైరెక్టర్ పవన్‌కి కూడా ధన్యవాదాలు. ఓ మంచి సినిమాని తీశామని చాలా గర్వంగా ఉంది. ఇందులోని ప్రతి అంశానికి ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతున్నారు. అదే ఈ సినిమాని సక్సెస్‌బాటలో నిలిపింది' అని తెలిపారు.



రామ్‌చరణ్

ఇంత పెద్ద బతుకెందుకు?

'ఒకే పని సెసేనాకి.. ఒకే నాగ బతికేనాకి..ఇంత పెద్ద బతుకెందుకు?, ఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసేయాలా.. పుడతామా ఏటి... మళ్ళీ.. సెప్మీ!' అని అంటున్నారు హీరో రామ్ చరణ్. అదేంటో తెలియాలంటే, ఆయన టైటిల్ పాత్రలో నటిస్తోన్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా మూవీ 'పెద్ది' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం నుంచి రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ అందరిలోనూ మరింత ఆసక్తితోపాటు భారీ అంచనాలను సినిమాపై పెంచింది.

మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. శ్రీ రామ నవమి సందర్భంగా ఈ సినిమా నుంచి ఫస్ట్ షాట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేసి, సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించటం విశేషం. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి 27న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.

బాలీవుడ్‌లోకి ఎంట్రీ..

తెలుగు సినీ పరిశ్రమలో తెలుగు అమ్మాయిలని తక్కువ చేసి చూస్తారు, వాళ్ళకి హీరోయిన్ ఛాన్సులు ఇవ్వరు అనే భావన చాలా మందిలో ఉంది.

కానీ హార్డ్ వర్క్, డెడికేషన్ ఉంటే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు అని కొంతమంది తెలుగమ్మాయిలు ఎప్పటికప్పుడు ప్రూవ్ చేస్తూనే ఉన్నారు. అలాంటి వాళ్లలో అనన్య నాగళ్ళ ఒకరు. స్వతహాగా సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అయినప్పటికీ సినిమాపై ఉన్న ఫ్యాషన్‌తో నటిగా మారారు.

కెరీర్ ప్రారంభంలో 'షాదీ' వంటి షార్ట్ ఫిల్మ్‌లో నటించి నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. తర్వాత 'మల్లేశం'తో ఆమె సినీ ప్రస్థానం మొదలైంది.

ఆ సినిమాలో చక్కని కట్టు బొట్టుతో కనిపించి అన్ని



అనన్య నాగళ్ళ

వర్గాల ప్రేక్షకులను మెప్పించారు. 'ప్లే బ్యాక్' అనే సినిమాలో మరో వైవిధ్యమైన పాత్రలో నటించి అలరించారు.

దీంతో పవన్ కళ్యాణ్ నటించిన 'వకీల్ సాబ్' సినిమాలో నటించే ఛాన్స్ దక్కించుకున్నారు. 'తంత్ర', 'పొట్టేల్', 'బహిష్కరణ' (వెబ్ సిరీస్), 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' వంటి వాటిల్లో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించారు.

దీంతో ఈమెతో సినిమాలు చేసేందుకు మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. అంతేకాదు ఇప్పుడు రూ.5 కోట్ల బడ్జెట్లో తీసే లేడి ఓరియంటెడ్ సినిమాలకు అనన్య నాగళ్ళను బెస్ట్ ఆప్షన్‌గా భావించడం విశేషం. ఇదిలా ఉంటే, బాలీవుడ్ డెబ్యూ ఇవ్వడానికి కూడా రెడీ అయిపోయారు అనన్య నాగళ్ళ. ఈమె మెయిన్ లీడ్‌గా ఒక హిందీ ప్రాజెక్టు కూడా రూపొందుతోంది.

మీ చేతులకూ రక్తం అంటింది!

- యుద్ధోన్మాది ఇజ్రాయిల్‌కు మైక్రోసాఫ్ట్ ఏఐ టెక్నాలజీ
- స్వర్ణోత్సవ వేడుకల్లో ఉద్యోగుల నిరసన



వాషింగ్టన్ : 'ఇక చాలు ఆపండి.. ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ)ని మంచి కోసం ఉపయోగిస్తా మన్న మాటలు కట్టిపెట్టండి. లాభాల కోసం ఇజ్రాయిల్ సైన్యానికి విక్రయిస్తున్నారు. గాజాలో ఇజ్రాయిల్ నరమేధం సృష్టిస్తోంది. మీ చేతులకు రక్తమంటింది. మొత్తం మైక్రోసాఫ్ట్ రక్తంతో తడుస్తోంది' అంటూ మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు ఒకరి తర్వాత మరొకరు ఆ సంస్థ ఏఐ విభాగం సీఈఓ ముస్తఫా సులేమాన్‌ను నిలదీశారు. మైక్రోసాఫ్ట్ 50వ వార్షికోత్సవం (స్వర్ణోత్సవం) సందర్భంగా వాషింగ్టన్ లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఈ ఘటన చోటుచేసుకుంది.

సులేమాన్ ..మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగానికి అధిపతిగా ఉన్నారు. ఆ సంస్థ తీసుకొచ్చిన ఏఐ బ్రాండ్ 'కోపైలట్'కు మరిన్ని మెరుగులద్ది కొత్తగా రూపొందించిన అసిస్టెంట్ 'కోపైలట్' ప్రొడక్ట్ అప్‌డేట్స్ గురించి ఆయన ప్రజెంటేషన్ ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి బిల్‌గేట్స్, సంస్థ మాజీ సీఈఓ స్టీవ్ బామర్, ప్రస్తుత సీఈఓ సత్యనాదెళ్ల కూడా హాజరయ్యారు. 2014 తర్వాత వీరు ముగ్గురూ పాల్గొనడం ఇదే తొలిసారి. సరిగ్గా ఆ సమయంలోనే మైక్రోసాఫ్ట్ ఉద్యోగి ఇబ్తిహాల్ అబౌసాద్ లేచి నిలబడి మైక్రోసాఫ్ట్ తీరును నిలదీశారు. 'లాభాల కోసం ఏఐ టెక్నాలజీని ఆయుధాలుగా ఇజ్రాయిల్ సైన్యానికి విక్రయిస్తున్నారు. మా ప్రాంతంలో మారణహోమం సష్టించడానికి, జాతి నిర్మూలనకు ఏఐని ఉపయోగించడం ఆపండి. మీ చేతుల్లో రక్తం ఉంది. మొత్తం మైక్రోసాఫ్ట్ చేతుల్లో రక్తం ఉంది. గాజాలో అమాయకులను, పసిపిల్లలను చంపుతున్నప్పుడు మీరు వార్షికోత్సవం జరుపుకుంటున్నారు. మీకు సిగ్గు ఉందా?' అని ఆమె ఆక్రోశించారు. 'మారణహోమం కోసం ఏఐని ఉపయోగించడం ఆపండి' అంటూ నినదించారు. ఆమె నిరసన తెలుపుతూ వేదిక వద్దకు వస్తుండగా.. సులేమాన్ తన ప్రసంగాన్ని నిలిపేశారు. 'నేను మీ మాటలు వింటున్నా. థాంక్యూ' అంటూ ఆయన బదులిచ్చారు. భద్రతా సిబ్బంది ఆమెను అక్కడి నుండి బయటకు పంపివేస్తుండగా.. పాలస్తీనా వాసులకు మద్దతుగా ఉపయోగించే స్కార్ఫ్‌ను ఆమె వేదిక పైకి విసిరారు. ఆ తర్వాత కార్యక్రమం కొనసాగింది. కొద్దిసేపటి తర్వాత మరో ఉద్యోగి వానియా అగర్వాల్ లేచి నిరసన తెలియజేశారు. ఇజ్రాయిల్ ఆర్మీతో ఏఐ ఒప్పందాలు రద్దు చేసుకోసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ పరిణామం అనంతరం ఇబ్తిహాల్, అగర్వాల్ మైక్రోసాఫ్ట్ లాగిన్స్‌ను ఆసంస్థ నిలిపివేసింది. దీంతో వారిద్దరిని తొలగించినట్టుగా పరోక్షంగా తెలిపింది. ఇజ్రాయిల్ ఆర్మీకి ఏఐ టెక్నాలజీ విక్రయానికి సంబంధించి ఒప్పందాలపై చర్చించేందుకు ఈ ఏడాది ఫిబ్రవరిలో సంస్థ సీఈఓ సత్యనాదెళ్ల సమావేశం నిర్వహించగా ఐదుగురు ఉద్యోగులు ఆ సమావేశాన్ని బహిష్కరించిన నిరసన తెలిపారు. అది అంతర్గత సమావేశం కాగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమం బహిరంగ వేడుక కావడం విశేషం. పైగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తుండటంతో మైక్రోసాఫ్ట్ బాగోతం ప్రపంచమంతా తిలకించింది. గాజాలోనూ, లిబియాలోనూ అమానీయ దాడులు చేస్తూ మారణకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్ సైన్యం లక్షిత బాంబు దాడులు చేయడానికి కో పైలట్, ఓపెన్ ఏఐ వంటి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగిస్తోందని అసోసియేటెడ్ ప్రెస్ నిర్వహించిన పరిశోధనలో వెల్లడయ్యింది.

కార్మికోద్యమానికి బీటీఆర్ రచనలు స్ఫూర్తిదాయకం

- రణదివే వర్థంతిలో సీఐటీయూ సీనియర్ నాయకులు పి.రాజారావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికోద్యమానికి, కార్మిక సంఘాల నాయకత్వానికి బి.టి.రణదివే బోధనలు, రచనలు స్ఫూర్తిదాయకమని సీఐటీయూ సీనియర్ నాయకులు పి.రాజారావు చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో బి.టి.రణదివే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రణదివే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులుగా సుదీర్ఘకాలం కార్మికోద్యమానికి నాయకత్వం వహించారన్నారనీ, కమ్యూనిస్టు ఉద్యమంలోకి 1928లో వచ్చి 1990 వరకు కొనసాగారని గుర్తుచేశారు. కార్మికోద్యమంలో కుల, మత, ప్రాంతీయ ఉద్యమాల ప్రభావం గురించి ఆయన విశ్లేషించారని తెలిపారు. శ్రామిక మహిళలను ఆర్గనైజ్ చేయాల్సిన ప్రాధ్యానతను నొక్కి చెప్పారని గుర్తుచేశారు. ప్రపంచ కార్మికోద్యమంలో రెండో ఇంటర్నేషన్‌లో కూడా భాగస్వామిగా ఉన్నారని చెప్పారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ బీటీఆర్ స్ఫూర్తితో నేడు కార్మికవర్గ ఐక్యత కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న సామాజిక న్యాయ వారోత్సవాలను జయ ప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీఎస్.రావు, ఎస్వీ రమ, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సోమన్న, పి. సుధాకర్, ఎ. సునీత, తదితరులు పాల్గొన్నారు.

బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమలో బాయిలర్ పేలుడు

- పెను ప్రమాదం నుంచి తప్పించుకున్న కార్మికులు

నవతెలంగాణ-సదాశివపేట



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ పరిధిలోని నందికంది గ్రామ శివారులోని బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమలో ఉదయం ఐదు నుంచి ఆరు గంటల మధ్య సమయంలో బాయిలర్ పేలింది. అయితే ఈ సంఘటన కార్మికులు షిఫ్ట్ చేంజ్ అయ్యే సమయంలో జరగడం వల్ల కార్మికులకు ఎలాంటి హాని జరగలేదని తెలిసింది. అందులో ఒక కార్మికుడు ఒకే సారి భారీ శబ్దాన్ని వినడంతో భయాందోళనకు గురవడంతో అతన్ని అప్పటికప్పుడే పరిశ్రమ యాజమాన్యం ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ బాయిలర్ పేలడం వెనుక యాజమాన్య నిర్లక్ష్యం ఉందని తెలుస్తోంది. ఈ పేలుడు ఘటనపై అధికారులు స్పందించి వెంటనే యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

హుండీలో రూ.రెండు వేల నోట్ల కట్టలు



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా మామిడి పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం హుండీని లెక్కించారు. ఈ క్రమంలో హుండీలో రెండు వేల రూపాయల నోట్ల కట్టలు ఉన్నాయని ఆలయ కమిటీ ప్రతినిధి ఎడ్ల వాసుదేవ రెడ్డి తెలిపారు. గుర్తు తెలియని భక్తులు వేసినట్టు ఆలయ కమిటీ ప్రతినిధి తెలియజేశారు.

నేడు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు మంత్రి రాక

నవతెలంగాణ- హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ.110కోట్ల వ్యయంతో చేపట్టబోతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు నేడు జిల్లా ఇంచార్జి, మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు హాజరవుతున్న నేపథ్యంలో మంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు చోట్ల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలను చైతన్యపురిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్కడ మంత్రి కలిసి భారీ ర్యాలీతో కొత్తపేట సప్తగిరి కాలనీ, మన్సూరాబాద్ సహారా రోడ్డు, లింగోజిగూడ గౌతమ్ నగర్, వనస్థలిపురం క్రిస్టియన్ కాలనీ, హస్తినాపురం భీమా నగర్ చౌరస్తాలలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా నడిపిస్తుందని వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు అండగా నిలబడాలని కోరారు. మొత్తం 5చోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, తదనంతరం హస్తినాపురంలో ఉన్న భీమ్ నగర్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.

'బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం'



నవతెలంగాణ - చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని చంపాపేట్ చౌరస్తా నుండి బాలాపూర్ వెళ్లే రహదారిపై మాత అన్నపూర్ణేశ్వరి అన్నదాత ట్రస్ట్ ఫౌండర్, చైర్మెన్ భగవతి జి. దండాటేకర్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ నాయకులు రాజేష్, మహేశ్వర్ రెడ్డి, శివ, తిలక్ రాజ్, రాజా, మోహన్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో బాటసారిగా దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ట్రస్ట్ ద్వారా ప్రతి అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమాజ సేవలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రేయాస్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ, తట్టి అన్నారంలోని శ్రేయాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 13వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా మండలి చైర్మెన్ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి హాజరై ఉపన్యాసించారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలతో సాంకేతిక విద్యను అందిపుచ్చుకొని ప్రస్తుత గ్లోబలైజేషన్ లో లక్ష్య సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 2047 వరకు వికాసిత్ భారత్ అవుతుందని, అందులో శ్రేయాస్ ఇంజనీరింగ్ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. మంచి నేర్పరికల్గిన యాజమాన్యం శ్రేయాస్ సొంతమైందని, అందుకే విద్యార్థులు యాజమాన్యం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యా కోర్సును పూర్తి చేసుకున్న 484 మంది విద్యార్థులకు ప్లేస్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు లభించాలని, అత్యధిక 10 లక్షలు వార్షిక పారితోషికం(జీతం) రావడం హర్షణీయమని కళాశాల వైస్ చైర్మెన్ హృదయ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 2023-24 అకాడమిక్ టాపర్ గా నిలిచి గోల్డ్ మోడల్ (8.66 సీజీపీఏ) సాధించిన వేముల నిఖితను కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. ఉదయ్ కిరణ్ అభినందించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ ఆనంతుల వినయ్ కుమార్ రెడ్డి, సెక్రటరీ చింతల రవీంద్రానాథ్ యాదవ్, సీఈ ఓ నేర్వట్ల శరత్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, ఏ.ఓ రాజు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లోజు సత్యం చారి మృతి పార్టీకి తీరని లోటు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



నవతెలంగాణ - మీర్ పేట్

బాలాపూర్ మండలం లెనిన్ నగర్ ప్రాంతానికి చెందిన కామ్రేడ్ అల్లోజు సత్యం చారి మృతి కమ్యూనిస్ట్ పార్టీకి, ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. కామ్రేడ్ అల్లోజు సత్యం చారి హార్ట్ ఎటాక్ తో అకస్మాత్తుగా ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ పార్టీ నేతలు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ఘటనాస్థలానికి చేరుకొని కామ్రేడ్ ఆలోజు సత్యం చారి భౌతిక కాయనికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. సత్యం చారి కుటుంబం చాలా పేద కుటుంబం, పెద్ద దిక్కును కోల్పోయిన సత్యం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం, చంద్రశేఖర్ రెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు శివ ప్రచండ, నేతలు పిచ్చి రాజు, జాజాల అంజయ్య, జాటోత్ రెడ్యా నాయక్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

'రణదీవే గొప్ప కార్మిక నాయకుడు'



నవతెలంగాణ - ఎల్బీనగర్

కామ్రేడ్ బి.టి.రణదీవే ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అని సీఐటీయూ నాయకులు తెలిపారు. ఆదివారం వనస్థలిపురం సీఐటీయూ లేబర్ అడ్డా కమిటీ ఆధ్వర్యంలో రణదేవే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి,సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్యలు హాజరై మాట్లాడారు. కార్మిక వర్గానికి, శ్రామిక జనానికి చెందిన గొప్ప ఉపాధ్యాయుడు రణదీవే అన్నారు. పెట్టుబడిదారీ విధానంపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప యోధుడిగా రణదేవే చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. బిటి ఆర్ వెళ్లిపోయినా ఆయన వారసత్వం విప్లవ కార్మిక ఉద్యమ కార్యకర్తలకు ఎప్పుడు మార్గం చూపుతూనే ఉందన్నారు. భారత కార్మిక వర్గ ఉద్యమ సంస్కరణవాద, మితవాదం ఊబిలో కూరుకుపోకుండా కాపాడడానికి సిద్ధాంత పరంగా సంస్థ గతంగ పట్టుదలతో పోరాడేందుకు భారత కార్మిక ఉద్యమ చరిత్రలో బి టి ఆర్ చిరస్మరణీయంగా నిలిచిపోతారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక చట్టాల్లో మార్పు తీసుకొస్తూ కార్మిక వ్యతిరేకమైన చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనాలు జీవోలని అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సర్కిల్ అధ్యక్షులు పొట్టేపాక రామస్వామి, వనస్థలిపురం అడ్డా అధ్యక్షులు ఐతరాజు అంజయ్య, కార్యదర్శి అంజయ్య గౌడ్, మల్లేష్, పి అంజయ్య, పి పరశు రాములు, సుందర్ రావు, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - దిల్ సుఖ్ నగర్

కార్మిక పక్షపాతి బిటి రణదీవే అని సీఐటీయూ నేత ఎం గోపి నాయక్ అన్నారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బిటి రణదేవే 35వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటి రణదీవే భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రణదీవే తండ్రి ఆదాయపు పన్ను అధికారిగా పనిచేశారని తెలిపారు. కామ్రేడ్ బిటి రణదీవే పూర్తి పేరు బాలచంద్ర త్రయంబక రణదీవే.. ఆయన చిన్న నాటి నుండి చదువులో ముందున్నారని, చదువుతోపాటు రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి స్నేహితులకు రాజకీయాలు వివరించేవారని పేర్కొన్నారు. మొదట టెక్స్టైల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, తర్వాత రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం ఉద్యమించారన్నారు. 1928లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు అయిన రణదీవే నాటి నుండి క్రియాశీలక పాత్ర పోషించారని వివరించారు. సీఐటీయూకు మొట్టమొదటి అధ్యక్షులుగా 1970లో ఎన్నికయ్యారని సీఐటీయూ నేత మల్లెపాక వీరయ్య వివరించారు. 1979లో శ్రామిక మహిళల మహాసభలు నిర్వహించారని, శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని, దేశంలో సగభాగంగా ఉన్న మహిళలు ఉద్యమాల్లోకి రావాలని, వారిని రణదేవ్ ప్రోత్సహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ సర్కిల్ సీఐటీయూ నాయకులు కట్ట శ్రీనివాస్, సిహెచ్ వెంకన్న, హమాలీ కార్మికులు మల్లేష్ , శ్రీను , రవి, స్వామి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్

సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ చౌరస్తా వద్ద సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బిటి రణదీవే 35వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తర్వాత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, జి. విట్టల్



మాట్లాడుతూ...కార్మిక వర్గానికి ,శ్రామిక జనానికి చెందిన గొప్ప ఉపాధ్యాయుడు రణదీవే అని కొనియాడారు. పెట్టుబడి దారి విధానంపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప యోధుడు బిటి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మీనా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కిషన్ వి.రామ్ కుమార్ నాయక్, కే. జంగయ్య, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాలు నాయక్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-హయత్ నగర్

రణదీవే 35వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఆటో నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం, కష్టజీవుల రాజ్యాం కోసం నిరంతరం పోరాడిన కామ్రేడ్ రణదీవే అన్నారు. భారత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన నాయకుడని, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారని,1974లో రైల్వే కార్మికుల సమ్మె సందర్భంగా వారికి అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని కొనియాడారు. కొంతమంది కార్మికులను పనుల నుండి తొలగించగా వారిని విధుల్లోకి తీసుకునే వరకు పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. 1982లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపైన జనరల్ స్ట్రైక్ పిలుపునిచ్చి ఆ పోరాటాన్ని జయప్రదం చేశారని, కార్మికుల సమస్యల పరిష్కారానికి పాలకవర్గం ముందుపెట్టి పరిష్కరించారని అన్నారు. ఈ వర్ధంతిలో జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి ఎల్లయ్య, కమిటీ సభ్యులు ఎర్ర గళ్ళ సుందర్, రామ్మస్వామి, సుధీర్, వెంకటేశం, కృష్ణంరాజు, లింగం, రాఘవేందర్,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్

సీఐటీయూ చంద్రాయణ గుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో బిటి రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా ఫలక్ నూమ సీఐటీయూ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హైదరాబాద్ సబ్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్,



చంద్రాయణ గుట్ట కార్యదర్శి ఎస్. కిషన్, ఏ కృష్ణ, సోమన్న, వీరన్న, ఊరుకుంద భాష, సూరి శ్రీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

నవతెలంగాణ-ఎల్బీనగర్

కొత్త పేట్లోని అష్టలక్ష్మి దేవాలయంలో ఆదివారం శ్రీరామ



నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం,పట్టాభిషేకం ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిదండి రామచంద్ర రామానుజ జియర్ స్వామి, చైర్మెన్ సోమ సురేష్ కుమార్, ఫౌండర్ చైర్మెన్ గౌరిశెట్టి చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి గంప జగన్,కోశాధికారి ఆయుత అంజయ్య, వైస్ చైర్మెన్ నాగమల్లి శ్రవణ్ కుమార్,సెక్రెటరీ దాచేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చంపాపేట్

ఉప్పరిగూడలోని శ్రీ రామభక్త సమాజం ఆధ్వర్యంలో జరిగే



శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలకు పోలీసు శాఖ తరపున సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆయన వెంట సైదాబాద్ ఏసీపీ వెంకన్న నాయక్, మహమ్మద్ గౌస్, శ్యాంసుందర్, మాదన్నపేట్ ఇన్ స్పెక్టర్ బి.శ్రీనివాసులు ఎస్సై శోభ ఉన్నారు.

మాదన్నపేట్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామ భక్త సమాజ సభ్యులు, హైదరాబాద్ భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు నిరంజన్ యాదవ్, సంపత్ యాదవ్, రాంపాల్ యాదవ్, శ్రీనివాస్, ప్రవీణ్, రాహుల్ కిషోర్ యాదవ్, ధన్ రాజ్ యాదవ్, పెద్ది యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్లోని మర్రిపల్లి గ్రామంలో, హయత్ నగర్లోని



సిఎస్ ఆర్ కాలనీ, జైపూర్ కాలనీ సాయిబాబా మందిరంతో పాటు పలు ప్రాంతాలలో నిర్వహించిన శ్రీరామ కళ్యాణంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు ,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా..తన కుటుంబ సభ్యులతో పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, ఆయన కుమారుడు, కోడలు సాయి కిరణ్ ,శార్వరి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడెం



గ్రామంలో ఉన్న 240,241,242 సర్వే నెంబర్ లో గల ప్లాట్ల యజమానులకు అండగా ఉంటానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం శివాజీ నగర్ ఫేస్ 2లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా రాములోరి కళ్యాణానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ నగర్ ఫేస్ 2ను 1984లో వెంచర్ చేయడం జరిగిందని, అప్పటి నుండి ప్లాట్స్ ను కొనడం అమ్మడం జరుగుతుందన్నారు. ఇందులో అందరూ నిరుపేదలు దాదాపుగా 400మంది ఉన్నారని కాబట్టి అందరు కోర్ట్ ను ఆశ్రయించి స్టేన్ తెచ్చుకోవాలని సూచించారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్



కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ వేణుగోపాల స్వామి దేవాలయం, బాలాపూర్ దేవతలగుట్ట హనుమాన్ దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి, ఆలయ అధ్యక్షులు సంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాశం నిరంజన్ రెడ్డి, అథాపురం శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, తిరందాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



శ్రీ రామ నవమి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మన్సూరాబాద్, హయత్



నగర్ డివిజన్‌లలోని పలు కాలనీ ల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలక మధుసూదన్ రెడ్డి, అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పన్నెపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్‌లు కొప్పుల విట్టల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, డివిజన్ చెన్నగోని శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగొని రవీందర్ గౌడ్, జక్కిడి రఘు వీరా రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ కాలనీ



అధ్యక్షులు మెగా రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సందపట్ల గీత గోవింద్ సాగర్, కాలనీ సెక్రెటరీ రామ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు జీవన్ గౌడ్, ట్రెజరర్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, కృష్ణారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, శ్రీనివాస్, రామ్ గౌడ్, ఉమేష్, ప్రేమ్ కుమార్, శివ, మల్లారెడ్డి, బి. నారాయణ రెడ్డి, శ్రీనివాస్, మహేష్, యాదిరెడ్డి, నారాయణరెడ్డి, నారాయణరెడ్డి ఆర్టీసీ, రాకేష్, భగత్, కార్తీక్ రెడ్డి, గోవర్ధన్ యాదవ్, వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొత్తపేట

చైతన్యపురి ఇందిరానగర్ కాలనీలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



హరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ..



నవతెలంగాణ-చర్లపల్లి

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం హరివర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ కార్యకర్త ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం నాయకులు సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

సోలీస్ ఐ కేర్ హాస్పిటల్స్ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ఈసీఐఎల్ క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆదివారం కుషాయిగూడ ఏసీపీ మహేష్, సోలిస్ ఐ హాస్పిటల్ చైర్మెన్ నందనంపాటి రామాంజనేయులు ప్రారంభించారు. రాధిక చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోలీస్ ఐ హాస్పిటల్ డైరెక్టర్ భార్గవ తులసీరామ్, కుషాయిగూడ సీఐ భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఎస్ఐ సాయిలు సోలీస్ హాస్పిటల్ డైరెక్టర్ మహేష్, కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, సాయిరెడ్డి, సోలిస్ సిబ్బంది విజేందర్ రెడ్డి చంద్రశేఖర్, విజయలక్ష్మీ, గజేంద్ర, మోహన్, లక్ష్మీ నీరజ, సుజిత్ , ముకేశ్, సూర్య, శ్రీకాంత్, విక్రమ్, అంజనేయులు, కోటి, తదితరులు పాల్గొన్నారు.

జ్యూవెలరీ షాపు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ వసుంధర కాలేజ్ ఎదురుగా త్రిష జ్యూవెలరీ షాప్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. షాపు యజమాని అనీల్ జైన్‌కు వ్యాపారంలో లాభాలతో రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సంఘం అధ్యక్షులు కైలాష్ శర్మ మాజీ కార్పొరేటర్ అంజయ్య బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, చారి, బాలయ్య గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

149వ వారం..జ్ఞానమాల కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతం బీజేఆర్ కాలనీలో ప్రతి ఆదివారం జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో చేపట్టే జ్ఞానమాల కార్యక్రమం ఈ ఆదివారం 149వ వారానికి చేరింది. ఈ సందర్భంగా జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, సభ్యుల ఎస్.ఎ.రహీమ్, నర్సింహ్మా చారి, దయానంద్, అనిల్ కుమార్, వెంకటయ్య, మెకానిక్ కొండల్, నర్సింహ, నాగేష్, తదితరులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలతో జ్ఞానమాల సమర్పించారు.

ఘనంగా హరివర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - జవహర్ నగర్

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగా శ్వేతా రాజు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు రామారావు, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్ శోభా రాణి, జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ప్రసాద్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ శ్రావణ్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, సమ్మి రెడ్డి, బాలరాజ్, రమాదేవి, ప్రశాంత్, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సంజయ్ నగర్‌లోని నారాయణ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ అంబటి సురేష్ బాబు, ఏజీఎం పురుషోత్తం రెడ్డి, తెలంగాణ ఆర్ అండ్ డీ శర్వాణి రెడ్డిలు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి విద్యతో పాటు క్రమశిక్షణను అలవర్చుకుంటే, భవిష్యత్తులో ఉన్నత శిఖరానికి ఎదగవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సంస్కృతి కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పద్మలత, కోఆర్డినేటర్స్ అంబిక, దీప్తి, వైస్ ప్రిన్సిపల్ శాలని, స్వప్న, ఏఓ నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులున్నారు.

శ్రీరాములవారి శోభా యాత్ర ప్రారంభం



- కార్పొరేటర్ కొత్త పల్లి మీనాఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

శ్రీరామ నవమి ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ మీదుగా మొదలైన శ్రీరాముల వారి శోభాయాత్రను నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామ చందర్‌రావు, ఉత్సవ సమితి సభ్యులు ఆకారం సాయి, నవీన్, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, ఆదిత్య సుధాకర్, ప్రసన్న, పంకజం, పరాస్ జైన్, రాజి రెడ్డి, శ్యామ్, ఉత్తమ్ రెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు బాధ్యతను పెంపొందించాలి

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు




నవతెలంగాణ-సిటీబ్యూరో

గుర్తింపు బాధ్యతను పెంపొందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఫెడరల్ రీసెర్చ్ అండ్ రికగ్నిషన్ కౌన్సిల్ నిర్వహించిన విశిష్ట గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డులు గచ్చిబౌలిలోని లే మెరిడియన్ హోటల్‌లో అందజేశారు. ఈ ఏడాది జరిగిన ఈ వేడుకలో 50 కంటే ఎక్కువ విభిన్న వర్గాల నుంచి సుమారు 100 మంది గౌరవ గ్రహీతలు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ తానూ నెంబర్ 1 ఎమ్మెల్యే అవార్డును అందుకున్నాననీ, తెలంగాణలోని 119 మందిలో తనను అగ్రస్థానంలో గుర్తించారనీ, అలాంటి గుర్తింపు వినయంగా ఉన్నప్పటికీ, అవార్డులు కేవలం ప్రదర్శన కోసం కాదనేది గుర్తుంచుకోవాలన్నారు. అవి సమాజం పట్ల మన నిబద్ధతను సూచిస్తాయన్నారు. మరింత కష్టపడి పని చేయడానికి మమ్మల్ని ప్రేరేపిస్తాయని తెలిపారు. ఎఫ్ఆర్ఆర్‌సీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ ఫయాజుద్దీన్ మాట్లాడుతూ "ఈ అవార్డులు కేవలం ట్రోఫీలు కాదనీ, అంకితభావం, కృషి, మన పరిశ్రమలు, సమాజాల్లో మనం సృష్టించే గణనీయమైన ప్రభావాన్ని సూచిస్తాయన్నారు. ఈ గుర్తింపు మనందరినీ సరిహద్దులను అధిగమించడానికి, కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, గొప్పతనం కోసం కృషి చేయడానికి ప్రేరేపించుగాక" అని పేర్కొన్నారు.

అవార్డులు ఇలా..

గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డుల్లో ఆరోగ్య సంరక్షణ, ఆతిథ్యం, రియల్ ఎస్టేట్, నిర్మాణం, ఆర్కిటెక్చర్, విద్య, ఆర్థికం, కళలు, సంస్కృతి, ప్రభుత్వేతర సంస్థలు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ అవార్డు గ్రహీతల్లో యూఎస్ఏ నుంచి ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కరుమంచి, సెయింట్ జాన్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకుడు, సూరం రామ్‌రెడ్డి, నెల్సన్ బిజినెస్ స్కూల్ డైరెక్టర్, త్రిమూర్తి ఒడూరి, డాట్ హాలిడేస్ బిజినెస్ హెడ్, సుజై శామ్యూల్, వంటి ప్రముఖులు ఉన్నారు. నీహారికా యాదవ్-వ్యవస్థాపకురాలు, వెల్జిస్ బెస్ట్, తెలంగాణ సేవక్స్, అరిపరాల యోగానంద శాస్త్రి (ప్రపంచంలోని అతి చిన్న పీహెచ్‌డీ హోల్డర్), డాక్టర్ భవ్య సత్తెనపల్లి, శ్రీ ఎఆర్ తారా ప్రసాద్ ధల్, సౌమిక్ పాల్ ఉన్నారు.

273 కిలోల గంజాయి పట్టివేత



నవతెలంగాణ -శామీర్‌పేట

గంజాయి పట్టుబడిన ఘటన ఆదివారం శామీర్ పేట పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటు చేసుకకున్నది. ఎస్ హెచ్‌ఒశ్రీనాథ్ మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు తెలిపారు. గంజాయి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటీ పోలీసులు శామీర్ పేట ఓఆర్ఆర్ పరిధిలో తనిఖీలు చేపట్టారు. ఒడిశా నుంచి హైదరాబాద్ వస్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో దాదాపు 273కిలోల గంజాయి పట్టుబడింది. గంజాయి బొలెరో వాహనం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాములు, ఎస్ఓటీ పోలీసులు, ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై ఎస్‌వోటీ పోలీసుల దాడి

- 18 మంది అరెస్ట్
- రేంజ్ రోవర్ కార్లు, మద్యం, రూ.4 లక్షలు స్వాధీనం

నవ తెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధి పూడూరులో గ్రామంలోని సర్వే నంబర్ 312లోని ఓ ఫార్మ్ హౌస్‌లో పేకాట శిబిరం మీద మేడ్చల్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. 18మందిని అదుపులోకి తీసుకొని రూ. 4లక్షలు,12 కార్లు, భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇందులో అందరూ బడా బాబులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో విలాసవంతమైన రేంజ్ రోవర్ కార్లు, విలువైన మద్యంతో పేకాటరాయుల్లు పోలీసులు పట్టుకున్నట్టుగా తెలిసింది. పోలీసులు వస్తే తెలిసేలాగా ఫార్మ్ హౌస్‌లో కుక్కలను అడ్డుగా పెట్టుకుని జాగ్రత్త పడినట్లు విశ్వసనీయ సమాచారం. ఫోటోలు, వీడియోలు, నిందితుల వివరాలు ఇవ్వడానికి పోలీసులు నిరాకరించడంతో బడాబాబులు ఇందులో ఉండటమే కారణమని పలువురు చర్చించుకుంటున్నారు. కొంతమంది బడాబాబులను పేర్లు, ఫోటోలు మీడియాకు తెలియకుండా ఉండేందుకు అధికారులు జాగ్రత్తగా హ్యాండిల్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా మేడ్చల్ ఎస్సై అశోక్ ఇతర పోలీసు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వచ్చి పంచనామా చేసి వివరాలు సేకరించారు. ఓ మీడియా ప్రతినిధి ఫోటో తీస్తుంటే వద్దని చెప్పి సీఐ వద్ద తీసుకోండని చెప్పడం గమనార్హం.

ఘనంగా సీతారాముల కల్యాణ వైభోగం




- సందర్శకులతో కిక్కిరిసిన ఆలయాలు
- కల్యాణానికి హాజరై పలువురు రాజకీయ నాయకులు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు కలగా వెంకట్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తకంగా సీతారామ చంద్రుల కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణంలో భక్తులు, గ్రామస్తులు హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ నీరుడి రఘు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్.నర్సింహ రెడ్డి,యువ నాయకులు ఎన్.సౌమిత్ రెడ్డి, జీ.పరమేష్, నాగరాజు, శ్రీరామ్, గ్రామస్తులు డప్పు కృష్ణ, శేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సోమేష్, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాప్రాలో..

ఏఎస్ రావు నగర్ డివిజన్ కమలానగర్‌లో సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయం, హెచ్‌బీ కాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీ పోచమ్మ మైసమ్మ నాగదేవత ఆలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కల్యాణంలో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేట్ ధన్‌పాల్‌రెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్, చెర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ విఠల్ నాయక్ , పెద్ది నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, మల్లా రెడ్డి, నర్షిమా, అనిల్, ఎం.శ్రీనివాస్, రాజయ్య సురేష్, మల్లికార్జున్, ఉన్నారు.

మీర్‌పేట్ హౌసింగ్‌బోర్డు కాలనీలో..

శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలోని ఆలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదిత్య నగర్ కాలనీ రెసిడెన్స్ ఆధ్వర్యంలో ..

సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగిరెడ్డి సంజీవరెడ్డి, నాగిరెడ్డి గీతామాధురి, కార్యవర్గసభ్యులు బలిజేపల్లి ప్రసాద్, వేదాల కృష్ణమాచారి, కోలా రాజు , మిట్ట సురేష్, మిట్ట రఘు , రాంరెడ్డి, నర్సింగరావు దుంపతులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కీసరలో..

నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం సీతారాముల కల్యాణం వేడుకలను ఆలయ చైర్మెన్ తటాకం నారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కీసర, దమ్మాయిగూడలో సీతారాముల కల్యాణానికి ప్రజలు పెద్ద ఎత్తున్న తరలివచ్చారు.

చర్లపల్లిలో..

శ్రీరామ నవమి సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతా రాముల వారి కల్యాణ మహోత్సవం కుషాయిగూడ వాసులు రామరాజు గౌడ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్ దంపతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాటమయ్య, దేవాలయ కమిటీ సభ్యులు, కుషాయిగూడ గ్రామ పెద్దలు, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. భక్తుల నూతనోత్సాహంతో కళ్యాణోత్సవం విజయవంతంగా నిర్వహించారు.

కుషాయిగూడ శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో

శ్రీరామ నవమి సందర్భంగా కుషాయిగూడ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ సీతా రాముల స్వామి వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ శ్రీ వీరేశం, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకటరెడ్డి, గోపాల్ యాదవ్, తాడూరి అనిల్ కుమార్, భద్రగామ నరసింహ, పడమటి మల్లారెడ్డి, శ్యామ్, రాకేష్, సిహెచ్ బాల్ నరసింహ తదితరులున్నారు.

నేరేడ్‌మెట్‌లో..

శ్రీరామనవమిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లోని సాయిబాబా ఆలయం లో, భవాని నగర్ లో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

శామీర్ పేటలో..

శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం తుంకుంట మున్సిపాలిటీ, శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలాల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని రాములగుట్టకు టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, చామకూర మహేందర్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, ఎస్ఐ పరశురాం నాయక్ విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సింగం ఆంజనేయులు, బండి పావని జగన్నాథం, దోసకాయల వెంకటేష్, కృపాకర్ రెడ్డి, హరిమోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, నాయకులు బండి జగన్నాథం, యువ నాయకులు క్యాతం మధుక్రిష్ణ, చిన్నలచ్చ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కటికల వైద్యనాథ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో..

జవహర్ నగర్‌లోని అంబేద్కర్ నగర్, మల్లికార్జున నగర్, బాలాజీ నగర్, బజరంగ్ కాలనీ, సంతోష్ నగర్, వికలాంగుల కాలనీ, వెంకటేశ్వర కాలనీ, సీపీఐ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీల్లోని ఆలయాల్లో సీత రాముల కల్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ లు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

శ్రీ రామ్ నగర్ కాలనీలో..

శ్రీ రామ్ నగర్ కాలని, సీపీఐ కాలనీ, లక్ష్మి నగర్, ఆలయాలలో నిర్వహించిన సీత రాముల కల్యాణంలో చామకూర మహేందర్ రెడ్డి, జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్లు మునిగల సతీష్ కుమార్, సంగీత రాజశేఖర్, నాయకులు కొండల్ ముదిరాజ్, భార్గవ్ రామ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేఆర్ నగర్ లో..

బీజేఆర్ నగర్, అంబేద్కర్ నగర్ ఆలయాలలో సీత రాముల కల్యాణంలో జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాట్లా శ్రీను క్రాంతి కుమార్, మాజి వార్డు మెంబర్ బొబ్బిలి మంజుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘంలో..

అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘంలో అధ్యక్షులు నంగునూరు అశోక్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం లో మాజీ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బల్లి శ్రీధర్, పెద్ది మురళి, పుల్లూరి అనిల్, మహంకాల రవి, తదితరులు పాల్గొన్నారు.








హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, ఓబీసీ చైర్మెన్ తూము వినయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి, ఏఎంసీ మెంబర్ రాజేందర్, రేష్మ, బోయిన్‌పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నరసింహ, చారి, పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

జగద్గిరిగుట్ట: మేడ్చల్ జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా.. ఆదివారం చింతల్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డిలు ఆయన నివాసానికి వెళ్లి కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రగతి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-నిజాంపేట్

ప్రగతి నగర్ సుందరయ్య భవనంలో ఆదివారం "వైద్య నేస్తం"ఫోరం ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రతినెల మొదటివారం ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి తొమ్మిది గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా 49వ "బిపి,షుగర్" మెడికల్ క్యాంప్, పిక్సెల్ ఐ ఆస్పత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు కూడా నిర్వహించారు. ఆదివారం రోజు జరిగిన మెడికల్ క్యాంపు కార్యక్రమంలో డాక్టర్ రవళి, డాక్టర్ శ్రావణ్య,డాక్టర్ విజయ లు క్యాంపునకు వచ్చిన సుమారు 150 మంది రోగులను పరీక్షించి తగు వైద్య సలహాలను అందించారు. ఈ వైద్య శిబిరంలో క్రమ పద్ధతిలో రోగులను రిజిస్ట్రేషన్ చేయించడం, బిపి, షుగర్ పరీక్షల అనంతరం రోగులకు నెలకు సరిపడా మందులు కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన భవన్ కన్వీనర్ సి.హెచ్.ఎం.చారి మాట్లాడుతూ ప్రగతి నగర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సరైన ఆహార నియమాలు పాటించినట్లయితే షుగర్,బీ.పీ వ్యాధులను నియంత్రించడం చాలా సులభతరమని వైద్యులు రోగులకు సూచించారు. తగినంత నీరు, కనీస వ్యాయామం,పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, తాజా కూరగాయలు,పప్పుల ఆహారాన్ని సరైన సమయానికి తీసుకుంటూ వైద్యులు సూచించిన ఔషధాలను తీసుకొని షుగర్, బీ.పీ లను నియంత్రించుకోవచ్చని వైద్యులు రోగులకు సలహాలు ఇచ్చారు.వైద్య శిబిరం కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి రోగులకు ఉపయోగపడే విధంగా జనరిక్ మందులను కూడా ఉపయోగించుకొని బీ.పీ, షుగర్ లను అదుపులో ఉంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య భవనం కన్వీనర్ సి.హెచ్.ఎం.చారి, వైద్య శిబిరం కన్వీనర్ వి.శ్రీనివాసరావు, అమీర్ భాష, కృష్ణయ్య, అనసూయ, నాగమణి, వెంకటేశ్వరరావు, గాయత్రి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

పూలే,అంబేద్కర్ జయంతులను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఈనెల ఏప్రిల్ 11,14 వ తేదీలలో మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్‌ల జయంతుల కార్యక్రమాలను జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఘ నంగా నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి, దళి త హక్కుల పోరాట సమితి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్‌లోని ఈ సేవ కేంద్రం వద్ద గల కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. కేవలం విగ్రహాలకు దండలు మాత్రమే కాకుండా ప్రజలకు మహనీయుల చరిత్రను తెలియజేసే టట్టు వాడవాడల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. ఫూలే అంబేద్కర్‌ల జయంతులను పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఈ.ఉమా మహేష్, ఆకుబత్తిని ప్రవీణ్, కృష్ణ, సదానంద్, వి.హరి నాథ్ రావు, శ్రీనివాస్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వెంకటేష్, బాబు, జంబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

- నగరంలోనే అతి పెద్ద, పురాతనమైన ఆలయం కూకట్‌పల్లి రామాలయం
- స్వామి వారికి తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శ్రీరామనవమి సందర్భంగా కూకట్‌పల్లిలోని రామాలయం, విద్యుత్ దీపాలంకరణలతో, రకరకాల పుష్పాలతో, ఆలయ పరిసరాలను దేదీప్యమానంగా అలంకరించి అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణ మహెూత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు, వారి నివాసం నుంచి రామాలయం వరకు పాదయాత్ర ద్వారా, తలంబ్రాలు తీసుకెళ్లి స్వామి వారికి సమర్పించారు. ఈ రాములవారి కళ్యాణం తిలకించడానికి వేలాది మంది భక్తులు హాజరు కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా మంచినీరు, మజ్జిగ చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి నిర్వాహకులు ప్రశంసలు అందుకున్నారు. దాదాపు 50 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 436 ఏండ్ల చరిత్ర గల ఈ రామాలయాన్ని సొంత నిధులతో, గ్రామస్తులు సహకారంతో, 2017లో పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలోనే అతిపెద్ద రామాలయంగా, అతి పురాతన దేవాలయంగా కూకట్‌పల్లి రామాలయం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ దంపతులు, మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు, ఆలయ చైర్మెన్ తులసిరావు దంపతులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రామ నవమి వేడుకలలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొన్నారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవంలో పలు దేవాలయాలలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవతెలంగాణ-బాలానగర్



ఫతేనగర్‌లో సీతారామ కళ్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ సతీష్ గౌడ్..
నవతెలంగాణ-బాలానగర్

పలు డివిజన్‌లలో సీతా రామకల్యాణం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని, సప్తగిరి కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానములో శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో సీనియర్ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావుతో కలిసి, ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



కూకట్‌పల్లి: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మూసాపేట్ డివిజన్ పాండురంగ నగర్, అవంతి నగర్ తోట, కబీర్ నగర్,స్నేహపురి కాలనీ, రామారావు నగర్ కాలనీలలో నిర్వహించారు. సీతా రాముల కళ్యాణ మహెూత్సవంలో, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నాగుల సత్యం, కాలనీల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జోసెఫ్, వినోద్, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి: శ్రీ రామనవమి పర్వదినం పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ దత్తాత్రేయ నగర్‌లోని సాయి బాబా దేవాలయంలో సీనియర్ నాయకుడు అనీల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జగదీష్, మధు, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతరామ కల్యాణంలో జిల్లా గణేష్ నేత దంపతులు పాల్గొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్, ఆశా నగర్‌లలోని ఆలయాల్లో సీతారామ కళ్యాణోత్సవ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు భక్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





సీతారామ కళ్యాణోత్సవంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...
నవతెలంగాణ-కూకట్‌పల్లి



చిన్నారులకు "రామకోటి" పుస్తకాలు అందజేసిన బీఆర్ఎస్ నేత కే.జైహింద్, ఎస్పి శంకర్, పుస్తక దాతలు బచ్చు మౌనిక, ఆంజనేయులు..
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



గాజులరామారంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కేకేఎం ట్రస్ట్ చైర్మెన్ కూన శ్రీనివాస్ గౌడ్..
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



జగద్గిరినగర్‌లో అన్నదానం నిర్వహిస్తున్న బస్తీ కమిటీ సభ్యులు..
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



గాంధీనగర్‌లో సీతారాముల కల్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు...
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



గిరినగర్‌లో జరుగుతున్న సీతారాముల కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న కమిటీ నిర్వాహకులు..
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



సీతారాముల కళ్యాణ ఉత్సవ వేడుకలకు హాజరైన కార్పొరేటర్ జగన్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ఉమాదేవినగర్ పురవీధుల్లో మంగళ హారతులతో సీతారాముల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కూకట్‌పల్లి : శ్రీరామ నవమి సందర్భంగా కూకట్‌పల్లి గ్రామంలో గల శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహెూత్సవ వేడుకల్లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారా యణ, ఏసీపీ శ్రీనివాస రావు, చైర్మెన్ తులసి రావులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకా నందనగర్ డివిజన్‌లోని పలు దేవాలయాల్లో, శ్రీ సీత రాముల వారి కల్యాణ మహెూత్సవ వేడుకల్లో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు తదితరులు పాల్గొన్నారు.





పలు ఆలయాల్లో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి.
నవతెలంగాణ-పేట్ బషీరాబాద్



నిజాంపేటలో సీతా రాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...
నవతెలంగాణ-నిజాంపేట్



రాముల వారి కళ్యాణంలో మాజీ డీప్యూటీ మేయర్ ధన రాజ్ యాదవ్...
నవతెలంగాణ-నిజాంపేట్



ప్రగతి నగర్‌లో సీతా రాముల కళ్యాణంలో పాల్గొన్న డీసీపీ..
నవతెలంగాణ-నిజాంపేట్



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం సీతారాముల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వెంకటేశ్వర నగర్, గార్డెన్ బస్తీ, పలు కాలనీలలో, బస్తీలలో కళ్యాణ మహెూత్స వంలో వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల, బస్తీల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



శ్రీరామనవమి సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు కాలనీలను స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ సందర్శించారు. కుల మతాలకు అతీతంగా రాముని ఆరాధిస్తారని ఆయన ఆదర్శ పురుషుడు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు జీవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఫిలింనగర్ 18 బస్తీలతోపాటు ఇంద్రానగర్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారు. నవతెలంగాణ-బంజారాహిల్స్

చలివేంద్రం ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్, కార్మిక నగర్ బస్ స్టాప్ వద్ద జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ ఆనంద్ రాజ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇద్దరు కలిసి ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ ఆనంద్ రాజును అభినందించారు.

రజక వృత్తిదారులకు ప్రత్యేక చట్టం తేవాలి



- జిల్లా కార్యదర్శి మరియాల గోపాల్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రజక వృత్తిదారులకు ప్రత్యేక చట్టం తేవాలని రజక వృత్తిదారుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి మరియాల గోపాల్ డిమాండ్ చేశారు. సనత్‌నగర్‌లో శ్రీదేవి రజక సంఘం కమిటీ సమావేశం తామడ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మరియాల గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రజకులకు దోబీ ఘాట్ స్థలాలు, కమ్యూనిటీ హాల్ కేటాయించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రజకులు 50 ఏండ్లు వచ్చేసరికి నిలబడి ఇస్త్రీ చేయటం వల్ల, కాళు చచ్చుబడి పోతున్నాయని, బట్టలు వీపు మీద మోసుకొని రావటం వల్ల నడుము వంగి పోయి అనేక అనారోగ్య సమస్యలు రావడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం స్పందించి ఈఎస్ఐ సౌకర్యం లాంటి హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వృత్తి ఆధురీకరణ ఉపాధి కల్పన చేయాలి. చేనేత, గీత సోదరులకు ఇస్తున్నట్టు పెన్షన్ 50 ఏండ్లు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మధురవాడ సత్తిబాబు, కోరంగి రామ్మూర్తి, పి.సింహాచలం, ఎం వీరబాబు, ఎం వెంకన్న, పి స్వామి, ఎస్ గణేష్, సి హెచ్ పుల్లయ్య, సతీష్ పాల్గొన్నారు.

కమిటీ హాల్ నిర్మాణం చేయాలని ఎంపీకి వినతి

- మాజీ సభ్యులు చెక్కుల మహేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

నేతాజీ నగర్‌లో ఉన్న కంటోన్మెంట్ స్థలంలో మల్టీప్లెక్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ.. ఆదివారం బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు చెక్కుల మహేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్‌కు వినతి పత్రం అందజేశారు. రానున్న బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించాలని ఆయన నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున కోరారు.

నేటి నుంచి 'పది' మూల్యాంకనం

- సెయింట్ మేరి, సెయింట్ థెరిస్సా స్కూల్‌లో ఏర్పాట్లు
- జిల్లాకు చేరిన 3.18లక్షల జవాబుపత్రాలు
- టెన్త్ 'స్పాట్' విధుల్లో 2,133 మంది ఉపాధ్యాయులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో నేటి నుంచి పదో తరగతి వార్షిక పరీక్ష పత్రాల మ్యూలాంకనం జరగనుంది. ఈనెల 15 వరకు మూల్యాంకనం నిర్వహించనున్నారు. నగరంలోని సికింద్రాబాద్ సెయింట్ మేరి హై స్కూల్(మేజర్ క్యాంపు), సనత్‌నగర్ ఎర్రగడ్డ సెయింట్ థెరిస్సా సెకండరీ హై స్కూల్‌లో(మైనర్ క్యాంపు) స్పాట్ వ్యాలూవేషన్ జరగనుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మహానగరంలో పది వార్షిక పరీక్షలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో స్పాట్ వాల్యూవేషన్‌పై కూడా అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మేజర్, మైనర్ క్యాంపునకు అన్ని సబ్జెక్టులు కలిపి 3.18లక్షల జవాబుపత్రాలు హైదరాబాద్‌కు చేరగా.. ఇప్పటికే అధికారులు వాటికి సంబంధించిన కోడింగ్ ప్రక్రియ పూర్తిచేశారు. జవాబుపత్రాలను మూల్యాంకనం చేసేందుకు సుమారు 2,133 మంది ఉపాధ్యాయులు విధులు కేటాయించారు. వీరిలో మేజర్ క్యాంపునకు సంబంధించి చీఫ్ ఎగ్జామినర్లు 212, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 1,112, స్పెషల్ అసిస్టెంట్లు 350 మంది ఉంటారు. ఇక మైనర్ క్యాంపులో చీఫ్ ఎగ్జామినర్లు 52, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 309, స్పెషల్ అసిస్టెంట్లు 98 మంది ఉంటారు. క్యాంప్ అధికారిగా డీఈవో, డిప్యూటీ క్యాంపు అధికారులుగా విద్యాశాఖ ఏడీ, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ వ్యవహరిస్తారు. సకాలంలో స్పాట్ వాల్యూయేషన్ పూర్తయ్యేలా గతంలో కంటే ఈసారి అదనంగా ఉపాధ్యాయులను నియమించినట్టు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

అవసరమైన ఏర్పాట్లు పూర్తి

పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21న ప్రారంభమై.. ఈనెల 2వ తేదీతో ముగిశాయి. దీంతో జవాబుపత్రాల మూల్యాంకానికి జిల్లా అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఈనెల 15వరకు స్పాట్ వాల్యూయేషన్ నిర్వహించనున్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు మొదలైన నాటి నుంచి అక్కడక్కడ ప్రశ్నాపత్రాలు లీకేజీ వార్తలు కలకలం సృష్టించిన నేపథ్యంలో జిల్లాలోని స్పాట్ వాల్యూవేషన్ కేంద్రాల వద్ద విద్యాశాఖ అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్పాట్ వాల్యూవేషన్ కేంద్రాలైన సెయింట్ మేరి, సెయింట్ థెరిస్సా స్కూల్ వద్ద గట్టి నిఘా పెట్టారు. టెన్త్ జవాబుపత్రాల వాల్యూవేషన్ సందర్భంగా సెంటర్ సమీపంలోకి ఎవరినీ అనుమతించకుండా చర్యలు తీసుకొనున్నారు. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు క్యాంప్ ఉంటుందని, ఒక్కో ఉపాధ్యాయుడికి రోజుకు 40 జవాబుపత్రాలు ఇవ్వనున్నారు. ఇందులో ఉదయం 20, మధ్యాహ్నం 20 పేపర్లు మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. స్పాట్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతి లేదని, ఆదివారాల్లోనూ కొనసాగుతుందని అధికారులు చెప్పారు సీసీ కెమెరాల పర్యవేక్షణలో మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. నగర పరిధిలో రోజురోజుకి ఉష్ణోగ్రతలు భారీగా నమోదువుతున్న నేపథ్యంలో స్పాట్ వాల్యూవేషన్ సెంటర్‌లో ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలుగకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున స్పాట్ సెంటర్‌లో ఫ్యాన్లు, కూలర్లు, చల్లని తాగునీరు ఏర్పాటు చేస్తున్నామని సంబంధిత అధికారులు తెలిపారు. టెన్త్ స్పాట్ వాల్యూయేషన్‌కు సంబంధించి ఉత్తర్వులు అందిన ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులందరూ విధిగా హాజరు కావాల్సి ఉంటుందనీ, విధులకు హాజరుకాని వారిపై విద్యాశాఖ నిబంధనలు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని డీఈవో ఆర్.రోహిణి తెలియజేశారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా జవాబు పత్రాలను కచ్చితంగా మూల్యాకనం చేయాలనీ, పొరబాట్లు జరిగితే సంబంధింత అధికారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. అదే సమయంలో ఉపాధ్యాయులు ఎక్కడైనా అసౌకర్యానికి గురైతే తమ దృష్టికి తీసుకురావాలని డీఈవో సూచించారు.

బార్‌లలో పండగా వైన్సలలో దుండగులె మెండుగా..

- రంగంలోకి దిగిన పోలీసులు తెరిచిన కొద్ది సమయంలోనే మూసివేత



నవతెలంగాణ-బంజారాహిల్స్

శ్రీరామనవమి సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపి వేశారు. దీంతో వైన్ షాపుల వద్ద క్యూలో నిలబడి వున్న మందు బాబులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేసి వారందరినీ అక్కడి నుంచి పంపించారు. శాంతియుత వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకొని మద్యంషాపు బంద్ చేశారు. దీంతో పక్కనే ఉన్న కొన్ని బార్ అండ్ రెస్టారెంట్ పంట పండింది. తెరిచిన కొద్ది సమయంలోనే మూసివేత కార్యకలాపాలు చేపట్టడంతో మందుబాబులు నిరాశగా ఇంటికి వెళ్లారు.

కంటోన్మెంట్‌లో బీజేపీ ఆవిర్భావ వేడుకలు



- హాజరైన ఎంపీ ఈటెల రాజేందర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీజేపీ ఆవిర్భావం దినోత్సవం ఆదివారం కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన నాయకులందరూ కలిసి సిక్కుల చౌరస్తాలో కాషాయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. దేశంలో అతి పెద్ద రాజకీయ పార్టీ బీజేపీ అని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్‌తో పాటు రాష్ట్ర బీజేపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

బీజేపీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆదివారం సీతాఫల్‌మండీ డివిజన్ అంబేద్కర్ విగ్రహం దగ్గర డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈవీ నరేష్ ఆధ్వర్యంలో బీజేపీ సికింద్రబాద్ కంటెస్టడ్ ఎమ్మెల్యే, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి బీజేపీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కనకట్ల హరి, కందటి నాగేశ్వరెడ్డి, అంబాల రాజేశ్వరరావు, ఆకారం రమేష్, నీలి శ్రీనివాస్, ముఠా గణేష్, భాస్కర్, ప్రభు గుప్తా, కుమారస్వామి, సందీప్ ముదిరాజ్, యుద్ధ వీర్, దేవుడు కుమార్, ఈ ఎల్ ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి మహోత్సవాలు



నవతెలంగాణ-బేగంపేట్

శ్రీరామనవమి సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ముషీరాబాద్ సర్కిల్‌లోని ఆలయంలో ఆయన పల్లకిని మోశారు.

బన్సీలాల్ పేట్ డివిజన్‌లో

బన్సీలాల్ పేట్ డివిజన్‌లోని పద్మారావు నగర్‌లో గల పోల్ బాల్ హనుమాన్ టెంపుల్, ముషీరాబాద్ సర్కిల్‌లోని రాములవారి ఆలయంలలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ ఈఓ సత్యమూర్తి, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాంగోపాల్ పేట్ డివిజన్‌లో

రాంగోపాల్ పేట డివిజన్‌లోని జీరా కాలనీలోని జై భజరంగ్ దేవాలయం, బాలాజీ దేవాలయం, విక్టోరియా రాణి గంజ్‌లలో నిర్వహించిన శ్రీరామనవమి మహోత్సవంలో పాల్గొన్నారు.

బేగంపేట్ డివిజన్‌లో

బేగం పేట్ డివిజన్‌లోని కేసరి హనుమాన్ దేవాలయం, భగవంతా పూర్‌లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలలో నిర్వహించిన శ్రీరామనవమి మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమీర్ పేట్ డివిజన్‌లో

అమీర్‌పేట్ డివిజన్‌లోని ధరం కరం రోడ్, గంగు బాయి బస్తీ, బీ ట్రైప్ క్వార్టర్స్‌లలో నిర్వహించిన శ్రీరామనవమి మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సనత్‌నగర్ డివిజన్‌లో

సనత్ నగర్ డివిజన్‌లోని సెవెన్ టెంపుల్స్‌లో నిర్వహించిన శ్రీరామనవమి మహోత్సవంలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రత్యేక వారికి పూజలు నిర్వహించారు.



సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన సీతరాముల కళ్యాణ మహోత్సవాలలో డిప్యూటీ మేయర్ దంపతులు శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. నవతెలంగాణ-ఓయూ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట్

సనత్‌నగర్ డివిజన్‌లోని సెవెన్ టెంపుల్స్‌లో నిర్వహించిన శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. అదే విధంగా జెక్ కాలనీ, సీ ట్రైప్ క్వార్టర్స్, సుందర్ నగర్, ఉదయ్ నగర్ కాలనీ, రవీందర్ నగర్, భగత్ సింగ్ పార్క్‌లలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమీర్‌పేట్ డివిజన్‌లోని

అమీర్‌పేట్ డివిజన్‌లోని ధరం కరం రోడ్, గంగు బాయి బస్తీ, టీ ట్రైప్ క్వార్టర్స్‌లలో నిర్వహించిన శ్రీరామనవమి మహోత్సవంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



శ్రీరామనవమి వేడుకలలో భాగంగా ఆదివారం, రహమత్ నగర్ డివిజన్ ఎస్ పీ ఆర్ హిల్స్ గ్రౌండ్‌లో కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలో కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్



విశ్వకర్మ సంఘంలో జరిగిన శ్రీరామనవమి మహోత్సవంలో సంఘ అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరా చారి, కోశాధికారి బోనాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కటకం చక్రపాణి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట్



సనత్‌నగర్ నియోజకవర్గంలో పలు డివిజన్‌లో శ్రీరామనవమి కళ్యాణము మహోత్సవంలో కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ, ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రుకాల మనోజ్ కుమార్ అనేకమంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట్



డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన శ్రీరామనవమి మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ డా. సామల హేమ, సందీప్ దంపతులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ఓయూ



రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని పాన్ బజార్ వేణుగోపాల్ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవతెలంగాణ-బేగంపేట్



బోరబండ డివిజన్‌లో పలు దేవాలయాలలో జరిగిన శ్రీరామనవమి వేడుకలలో బోరబండ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే సందేశంతో, బోరబండలోని ఎస్ఆర్ఆర్ పురం సైట్-1లోని శ్రీరామచంద్ర స్వామి దేవస్థానం, సైట్-2లోని, అయ్యప్ప దేవాలయం, వినాయక రావు నగర్‌లోని శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయం, ఎస్‌ఆర్టీ నగర్‌లోని హనుమన్ టెంపుల్, వీకెర్ సెక్షన్‌లోని గోశాల వద్ద ఏర్పాటుచేసిన, సీతారామ కల్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్



రహమత్‌నగర్‌లోని హనుమాన్ టెంపుల్‌లో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మెన్ అరుణ్, జనరల్ సెక్రెటరీ జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ రెడ్డి, క్యాషియర్ సంజీవ్, టెంపుల్ కమిటీ సభ్యులు లాలా, శివా, మహేష్, చందు, సంతు, మద్దిలేటి, రాజు, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ నంది నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి, ఆలయ చైర్మెన్ దశరథులు ఆమెను సత్కరించారు. నవతెలంగాణ-బంజారాహిల్స్



శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల పరిధిలో ఏర్పాటుచేసిన సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు మోహన్ యాదవ్‌తో కలిసి అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అంతకుముందు ఆమె నంది నగర్‌లో ఏర్పాటు చేసిన అభయాంజనేయ స్వామి సీతారాముల కల్యాణ మహోత్సవంలో మహిళలతో కలిసి కోలాటం లో పాల్గొన్నారు. నవతెలంగాణ-బంజారాహిల్స్



బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్ ఆదివారం సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించారు. నవతెలంగాణ-ఓయూ



సనత్ నగర్ డివిజన్ రేనోవా నీలిమ హాస్పిటల్స్ నిర్వాహకులు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. రేనోవా నీలిమ హాస్పిటల్స్ చైర్మెన్ డా. పెద్దిరెడ్డి, శ్రీధర్ గ్రూప్ సీవోవో డా. రవీంద్రనాథ్ కుటుంబ సమేతంగా పాల్గొని, వేద పండితుల ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

11

సోమవారం | ఏప్రిల్ 07, 2025 | www.navatelangana.com

'వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలి'



నవతెలంగాణ-మెహదీపట్నం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మెహదీపట్నం చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నగర కార్యదర్శి మహ్మద్ అలీ, ఆవాజ్ నాయకులు ఇబ్రహీం, బషీర్, గౌస్, జోరబి, తహరా, నయీమ్, భాను, గౌస్ , సీఐటీయూ నాయకులు సి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఓ యువతి అదృశ్యమైన ఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. సబ్ ఇన్ స్పెక్టర్ షేక్ అస్లం తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ మల్లేపల్లి, సీతారాం బాగ్ జ్యోతి గ్యాస్ కంపెనీ సమీప ప్రాంతానికి చెందిన కాటం లక్ష్మణ్ కుమార్తె భవాని ఇంట్లో ఉండేది. గత నెల 27వ తేదీ ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్లింది. సాయంత్రం ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు స్థానికంగా స్నేహితులు, బంధు మిత్రులతో వాకాబు చేశారు. ఫలితం లేక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బీటీ రణధీవే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుతాం..



- గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి వెంకటేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీటీ రణదీవే స్ఫూర్తితో రానున్న కాలంలో సామాజిక న్యాయం కోసం పోరాడాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. వెంకటేష్ పిలుపునిచ్చారు. సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణధీవే వర్ధంతి సందర్భంగా ఆ సంఘం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 'సామాజిక న్యాయం- కార్మిక వర్గ కర్తవ్యం' అనే అంశంపై గోల్కొండ చౌరస్తాలోని సీఐటీయూ నగర కార్యాలయంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వెంకటేష్ మాట్లాడుతూ బీటీ రణదీవే 1904లో బొంబాయిలో జన్మించారనీ, బాల్యంలోనే స్వాతంత్ర ఉద్యమం పట్ల ఆసక్తిని కనబరిచారన్నారు. చదువుతున్న సమయంలో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని అరెస్టయ్యారన్నారు. ఆ కాలంలోనే ఎంఏలో గోల్డ్ మెడల్ సాధించారని ఆయన గుర్తుచేశారు. అంత చదువుకున్నప్పటికీ భారతదేశంలో కేవలం స్వాతంత్రమే కాదు దోపిడీ విముక్తి జరగాలని లక్ష్యంతో పూర్తిగా విప్లవోద్యమానికి అంకితమయ్యారన్నారు. తన యవ్వనం మొత్తం బ్రిటీష్ నిర్బంధానికి గురై జైల్లోనే గడపాల్సి వచ్చిందన్నారు. స్వాతంత్రానంతరం కార్మిక ఉద్యమాలలో బొంబాయిలోని జౌళీ మిల్లుల కార్మికుల పోరాటాలలో పాలుపంచుకున్నారన్నారు. 1970లో సీఐటీయూ ఆవిర్భవించినప్పుడు మొట్టమొదటి అధ్యక్షులుగా ఎన్నికయ్యారన్నారు. దేశంలో కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలను ఐక్యపరిచి ఐక్య ఉద్యమాలు నిర్మించడంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. 1974 రైల్వే కార్మికుల సమ్మెలో రైల్వే కార్మికులను ఐక్యం చేయడంలో తన కృషి ఉందన్నారు. లోకో పైలట్ కార్మికులను సైతం రైల్వే సమ్మెలో భాగం చేయడంలో కృషి చేశారన్నారు. దేశంలో కార్మిక వర్గంలో అత్యధిక శాతంగా ఉన్న మహిళల పట్ల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారన్నారు. సీఐటీయూలో శ్రామిక మహిళ విభాగానికి మొట్టమొదటిసారి పునాది వేసింది ఆయనే అని తెలిపారు. భారతదేశంలో కులం కార్మిక వర్గ పోరాటానికి అంతరాయం కలిగిస్తున్న సమస్యగా ఉందన్నారు. కులరహిత సమాజం ఏర్పడినప్పుడే దోపిడీ రహిత సమాజం నిర్మించడం సాధ్యమవుతుందన్నారు. కాబట్టి వర్గ పోరాటం-సామాజిక పోరాటం జమిలీగా నిర్వహించాలన్నారు. ఇవి రెండూ రైలు పట్టాలాంటివి అని అన్నారు. బీటీ రణదీవే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడాలన్నారు. మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని ఆయన కోరారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితే మోడీ సర్కారు తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్లను వెనక్కి కొట్టగలమన్నారు. ఈ సెమినార్‌కు సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి అధ్యక్షత వహించారు. సెమినార్‌లో నగర కోశాధికారి కె అజయ్ బాబు, నగర ఆఫీస్ బేరర్లు జి.రాములు, ఎం.సత్య నారాయణ, సి.మల్లేష్, టి.మహేందర్, కామేష్ బాబు, వివిధ యూనియన్ల నాయకులు ఆరోగ్యమ్మ, శోభ, మల్లేష్, అజయ్ బాబు పాల్గొన్నారు.

నవజాత శిశువులకు కాలుష్యం ముప్పు..!

- పుట్టుకతోనే బరువు తక్కువ, ఆస్తమా సమస్యలు
- గత ఐదేండ్లలో భారీగా పెరిగిన కేసులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న వైద్య నిపుణులు





నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని వాయు కాలుష్యం నవజాత శిశువులపై దారుణమైన ప్రభావం చూపిస్తోంది. పుడుతూ పుడుతూనే వారు సమస్యల పాలవుతున్నారు. చాలా మందికి ఆస్తమా సమస్య ఉంటుండగా, మరికొందరు తక్కువ బరువుతో పుడుతున్నారు. పుడుతూనే కలుషిత గాలిని పీల్చుకోవాల్సి రావడమే ఇందుకు ప్రధాన కారణం. గర్భస్థ మహిళలపైనా ఈ కాలుష్య ప్రభావం ఉండటంతో కొంతమంది పిల్లలకు పుట్టుకతోనే ఈ సమస్యలు ఉంటున్నాయి. కామినేని హాస్పిటల్‌కు చెందిన పీడియాట్రీషియన్ డాక్టర్ కంచన్ ఎస్ చన్నావర్ చేసిన పరిశోధనలో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయాలపై ప్రపంచ ఆరోగ్యదినం సందర్భంగా ప్రత్యేక కథనం.

గడిచిన ఐదేండ్లలో పెరిగిన సంఖ్య

గడిచిన ఐదేండ్లలో తక్కువ బరువుతో పుడుతున్న పిల్లల సంఖ్య హైదరాబాద్ నగరంలో 15శాతం పెరిగినట్టు తమ పరిశోధనలో తేలిందని కామినేని ఆస్పత్రి పీడియాట్రీషియన్ డా. కంచన్ ఎస్ చన్నావర్ తెలిపారు. ఆస్తమాతో పుడుతున్న పిల్లల సంఖ్య అయితే ఏకంగా 20 శాతం పెరిగింది. ఇవి కేవలం అంకెలు మాత్రమే కావు.. హైదరాబాద్ నగర కాలుష్యం ఎంత తీవ్రంగా ఉందో చెప్పే ప్రత్యక్ష సాక్ష్యాలు కూడా. దీనంతటికీ ప్రధాన కారణం హైదరాబాద్‌లో దిగజారుతున్న వాయు నాణ్యతే. నగరంలో శరవేగంగా పెరుగుతున్న పారిశ్రామికీకరణ, వాహనాల సంఖ్య, తగినంతగా లేని వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ కలిసి మనం పీల్చుకునే గాలిని విషతుల్యం చేస్తున్నాయి. పీఎం 2.5, పీఎం 10, నైట్రోజన్ ఆక్సైడ్ లాంటి విషపూరిత కాలుష్య పదార్థాలు శ్వాసపరమైన సమస్యలకు కారణం అవుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు తక్కువ బరువుతో పుట్టడానికి, ఇంకా అనేక ఆరోగ్య సమస్యలకు ప్రధానంగా దోహదం చేస్తున్నాయి.

కఠిన నిబంధనలు తప్పనిసరి

పాలకులు, పౌరసేవల అధికారులు, పౌరులంతా దీనిపై తప్పక స్పందించాల్సిన సమయం ఆసన్నమైందనీ, ఇందుకోసం బహుముఖ వ్యూహాలు అనుసరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పరిశ్రమలు, వాహనాలకు కఠినమైన ఉద్గార నిబంధనలు విధించి అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రజారవాణాను మెరుగుపర్చి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలి. పచ్చదనాన్ని పెంపొందించి, మరిన్ని ప్రజోపయోగ బహిరంగ స్థలాలు సష్టించాలి. వ్యర్థాల నిర్వహణ విధానాలను రూపొందించి అమలు చేయాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

వాయు నాణ్యతను మెరుగుపర్చడంపై దృష్టి పెట్టాలి

డా. కంచన్ ఎస్.చన్నావర్, పీడియాట్రీషియన్, కామినేని హాస్పిటల్ ..



పిల్లల వైద్యులుగా మా వద్దకు వచ్చే చంటిపిల్లలు కాలుష్యం వల్ల ఎలా బాధపడుతున్నారో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ముఖ్యంగా నవజాత శిశువుల ఊపిరితిత్తులు ఇంకా తయారవుతూ ఉంటాయి. వాళ్ల రోగనిరోధక శక్తి కూడా బలహీనంగా ఉంటుంది. కలుషిత గాలికి గురికావడం వల్ల వారిని జీవితాంతం అనారోగ్య సమస్యలు వేధిస్తాయి. అందులో ప్రధానంగా దీర్ఘకాల శ్వాసకోశ సమస్యలు, గుండెకవాటాల వ్యాధులు, నాడీ వ్యవస్థ సమస్యలు ఉంటాయి. ఒక సమాజంగా మనమంతా కలిసికట్టుగా ముందుకొచ్చి మన పిల్లల ఆరోగ్యం, సంక్షేమాన్ని రక్షించాలి. హైదరాబాద్ నగరంలో పుట్టే, పెరిగే నవజాత శిశువుల భవిష్యత్ అంతా మనం చేసే పనుల మీదే ఆధారపడుతుంది. వాళ్లంతా స్వచ్ఛమైన గాలినే పీల్చుకోవాలి తప్ప పొగను కాదని మనమంతా మాటివ్వాలి.

ఆర్టిఫిషియల్ లింబ్‌తో వికలాంగులకు ఆత్మస్థైర్యం

- తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

వికలాంగులకు నారాయణ్ సేవా సంస్థాన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, ఆర్టిఫిషియల్ లింబ్‌తో వికలాంగుల మానసిక ఆత్మస్థైర్యం పెంపొంది, వికలాంగులమనే భావన తొలగిపోతుందని ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. నారాయణ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఆదివారం మినర్వా గార్డెన్‌లో ఉచిత ఆపరేషన్ ఎంపిక, కృత్రిమ అవయవాలు, కాలిఫర్ కొలత శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల కోసం నారాయణ్ సేవా సంస్థాన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ శిబిరంలో దాదాపు 1,200 మంది వికలాంగులు పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఎంపిక చేయబడిన వ్యక్తులందరూ దాదాపు రెండు నెలల్లో అధిక నాణ్యత మాడ్యులర్ కృత్రిమ అవయవాలను అందుకుంటారని చెప్పారు. ఈ శిబిరంలో సంస్థాన్ డైరెక్టర్ దేవేంద్ర చౌబిసా, ట్రస్టీ ప్రభాకర్, సంస్థాన్ పీఆర్ఓ భగవాన్ ప్రసాద్, ఆల్ ఇండియా అగర్వాల్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి బీటీ రణదీవే



నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్మికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి బీటీ రణదీవే అని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్ అన్నారు. సీఐటీయూ చాంద్రాయణ గుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో బీటీ రణదీవే 35వ వర్ధంతి సందర్భంగా ఫలక్‌నూమా సీఐటీయూ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళిలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే కార్మికుల శ్రమదోపిడి, సమ సమాజ స్థాపనకై అనునిత్యం పనిచేశారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వాటిని ఎదుర్కొంటూ ముందుకెళ్లిన మహోన్నతమైన వ్యక్తి బీటీ రణదీవే అని కొనియాడారు. స్వతంత్ర అనంతరం దేశంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్న కాలంలో వర్గ దోపిడిపై కార్మిక వర్గ రాజ్యం రావాలని నిరంతరం పరితపించారన్నారు. వారి ఆశయ సాధన కోసం సీఐటీయూ నిరంతరం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులను ఇబ్బందులలో నెట్టే విధంగా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారన్నారు. బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడమే బీటీ రణదీవేకి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణ గుట్ట జోన్ కార్యదర్శి ఎస్ కిషన్, ఏ కృష్ణ, యు సోమన్న, వీరన్న, ఉరుకుందు భాష, సూరి, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'యూనివర్సిటీ' భూమిని కాపాడాలి



- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు హామీ ఇచ్చిన భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1974లో పార్లమెంటు చట్టం ద్వారా స్థాపించబడిన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (యూఓహెచ్) దేశ దక్షిణ భాగంలో ఉన్నత విద్య, పరిశోధనకు జాతీయ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏర్పాటైందని, ఈ నేపథ్యంలో 1975లో అప్పటి ఏపీ ప్రభుత్వం యూనివర్సిటీకి 2,300 ఎకరాల భూమిని కేటాయించేందుకు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే గడిచిన 50 ఏండ్ల అనంతరం ఈ భూమి యూనివర్సిటీ పేరు మీద హస్తాంతరణ, పట్టా చేయబడలేదని, ఇది సంస్థ అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిందన్నారు. ఈ సమస్య వల్ల విద్యా మౌలిక సదుపాయాల విస్తరణ, కొత్త హాస్టళ్లు, పరిశోధనా కేంద్రాల ఏర్పాటుకు గణనీయమైన ఆటంకాలు ఏర్పడుతున్నాయని, ఈ సమస్యపై ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి కార్యాలయానికి, కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లకు లిఖితపూర్వకంగా వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.అదే విధంగా రాహుల్ గాంధీని ప్రత్యేకంగా కలిసి సమస్య వివరాలు అందజేసి, వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయనకు వివరించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే 1975లో ఇచ్చిన హామీని గౌరవించి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు భూమిని స్వాధీనం చేసి, పట్టాలు జారీ చేయాలని, రెవెన్యూ శాఖ యూనివర్సిటీ పరిపాలనతో కలిసి సమన్వయంతో వ్యవహరించి, భవిష్యత్తు తరాలకు విద్య, పరిశోధన, పర్యావరణ పరిరక్షణను అందించే విధంగా చురుకైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ యువజన సంఘం నాయకులు జి.అనంతయ్య, రాందేవ్ మోడీ, రాజు నేత, మురళీకృష్ణ, సి.హెచ్.మణికంఠ, బీసీ నాయకులు సి.రాజేందర్, ప్రభాకర్, బాలస్వామి, హెచ్ సీయు, ఓయూ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి వీధి సీతారామచంద్ర వారి కళ్యాణంతో ఉప్పొంగి పోయింది. రాంనగర్లోని రామాలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్, జిల్లా బిక్షపతి, రమేష్ శ్రీహరి, సురేష్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



శ్రీరామనవమీ వేడుకలో పాల్గొన్న టీజీఓ నగర అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, నాయకులు యాదగిరి, బండి రమేష్, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట్



శ్రీరామనవమి వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట్



చాదర్ఘాట్ సీతారామ దేవాలయ కళ్యాణ మండపం ట్రస్ట్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారామ దేవాలయ కళ్యాణ మండపం ట్రస్ట్ గౌరవ సలహాదారులు ఆవార్ జగదీష్, చైర్మెన్ ముత్యాల గోవింద్ రాజ్, వైస్ చైర్మెన్ విజయ్ సాయి, సెక్రెటరీ పి శివకుమార్, ఆర్గనైజర్ సెక్రెటరీ కెఎం సంతోష్ కుమార్, ట్రెజరర్ పల్లాల సాయిబాబా, సభ్యులు ప్రతాప్ కృష్ణ మల్లారి సుదర్శన్, యం యాదయ్య, బీజే అశోక్ కుమార్, పయ్యావుల కిషన్, డాక్టరేట్ ఎం బాగయ్య, నగరం మహేష్, అయ్యావుల రాజేందర్, ఎం ప్రేమ్ కుమార్, ఆర్ శ్రీకాంత్ జి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్



భాగ్య నగర్ శ్రీ రామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సీతారాం బాగ్‌లో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణ వేడుకలకు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, అనంత్ శ్రీ విభూషిత జగద్గురు శంకరాచార్య (ఉత్తర ప్రదేశ్), స్వామి శ్రీ అధోక్ష జనాద్ దేవ్ తీర్థ్ మహారాజ్, గోవర్ధన పీఠ్(ఉత్తర ప్రదేశ్), త్రిపుర డిప్యూటీ స్పీకర్ రామ్ అతిథులుగా హాజరయ్యారు. నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ శ్రీ వివేక్ నగర్ హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్, యువ నాయకులు ముఠా జై సింహ, బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు రాకేష్ కుమార్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, ఆలయ చైర్మెన్ జానకి సుధాకర్, ఆలయ ఈవో దేవానందం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



శ్రీరామ నవమిని పురస్కరించుకొని బాగ్ అంబర్ పేట్ డివిజన్ మల్లికార్జున నగర్‌లో ప్రముఖ సంఘ సేవకుడు బోనం వీరబాబు ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ ఇన్‌స్పెక్టర్ డి. అశోక్, బోనం ప్రసాద్, క్రాంతి కృష్ణ, బుక్క రాజశేఖర్, అనిల్, మహమ్మద్ సమీ, సంతోష్, హరి, బోనం వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట్



ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్‌లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీ డా. లక్ష్మణ్, కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భారత్ గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ రమేష్ రామ్, డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, శ్రీకాంత్, ఎం.ఉమేష్, నర్సింహ, సాయి కుమార్, ఆనంద్ రావు, హన్మంతు, ధన్ రాజ్ చిర్ర యాదగిరి, జ్ఞానేశ్వర్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ముషీరాబాద్



అంబర్‌పేట్ నియోజకవర్గంలోని వివిధ కళ్యాణ మండపాలలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు, అంబర్‌పేట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. రోహిన్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి శంబుల శ్రీకాంత్ గౌడ్, నాయకులు రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట్



సీతారాంబాగ్‌లోని శ్రీ దత్తాత్రేయ నవగ్రహ ఆలయ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ ఉత్సవాలు జోరుగా చేపట్టి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, బబ్లు సింగ్, అంటో, రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట్



అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ శ్రీ వీర అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోగులకొండ ప్రతాప్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగాపుత్ర పాల్గొని భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రజలందరిపై సీతారాముల వారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని సీతారాముల వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురోహితులు లక్ష్మణాచార్యులు, ఆచార్య అత్రియ, పవన్ మహేష్, వినయ్, సుధాకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట్




భవిష్యత్తు ఎర్రజెండాదే

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. దీంతో ఆ పరిసర ప్రాంతాలు ఎర్రసముద్రంగా కనిపించాయి. బహిరంగ సభకు సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి. షణ్ముగం అధ్యక్షత వహించారు. లక్షలాదిమందితో శంకరయ్యమైదానం, పరసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా బేబీ మాట్లాడుతూ చారిత్రాత్మకంగా ప్రఖ్యాతిగాంచిన మదురైలోని వైగైనది ఎరుపురంగు సంతరించుకున్నట్టు కనిపిస్తోందని ఆయన అన్నారు. ప్రధాన కార్యదర్శి హెూదాలో తొలిసారి ఆయన చేసిన ప్రసంగం కవితాత్మకంగా పోలికలతో, ఉదాహరణలతో సాగింది. పలువురు ప్రజా రచయితల, కవుల రచనలను ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం పెద్దఎత్తున హర్షధ్వానాలు చేశారు. ఆయన ప్రసంగం సాగుతున్న సమయంలోనే ఒక్కసారిగా వర్షం ప్రారంభమవడంతో కలకలం రేగింది. సభ నుంచి కొందరు వెళ్లిపోవడం ప్రారంభించారు. దీంతో ' ఇప్పుడు మన ముందు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి సభను అర్ధంతరంగా ముగించుకుని వెళ్లడం, రెండవది అవాంతరాలు ఎదురైనా సభను నిర్వహించుకుని ముందుకు వెళ్లడం. ఎంతటి త్యాగానికైనా సిద్ధమని చెప్పే మనం ఈ చిన్నపాటి వర్షానికే భయపడతామా? మనకు భయం లేదు. ఏ శక్తులు మనల్ని భయపెట్టలేవు. ఎంత కష్టం వచ్చినా, ఎన్ని నష్టాలు వచ్చినా మన ప్రయాణం ముందుకే..' అని అన్నారు. దీంతో ఎక్కడి ప్రజానీకం అక్కడే ఆగిపోయారు. కుర్చీలను తలలమీద పెట్టుకుని బేబి ప్రసంగాన్ని చివరి వరకూ విన్నారు. ఉపన్యాసాన్ని కొనసాగించిన బేబీ క్యూబా, ఉత్తర కొరియా, చైనా తదితర దేశాలలో కమ్యూనిస్టుల పాలనను ప్రస్తావించారు. అనేక లాటిన్ అమెరికా దేశాల్లోనూ వామపక్ష విధానాలను ఆమోదించే పార్టీలు అధికారంలోకి వచ్చాయని చెప్పారు. మనకు పొరుగునే ఉన్న శ్రీలంకలోనూ వామపక్షం అధికారంలోకి వచ్చిందని వివరించారు. నేరుగా కమ్యూనిస్టు పార్టీలు, వామపక్ష భావజాలంతో అధికారంలో ఉన్న దేశాల్లోని ప్రజలను కలుపుకుంటే, 25 శాతం కన్నా ఎక్కువ జనాభా సోషలిజం నీడలో ఉందని వివరించారు, పెట్టుబడిదారి విధానపు సంక్షోభంతో ఎన్నో దేశాల ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న రక్షణాత్మక విధానాలు పెట్టుబడిదారీ విధానపు అసలు స్వభావాన్ని, దానిలోని భయాన్ని ప్రపంచ ప్రజానీకం ముందు బట్టబయలు చేస్తున్నాయని చెప్పారు. దీనికి భిన్నంగా చైనా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించి ముందుకు సాగుతూ, ప్రపంచ ప్రజలకు కొత్త మార్గాన్ని చూపుతోందని అన్నారు. అదే సమయంలో కమ్యూనిస్టు ఉద్యమంలోని బలహీనతలనూ ఆయన ప్రస్తావించారు. 'ఈ మాటలు మనం చెబుతున్నామంటే దీనర్థం అంతా బాగుందని కాదు. భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం కొన్ని సంవత్సరాలుగా బలహీనపడింది. ఎదురుదెబ్బలు తగిలాయి. దీనిని మనం అంగీకరించాలి. కేరళలో వరుస ఎన్నికల్లో గెలిచి చరిత్ర సృష్టించాం. అదే సమయంలో బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో ఎదురుదెబ్బలు తాకాయి. వీటిని గుర్తించి సరిదిద్దుకుని ముందుకు సాగాలి. అక్కడ మన కామ్రేడ్లు పోరాడుతున్నారు' అని అన్నారు. దేశంలో ప్రస్తుతం తిరోగామి శక్తులు అధికారంలో ఉన్నాయని అన్నారు.

మతోన్మాద, కార్పొరేట్ శక్తుల కూటమి అధికారంలో ఉందని, నయా ఫాసిస్టు విధానాలను దేశంపై రుద్దుతూ భయోత్పాతాన్ని సృష్టిస్తోందని చెప్పారు. ఈ విధానాలను ఎదిరించి, ప్రజలను సంఘటితం చేసి ముందుకు సాగాలని 24వ మహాసభ పిలుపునిచ్చిందని, ఆ లక్ష్యాలను సాధించడానికి సీపీఐ(ఎం)ను, వామపక్షాలను బలోపేతం చేయాలని అన్నారు. తన ప్రసంగంలో ఆయన ఇటీవల మరణించిన సీతారాం ఏచూరి, కొడియేరి బాలకృష్ణన్, బుద్ధదేవ్ భట్టాచార్యలకు నివాళులర్పించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

CPI[M] 24th PARTY CONGRESS
2-6 APRIL 2025, MADURAI, TAMILNADU


మాట్లాడుతున్న తమిళనాడు సీపీఐ(ఎం) కార్యదర్శి షణ్ముగం




వేదికపై సీపీఐ(ఎం) అగ్రనేతలు




మదురైలో మహా కవాతు

ఏపీ నుంచి కేంద్ర కమిటీకి ఎన్నికైన సభ్యులు


శ్రీనివాసరావు


రమాదేవి


లోకనాథం


అభివాదం చేస్తున్న సీపీఐ(ఎం) అగ్రనేతలు

నవతెలంగాణ
మానవి
సోమవారం
7 ఏప్రిల్ 2025
www.navatelangana.com
హైదరాబాద్

నల్ల నువ్వులు రోజూ తింటే..

నువ్వుల గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. నువ్వుల్లో రెండు రకాలు ఉన్నాయన్న విషయం తెలిసిందే. ఒకటి తెల్ల నువ్వులు.. మరొకటి నల్ల నువ్వులు. వీటిని తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నువ్వుల్లో ఫైబర్, ఐరన్,



క్యాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఅన్ శాచురేటెడ్ కొవ్వులు, ఫాస్పరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే చాలా మంది కేవలం తెల్ల నువ్వులు మాత్రమే తింటారు. కానీ నల్ల నువ్వుల్లో కూడా అంతే పోషకాలు ఉన్నాయని, ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. మరి నల్ల నువ్వుల వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది

నువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు మెండుగా ఉంటాయి. ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయం చేస్తాయి. దీనివల్ల ముఖ్యంగా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

నువ్వుల్లో పోషకాలు, ఖనిజాలు, విటమిన్లు చాలా ఎక్కువ. కాబట్టి వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో వాతావరణ మార్పులతో వచ్చే రోగాలతో పోరాడే శక్తి లభిస్తుంది.

ఎముకలు దృఢంగా ఉంటాయి

నువ్వుల్లో జింక్, క్యాల్షియం అనేవి అధికం. ఇవి ఎముకలను దృఢంగా మార్చడంలో సహాయ పడతాయి. ప్రతి రోజూ ఉదయం పరగడుపున నల్ల నువ్వులను బెల్లంతో కలిపి తింటే.. ఎముకలు, వెన్నుపూస బలంగా మారతాయి.

జీర్ణ సమస్యలు మటుమాయం

నల్ల నువ్వుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో బాగా పనిచేస్తుంది. దీంతో కడుపులో నొప్పి, ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు ఉండవు. అంతే కాకుండా పేగుల కదలికలను సరి చేస్తుంది. దీంతో జీర్ణ క్రియ కూడా సాఫీగా జరుగుతుంది.

ఒత్తిడి తగ్గుతుంది:

నల్ల నువ్వుల్లో ఉండే పోషకాలు ఒత్తిడి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. నల్ల నువ్వులు తినడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనేది ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. అంతే కాకుండా నిద్ర లేమి, నొప్పులు వంటివి కూడా తగ్గించేందుకు సహాయ పడుతుంది. ■

ఒక్కోసారి ఎంత వద్దనుకున్నా నెగెటివ్ థింకింగ్ మనసుని వేధిస్తుంటుంది. అనారోగ్యం వల్లనో, ఇంట్లోనో, ఉద్యోగంలోని సమస్యల కారణంగా నెగెటివ్ ఆలోచనలు వస్తుంటాయి. అప్పుడప్పుడూ ఇలా ప్రతికూల ఆలోచనలు ఎవరికైనా రావడం సహజం. కానీ కొంతమందిలో రోజూ ఇదే పరిస్థితి ఉంటుంది. ఈ సమస్య దీర్ఘకాలం కొనసాగితే కుంగుబాటుకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఆలోచనల వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, శారీరక ఆరోగ్యం కూడా ప్రభావితం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ప్రతికూల ఆలోచన వల్ల వచ్చే సమస్యలేంటో, అనుకూల ఆలోచనల కోసం నిపుణులు ఏం చేయాలంటున్నారో తెలుసుకుందాం...

ప్రతికూల ఆలోచనతో ముప్పు



మానసికంగా దృఢంగా లేకపోతే శారీరకంగానూ ఆరోగ్యంగా ఉండడం సాధ్యం కాదని చాలా పరిశోధనల్లో తేలింది. మానసిక ఒత్తిడికి గురైనప్పుడు శరీరం ఎక్కువ అలసిపోయినట్లు అనిపిస్తుంది. ఏదైనా విషయంపై ఎక్కువగా ఆలోచిస్తే త్వరగా అనారోగ్యానికి గురవుతారని నిపుణులు చెబుతున్నారు. ప్రతికూల ఆలోచనలు అనేక వ్యాధుల బారిన పడేలా చేస్తాయని అంటున్నారు.

గుండె సంబంధిత వ్యాధులు

నెగెటివ్ థింకింగ్ వల్ల గుండెకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ



ప్రతికూల ఆలోచనలు ఒత్తిడి, ఆందోళనకు దారితీస్తాయి. ఇది శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్ అసమతుల్యతకు దారితీస్తుంది. దీర్ఘకాలం పాటు ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇది అధిక రక్తపోటు, వేగవంతమైన హృదయ స్పందన, కొలెస్ట్రాల్ వంటి సమస్యలకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

జీర్ణవ్యవస్థ సమస్యలు

అధిక ప్రతికూల ఆలోచనలు జీర్ణవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తాయి. ఇది జీర్ణాశయంలో ఉండే మంచి బాక్టీరియాకు హాని కలిగిస్తుంది. ఇది అల్సర్లు, అజీర్ణం, అతిసారం, పేగు సిండ్రోమ్, కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది.

థైరాయిడ్

నిరాశాపూరితమైన ఆలోచనల వల్ల ఉత్సాహంగా ఏ పనులూ చేయాలనిపించదు. ఇది శరీరంలోని అనేక హార్మోన్ల పనితీరులో మార్పులకు దారితీస్తుంది. ఫలితంగా థైరాయిడ్, డయాబెటిస్, పీసీఓఎస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారు.

బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ

నెగెటివ్ థింకింగ్స్ అనేవి రోగనిరోధక శక్తిని కూడా బలహీనపరుస్తాయి. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి ప్రతికూల ఆలోచనలు అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

శారీరక నొప్పులు

ప్రతికూల ఆలోచనలు రోగనిరోధక శక్తిపై ప్రభావం చూపడంతోపాటు కండరాల నొప్పి, కండరాల బిగుతుకు దారి తీసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. దీంతో పాటు వెన్ను, మెడ నొప్పి సమస్యలను కూడా కలిగిస్తుంది.

ఇలా చేయండి

మనసు బాగలేనప్పుడు మళ్లీ పాజిటివ్ మూడ్‌లోకి రావాలంటే కొన్ని చిట్కాలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతికూల ఆలోచనలు ఎక్కువగా ఉన్నప్పుడు నచ్చిన పాటలు వినడమో, పాడడమో చేయాలట. దీని వల్ల మనసుకు కాస్త ప్రశాంతత



లభిస్తుంది. ఫలితంగా పాజిటివ్‌గా ఆలోచించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

నచ్చిన పని

నెగెటివ్ థింకింగ్స్ ఎక్కువగా ఉన్నప్పుడు మీరు ఉన్న ప్రదేశం నుంచి బయటకు వచ్చి కాసేపు అటూ ఇటూ నడవండి. ఈ టైంలోనే మీకు బాగా నచ్చిన అంశాల గురించి ఆలోచించడానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చి చూడండి. లేకుంటే మీకు బాగా ఇష్టమైన అభిరుచి ఏంటో ఒక్కసారి గుర్తు చేసుకోండి. దానిపై దృష్టిని మళ్లించండి. ఇలా చేస్తే అసలు ప్రతికూలంగా ఆలోచించే సమయం కూడా ఉండదు.

పాజిటివిటీని పెంచే అంశాలు

- ఏ విషయంలోనైనా సాధ్యమైనంత మేరకు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అందుకే వీలైంత వరకు పాటిజివ్‌గా ఆలోచించడానికి ప్రయత్నించండి.
- ఎంత ట్రై చేసినా నెగెటివ్ ఆలోచనలను నియంత్రించలేకపోతే ముందుగా మెదడుకు విశ్రాంతినివ్వాలని చెబుతున్నారు. ఇందుకోసం కొద్ది నిమిషాలపాటు శ్వాస మీద ధ్యాస పెట్టి ధ్యానం చేయాలని సూచిస్తున్నారు. ఈ తర్వాత పాజిటివిటీని పెంచే కథలను లేదా కొటేషన్స్ లాంటివి చదవడం, ప్రసంగాలు వినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.
- మనసును వేధించే ఆలోచనల నుంచి బయటకు రావాలంటే ఏదో ఒక పని మీద మీ దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. అంటే సమాజ సేవ చేయడం, ఇతరులకు సహాయం చేయడం లాంటి పనుల వల్ల కూడా మంచి ఫలితం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

132 రోజుల తర్వాత దల్లేవాల్ దీక్ష విరమణ

న్యూఢిల్లీ : 132 రోజుల తర్వాత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరాహార దీక్షను విరమించారు. దేశంలో రైతుల సమస్యల పరిష్కారానికి క షి చేస్తూ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ తన దీక్షను ఆదివారం విరమించారు. పంటలకు కనీస మద్దతు ధర పై చట్టబద్ధ హామీతో పాటు ఇతర కీలక డిమాండ్ల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ దీక్ష లక్ష్యంగా సాగింది. గతేడాది నవంబర్ 26న దల్లేవాల్ ఈ దీక్ష ప్రారంభించారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, రైల్వేశాఖ సహాయ మంత్రి రణ్‌వీత్‌సింగ్ బిట్టు ఆయనను దీక్ష విరమించుకోవాలని కోరిన మరుసటి రోజు, ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. పంజాబ్ రాష్ట్రంలోని ఫతేగఢ్ సాహిబ్ జిల్లా సిర్హింద్‌లో జరిగిన 'కిసాన్ మహా పంచాయత్'లో దీక్షను విరమిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు.

మీ ఆదేశాలకు లోబడి దీక్షను విరమిస్తున్నా : జగ్జీత్ సింగ్ దల్లేవాల్

" ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని మీరు కోరారు. ఉద్యమాన్ని నిశ్శబ్దంగా, శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లినందుకు మీ అందరికీ రుణపడి ఉంటాను. మీ భావోద్వేగాలను గౌరవిస్తూ, మీరు ఇచ్చిన ఆదేశాలకు లోబడి దీక్షను విరమిస్తున్నా " అని హృదయపూర్వకంగా స్పందించారు.

దల్లేవాల్ ప్రధానంగా సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) ఆధ్వర్యంలో ఏర్పాటైన వేదికలో కీలక నేతగా ఉన్నారు. కేంద్రం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దీర్ఘకాలం పాటు పోరాటం చేశారు. కేంద్ర ప్రభుత్వం జనవరిలో చర్చల కోసం రైతులను ఆహ్వానించగా, దల్లేవాల్ తాను దీక్ష చేస్తున్న స్థలంలోనే వైద్య సాయం పొందేందుకు అంగీకరించారు. అయినా ఆయన తన నిరాహార దీక్షను కొనసాగిస్తూనే ఉన్నారు.

మే 4 న సమావేశం : శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్వీట్

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్వీట్ ద్వారా రైతు సంఘాలతో కేంద్రం చర్చలు జరుపుతోందని వెల్లడించారు. మే 4న ఉదయం 11 గంటలకు తదుపరి సమావేశం జరుగుతుందని ప్రకటించారు. అంతేగాక, దల్లేవాల్ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తన సహానుభూతిని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 132 రోజులపాటు కొనసాగిన దీక్షకు ముగింపు పలికిన దల్లేవాల్ ధైర్యం, పట్టుదల దేశవ్యాప్తంగా రైతుల్లో కొత్త ఉద్వేగం కలిగించింది.

మైనారిటీలు..
అణగారిన వర్గాలే టార్గెట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగ కేసులలో ఎక్కువ ఇవే ఉంటున్నాయని చెప్పారు. మత, కుల పరంగా మైనారిటీలు, షెడ్యూల్డ్ కులాలు(ఎస్సీ) వంటి అణగారిణ వర్గాలకు వ్యతిరేకంగా ఇలాంటి ప్రసంగాలు ఉంటున్నాయుని ఆందోళన వ్యక్తం చేశారు. కొలంబియా లా స్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన వర్చువల్ మోడ్‌లో పాల్గొని, ప్రసంగించారు. "75 ఏండ్ల రాజ్యాంగ వేడుకల కార్యక్రమాన్ని ఈ ఏడాది జనవరి 26న జరుపుకున్నాం. 75 ఏండ్ల తర్వాత కూడా విద్వేష ప్రసంగాలకు సంబంధించిన అనేక సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి ప్రసంగాలు ఎక్కువగా మత, కుల పరంగా మైనారిటీలు, షెడ్యూల్డ్ కులాలు వంటి అణగారిన వర్గాలపై ఉంటున్నాయి. మతపరంగా మైనారిటీలపై చేస్తున్న ద్వేషపూరిత ప్రసంగాలు, వారిపై దాడులు జరిపేలా మెజారిటీ సభ్యులను రెచ్చగొడుతున్న సందర్భాలు భారత్‌లో ఉన్నాయి" అని ఆయన అన్నారు. రాజకీయ కారణాలతో జరిగే ద్వేషపూరిత ప్రసంగాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రసంగాలు సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు. భారత్‌లో వీటిపై అధ్యయనం జరుపుతున్నవారు ద్వేషపూరిత ప్రసంగాలకు రాజకీయ కారణాలుంటాయని చెప్పగలరని తెలిపారు. రాజకీయ ప్రయోజనాలు, ఓట్లు పొందటం కోసం కొందరు రాజకీయ నాయకులు ఇలాంటి ప్రసంగాలు చేస్తుండొచ్చని ఆయన అన్నారు. రాజకీయ శక్తులు ద్వేషపూరిత ప్రసంగాలను వాడుకోవటం ఆందోళనకరమని చెప్పారు. ప్రజాస్వామ్యంలో అసమ్మతి హక్కు, నిరసనలు కీలకమని జస్టిస్ ఓకా అన్నారు. ద్వేషపూరిత ప్రసంగాలపై ప్రజల్లో అవగాహన కల్పించటం అసలైన సవాల్ అని ఆయన తెలిపారు. "మనం సోదరభావాన్ని కాపాడుకోగలిగితే.. సోదరభావం ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించగలుగుతాం. ద్వేషపూరిత ప్రసంగాలు చాలా తగ్గుతాయి. ఈ విద్య చాలా ముఖ్యం" అని ఆయన చెప్పారు.

అమెరికాలో భారీ ఆందోళనలు

(మొదటిపేజీ తరువాయి)


నిరసన కార్యక్రమాన్ని మూవ్ ఆన్, ఇన్‌డివిజబుల్, ది ఉమెన్స్ మార్చ్, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూప్లస్, న్యాయవాదులు, అనుభవజ్ఞుల సంస్థలు వంటి 150కి పైగా గ్రూపుల సంకీర్ణం నిర్వహించింది. ట్రంప్ మొదటి పదవీకాలంలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో అప్రమత్తమై ప్రస్తుతం ఈ ఆందోళనలను జరిపింది. యూఎస్ లోని అన్ని 50 రాష్ట్రాలతో పాటు యూరప్‌లోని బెర్లిన్, లండన్ వంటి కీలక నగరాల్లోనూ ఆందోళనకారులు నిరసనలు నిర్వహించారు. 'హ్యాండ్స్ ఆఫ్'గా పిలవబడే ఈ ప్రదర్శనలు.. ట్రంప్ శ్వేత సౌధంలోకి అధ్యక్షుడిగా మళ్లీ అడుగుపెట్టిన తర్వాత నిరసనకారుల నుంచి ఎదురైన అతిపెద్ద ప్రతిఘటన ఇదే కావటం గమనార్హం.

ట్రంప్ నిర్ణయాలపై ఆగ్రహం

యూఎస్‌లోని ట్రంప్ యంత్రాంగం తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలపై ఆందోళనకారులు నిరసనలు చేశారు. ఇందులో ఫెడరల్ వర్క్‌ఫోర్స్‌లో భారీ తొలగింపులు, అబార్షన్ ఆంక్షలు, ట్రేడ్ టారిఫ్‌లు, ప్రజాసేవలను నిలిపివేయటం వంటివి ఉన్నాయి. యూఎస్‌లోని యాంకరేజ్ నుంచి అట్లాంట వరకు.. ప్రదర్శనకారులు ట్రంప్ పాలనలో పెరుగుతున్న నిరంకుశత్వం, పడిపోతున్న జీవన ప్రమాణాల గురించి హెచ్చరించే సంకేతాలను ప్రదర్శించారు. "ఈ దారుణమైన పాలన ప్రపంచవ్యాప్తంగా మన మిత్రదేశాలను కోల్పోయేలా చేస్తున్నది. ఇక్కడ స్వదేశంలోని ప్రజలకూ హాని కలిగిస్తోంది" అని నిరసనకారుడు డయాన్ కోలిఫ్రాత్ (64) అన్నారు. ఆయన న్యూహాంప్‌షైర్ నుంచి 100 మందితో కలిసి వాషింగ్టన్‌లో నిరసన తెలియజేసేందుకు రావటం గమనార్హం.

దేశవ్యాప్తంగా నిరసనల వెల్లువ

యూఎస్‌లోని వివిధ ప్రాంతాలు అమెరికా యంత్రాంగానికి వ్యతిరేకంగా నిరసనలతో హోరెత్తాయి. ఇటు మెక్సికో, కెనడా, పలు యూరోపియన్ నగరాల్లోనూ ఆందోళనలు జరిగాయి. 1200కు పైగా ర్యాలీల్లో ఆరు లక్షల మందికి పైగా పాల్గొన్నారని నిర్వాహకులు అంచనా వేశారు. మానహట్టన్‌లోని ఐదో అవెన్యూలో 20 బ్లాక్‌లను నిరసనలు విస్తరించాయి. వాషింగ్టన్ మాన్యుమెంట్‌ను వేలాది మంది చుట్టుముట్టారు. అట్లాంటాలో 20 వేల మందికి పైగా నిరసనల్లో పాల్గొన్నారని పోలీసులు అంచనా వేశారు. " కురుస్తున్న వర్షం, 43 డిగ్రీల ఎండ, తీవ్రమైన గాలి.. ఇప్పటికీ అల్బానీలో వేల సంఖ్యలో నిరసనకారులున్నారు" అని రచయిత రోన్ మార్జ్ పోస్ట్ చేశారు. రిప్రోడక్టివ్ రైట్స్ విషయంలో ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా లాస్ ఏంజెల్స్‌లో మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. జెండాలపై నినాదాలతో తమ నిరసనను వ్యక్తం చేశారు.



మస్క్ నేతృత్వంలోని డోజ్‌పై ఆందోళన

ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్ నేతృత్వంలో ట్రంప్ సర్కారు ఏర్పాటు చేసిన వివాదాస్పద 'డోజ్' పైనా నిరసనకారులు గొంతెత్తారు. బిలియన్ల మొత్తంలో పన్ను చెల్లింపుదారులు డబ్బు ఆదా అవుతుందని యంత్రాంగం చెప్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని చెప్పారు. ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ ఒక్కటే.. గతవారం 20 వేల మందికి పైగా కార్మికులను తొలగించింది. "నాకు భయంగా, కోపంగా, దిగ్భ్రాంతికరంగా ఉన్నది. నాకు నా డబ్బు కావాలి. నా ప్రయోజనాలు కావాలి" అని బాల్టిమోర్ దగ్గర సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ హెడ్‌క్వార్టర్ బయట ఆందోళనలో పాల్గొన్న లిండా ఫాల్కావో (65) అన్నారు. అక్కడున్న నిరసనకారులంతా 'ఇదంతా మా డబ్బు' అని ఒక్కసారిగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ప్రపంచదేశాలపై టారిఫ్‌ల గందరగోళం

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై విధించిన



ప్రతీకార సుంకాల ప్రభావం ఆర్థిక మార్కెట్లను కుదిపివేసింది. ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యం గురించి హెచ్చరిస్తున్న ఆర్థికవేత్తలనూ ఇది ఆందోళనకు గురి చేసింది. ట్రంప్ టారిఫ్‌ల నిర్ణయం పైనా నిరసనకారులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పలు నగరాల్లో ఆందోళనకారులు రిపబ్లికన్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. "అమెరికాలో జరుగుతున్నది ప్రతీ ఒక్కరి సమస్య ఇది ఆర్థిక ఉన్మాదం. అతను (ట్రంప్) మనల్ని ప్రపంచ మాంద్యంలోకి నెట్టబోతున్నాడు" అని లండన్‌లో నిర్వహించిన ర్యాలీలో యూఎస్-బ్రిటీష్ ద్వంద్వ పౌరసత్వం కలిగిన లిజ్ చాంబర్లిన్ అన్నాడు.

'గౌరవం, భద్రత, స్వేచ్ఛ..అందరికీ చెందుతాయి'

బోస్టన్‌లో నిర్వహించిన ఆందోళనల్లో నిరసనకారులను ఉద్దేశిస్తూ మేయర్ మిచెల్ వు ప్రసంగించారు. తమ అమ్మమ్మ తాతయ్య లాంటి వలసదారులను స్వయంచాలకంగా నేరస్థులుగా భావించే ప్రపంచంలో పెరగొచ్చనే విషయాన్ని తాను అంగీకరించను అని చెప్పారు. మానవ హక్కుల ప్రచార అధ్యక్షురాలు కెల్లీ రాబిన్సన్ వాషింగ్టన్ ర్యాలీలో పాల్గొన్నారు. "మనం చూస్తున్న దాడులు రాజకీయపరమైనవి కావు. అవి వ్యక్తిగతమైనవి. మనకు ఈ అమెరికా వద్దు. మనకు అర్హత ఉన్న అమెరికా కావాలి. ఇక్కడ గౌరవం, భద్రత, స్వేచ్ఛ అనేవి మనలో కొందరికి కావు.. అందరికీ చెందుతాయి" అని ఆమె అన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమైనా.. శ్వేతసౌధం మాత్రం దీనిని తోసిపుచ్చుతున్నది. ట్రంప్ యంత్రాంగాన్ని సమర్థించుకున్నది. అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉన్నదనీ, ఆయన ఎల్లప్పుడూ అర్హులైన లబ్దిదారుల సామాజిక భద్రత, మెడికేర్, మెడికేడ్‌ను రక్షిస్తారని అసిస్టెంట్ ప్రెస్ సెక్రెటరీ లిజ్ హస్టన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాంబన్ వంతెన ప్రారంభం

చెన్నై: భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెన ను ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. దేశంలో మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన ఇది. సముద్రంలో 2.08 కి.మీ. పొడవు ఉండే ఈ వంతెన దిగువన ఓడల రాకపోకలకు వీలుగా కీలకమైన వర్టికల్ లిఫ్ట్ ఉంటుంది. తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో రూ.535 కోట్లతో దీన్ని నిర్మించారు. 2019 మార్చి 1న ప్రధాని మోడీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా, 2020లో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్‌ఎల్) పనులు చేపట్టి, నాలుగేండ్లలో పూర్తిచేసింది. ఈ క్రమంలోనే రామేశ్వరం - తాంబరం ప్రత్యేక రైలును ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇది కొత్త వంతెన మీదుగా పరుగులు తీసింది. రైల్లో విద్యార్థులు, ఇతర ప్రయాణికులు సందడి చేశారు. అదేవిధంగా వంతెన కిందుగా ప్రయాణించిన కోస్ట్ గార్డ్ నౌకకూ పచ్చజెండా ఊపారు. రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, తమిళనాడు ఆర్థికశాఖ మంత్రి తంగం తెన్నరసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తమిళనాడు సీఎం స్టాలిన్ గైర్హాజరు

పాంబన్ వంతెన ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం గమనార్హం. పాంబన్ వంతెనను ప్రధాని మోడీ ప్రారంభించిన సమయంలోనే.. మరోచోట ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ పాల్గొని ప్రసంగిస్తూ.. పార్లమెంటులో రాజ్యాంగ సవరణతో న్యాయమైన డీలిమిటేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్ర వాటా శాతంలో మార్పు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పాయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో న్యాయమైన ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగనుంది. ఇందుకు అనుసరించే విధివిధానాల వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. ఇటీవల డీఎంకే నేత త్వంలో నిర్వహించిన సమావేశంలో జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల తయారీలో ప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామన్నారు. ఈ సందర్భంగా తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా డీలిమిటేషన్ చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.

ఆర్థిక లాభం కోసమే పర్యావరణంపై దాడి

కంచ గచ్చిబౌలి భూములపై
మా పోరాటం ముగియలేదు

విద్యార్థుల పర్యావరణ ఉద్యమానికి
మద్దతివ్వండి :తెలంగాణ ప్రజలకు
కేటీఆర్ బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆర్థిక ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణంపై దాడికి పూనుకుందనీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆయన తెలంగాణ ప్రజలకు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. హెచ్‌సీయూ విద్యార్థులు 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు చేపట్టిన ఆందోళనకు చివరిదాకా బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నా, నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడి, భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ మాదిరిగా ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచ గచ్చిబౌలి భూముల వేలాన్ని విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ కోసం, బెదిరింపు ధోరణిలో ఏకో పార్క్ ఏర్పాటు అంటూ, ఫోర్త్‌సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకొని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్న మాటలను ఆయన తన లేఖలో ప్రస్తావించారు. విద్యార్థుల పోరాటం ఫలించి ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను సుప్రీంకోర్టు అడ్డుకున్నదనీ, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. హెచ్‌సీయూ పర్యావరణం



కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మేధావులు, పర్యావరణ వేత్తలతో పాటు తెలంగాణ సమాజమంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు.





జనమా.. ఎర్రపూల వనమా..

- ఎర్రదండు కవాతుతో పులకించిన మదురై
- అత్యంత క్రమశిక్షణతో రెడ్‌షర్ట్ వాలంటీర్ల మార్చ్‌ఫాస్ట్
- మధ్యాహ్నం నుంచి రాత్రి దాకా కొనసాగిన మార్చ్
- కిక్కిరిసిన రోడ్లు.. ఇసుకేస్తే రాలనంత జనం...
- భారీ వర్షంలోనూ నేతల ప్రసంగాల పట్ల ప్రజల ఆసక్తి


మదురై నుంచి బి.వి.యన్.పద్మరాజు

'జనమా.. ఎర్రపూల వనమా...' అన్నట్టుగా మదురైలో ఆదివారం జనప్రవాహం హోరెత్తింది. పది వేల మంది రెడ్‌షర్ట్ వాలంటీర్లు నిర్వహించిన కవాతుతో ఆ నగరం పులకించింది. 'లెఫ్ట్..రైట్..లెఫ్ట్..రైట్... ఇంక్విలాబ్ జిందాబాద్, సీపీఐ (ఎం) జిందాబాద్, లాంగ్‌లివ్.. లాంగ్‌లివ్ మార్క్సిజం, లెనినిజం...' అంటూ నినదిస్తూ, బ్యాండ్ శబ్దాలకు అనుగుణంగా లయబద్ధంగా అడుగులేస్తూ వారు ముందుకు సాగిన తీరు కన్నుల పండువగా సాగింది. సీపీఐ(ఎం) 24వ అఖిల భారత మహాసభ ముగింపు సందర్భంగా మదురైలోని మస్తాన్‌పట్టి మైదానం (కామ్రేడ్ ఎన్.శంకరయ్య స్క్వేర్)లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రజలు మధ్యాహ్నం 3 గంటల నుంచే పోటెత్తారు. ఎర్ర చొక్కాలు ధరించి యువకులు, ఎర్రచీరెలు ధరించి మహిళలు సభా ప్రాంగణానికి గుంపులు గుంపులుగా చేరుకున్నారు. ఐదారేండ్ల పిల్లలు సైతం ఎర్రజెండాలు చేబూని బహిరంగ సభకొచ్చారు. వృద్ధులు సైతం పాత తరం నాయకులను, వారి త్యాగాలను స్మరిస్తూ పెద్దపెట్టున నినదించారు. రెడ్‌షర్టు వాలంటీర్లు నిర్వహించిన కవాతు మాత్రం ఆద్యంతం అదరగొట్టింది. సీపీఐ (ఎం) అగ్రనేతలు సీతారాం ఏచూరి, కొడియేరి బాలకృష్ణన్, బుద్ధదేవ్ భట్టాచార్య, శంకరయ్య తదితరులను స్మరిస్తూ, వారి చిత్రపటాలతో కూడిన జెండాలను పట్టుకుని నిర్వహించిన కవాతు...ఆయా నేతలు దేశానికి, ప్రజలకు చేసిన సేవలను అడుగడుగునా గుర్తు చేసుకుంది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ మార్చ్‌ఫాస్ట్ రాత్రి 9 గంటల వరకూ నిరాటంకంగా కొనసాగి అబ్బురపరిచింది. మరోవైపు తమిళనాడు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక నుంచి కమ్యూనిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు బస్సులు, కార్లు, జీపుల్లో బహిరంగ సభకు తరలొచ్చారు. వారికి మదురైతోపాటు తమిళనాడు నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, అభిమానులు తోడయ్యారు. దీంతో మదురై నలు వైపులా ఇసుకేస్తే రాలనంత జనం. రోడ్లన్నీ వారితో నిండిపోయాయి. కాగా నేతల ప్రసంగాలు ఇంకాసేపట్లో ముగు స్తాయనగా భారీ వర్షం బహిరంగ సభ ప్రాంగణాన్ని ముంచెత్తింది. అంత వానలోనూ జనాలు ఏమాత్రం కదలకుండా తమ అభిమాన నాయకుల ప్రసంగాలను వినటాన్ని బట్టి మార్క్సిస్టు పార్టీ పట్ల వారికున్న అభిమానం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

'మధుర' స్మృతులతో వీడ్కోలు...

ఈనెల రెండు నుంచి ఆరు వరకు ఐదు రోజులపాటు అత్యంత క్రమశిక్షణాయుతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగిన సీపీఐ (ఎం) 24వ అఖిల భారత మహాసభ ఆదివారం జయప్రదంగా ముగిసింది. 1953లో కమ్యూనిస్టు పార్టీ మహాసభకు ఆతిథ్యమిచ్చిన మదురై, 1972లో సీపీఐ (ఎం) మహాసభకు తొలిసారి వేదికైంది. ఆ తర్వాత ఇప్పుడు రెండోసారి మార్క్సిస్టు పార్టీ మహాసభను ఇక్కడ నిర్వహించారు. ఇలాంటి గత మధుర స్మృతులెన్నింటిలో నెమరువేసుకుంటూ.. మహాసభ ఇచ్చిన కర్తవ్యాలను భుజన వేసుకుని ప్రతినిధులు ఆదివారం తమ తమ సొంత రాష్ట్రాలకు పయనమయ్యారు.


పరేడ్‌తో అలరించిన చిన్నారులు


ప్రజలతో నేతలు




అభివాదం చేస్తున్న నూతన పొలిట్‌బ్యూరో సభ్యులు


అమరుల ప్లకార్డులతో వాలంటీర్లు


ప్రకాశ్ కరత్


పినరయి విజయన్


పాటలు పాడుతున్న కళాకారులు


బీవీ రాఘవులు


పరేడ్‌లో రెడ్‌షర్ట్ వాలంటీర్లు





సభకు సిద్ధంగా ఉన్న వేదిక


సభకు హాజరైన జనం


జెండా ఎత్తిన చిన్నారి

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.